ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-3-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 59 పేజీలు: 16 వెల: 8.00

రాజధాని అమరావతిలో
హై అలర్ట్

రాష్ట్రంలో ఏకీకృత
పెన్షన్ పథకం అమలు

2లో

# 17 లక్షల ఇళ్లు లక్ష్యం

## రాష్ట్రంలో ఇళ్లులేని పేదలు ఇక కనిపించరు
## ప్రతి ఇంటికి పైప్‌లైన్‌ద్వారా గ్యాస్
## రేపటి నుంచి ఆకస్మిక తనిఖీలు
## నాయుడు పేటలో టిడ్కో ఇళ్లు
## ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు



సోమవారం నాయుడు పేటలో లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేస్తున్న సిఎం చంద్ర బాబు

**నాయుడుపేట, మార్చి 30 ప్రభాతవార్త:** 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు ఉండకూడదన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. మొత్తం 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. 2014–19లో 8.19 లక్షల ఇళ్లకు శ్రీకారం చుట్టి పేదలకు అప్పగించామని వివరించారు.. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ అస్తవ్యస్తం చేశారని ,వాటన్నిటినీ గాడిలో పెడుతున్నామన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు ,మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో కలసి పాల్గొన్నారు .లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై స్వయంగా తాళాలు అందించారు. గత పాలకులు పేదవాళ్ల పొట్టకొట్టారని.. వారికి తీరని అన్యాయం చేశార్రని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 6.5 లక్షల ఇళ్లు మాత్రమే కడితే 21 నెలల్లోనే తాము 5.5 లక్షల ఇళ్లను కట్టి పేదవాళ్లకు అప్పగించామన్నారు. గత పాలకులు ప్రజావేదికతో విధ్వంసాన్ని మొదలు పెట్టి >>2

# పి-4 పథకం సక్సెస్

## 2.1 లక్షల కుటుంబాలకు మేలు.. మార్గదర్శులకు అవార్డులు: సిఎం చంద్రబాబు

**తిరుపతి,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం లేని సమాజం నిర్మాణమే తన ఆశయమని, ఆందుకోసం మొదలు పెట్టిన మహాయజ్ఞానికి ఏడాది కావచ్చిందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఉద్వేగభరితంగా తెలిపారు. పేదరికం నిర్మూలన తన ముందున్న లక్ష్యమన్నారు. పీ4 సేవకులకు పాదాభివందనం చేస్తున్నానని, పేదలను ఆదుకునే పీ4 విజయవంతం చేయండ వెనుక అకుంఠిత దీక్ష ఉందన్నారు. ఆరోగ్యకరమైన, సంపన్నమైన, >>2



# ఖర్గ్ ద్వీపాన్ని ధ్వంసం చేస్తాం

## ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్
## అణు ఒప్పందం నుంచి వైదొలగే దిశగా ఇరాన్
## కువైట్ విద్యుత్, జలశుద్ధి కేంద్రాలపై ఇరాన్ దాడులు

2లో

## చింతకుంట హత్యల కేసు: 12 మందికి జీవితఖైదు

**ఆళ్లగడ్డ, మార్చి30 ప్రభాత వార్త:** 14 ఏళ్ళక్రితం సంచలనం సృష్టించిన చింతకుంటలో 4 హత్యల కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరిలో ఆళ్లగడ్డ మండలం చింతకుంట గ్రామంలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో ఇంజేటి కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మలికార్జున రెడ్డి, ముఖ్యనుచరుడు నడిపి మాబు (దుబ్బి) మృతి చెందారు. ఈ కేసులో ఆళ్లగడ్డ పోలీసులు మొత్తం 19 మంది పై కేసు నమోదు చేశారు.
విచారణ సమయానికి 7 మంది నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి. దీనిపై నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది.

# రాష్ట్రంలో ఇక మావోయిస్టుల్లేరు

## డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడి
## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత సురేష్, మరో 8 మంది
## భారీగా ఆయుధాలు స్వాధీనం



లొంగిపోయిన మావోయిస్టు చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్‌కు రూ. 25 లక్షలు అందజేస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** మావోయిస్టు పార్టీ కీలక నేతల్లో ఒకరైన సురేష్ పోలీసులకు అనుహ్యంగా లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ ఇది ఉహించని పరిణామం. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న అలియాస్ సురేష్ విజయవాడ పోలీసుల ఎదుట లొంగిపోయారు. చెల్లూరితో సహా ఏవోబీ స్పెషల్ జోనల్, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మరికొందరు మావోయిస్టులు సైతం ఈరోజు పోలీసులకు లొంగిపోయారు. కరతం లచ్చు, కంపెనీ పార్టీట కమాండర్ పోడియం అలియాస్ రామే. కరతం ఆడమే.. ముచ్చక మాస అలియాస్ ఆజిత్, మడవి జోగి అలియాస్ రుకీని, ముచ్చక లక్ష్మణ్ అలియాస్ లకమ, మడవి ఆడమ, కడితి హుర్రే అలియాస్ ఉర్ర లొంగిన వారిలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధికారికంగా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం ప్రాంతానికి చెందినటువంటి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు గత 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989వ సంవత్సరంలో పీపుల్స్ వార్‌లో చేరిన క్రమంగా నారా యణరావు అంచెలంచెలుగా ఎదిగారు. దాంతో అచిరకాలంలోనే మిలటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో చెల్లూరి నారాయణరావు కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గత సంవత్సరం జూన్‌లో అల్లూరి జిల్లాలో జరిగినటు వంటి ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ ప్రాణాలను కోల్పోయారు. దాంతో ఉదయ్ స్థానంలో చెల్లూరి నారాయణరావు బాధ్యతలను తీసుకున్నారు. ఎన్నో మావోయిస్టు ఆపరేషన్లను నిర్వహించారు.ఇక లొంగిపోయిన మావోయిస్ట్ క్యాడర్‌లకు ఆంధ్రప్రదేశ్ సరెండర్, పునరావాస పాలసీ ప్రకారం, చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్‌కు రూ. 25 లక్షలు, కరతం >>2



## లొంగుబాట్లకు నేటితో గడువు పూర్తి
### మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి: అమిత్‌షా

**న్యూఢిల్లీ, మార్చి 30:** నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో జరిగిన చర్చలో హోంమంత్రి అమిత్‌షా ఘాటైన వ్యాఖ్యలుచేసారు. మావోయిస్టులపై కేంద్రం వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. మావోయిస్టుల ఏరివేతకు మార్చి 31 డెడ్ లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోలు లేరని మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.
అభివృ ద్ధి దిశగా బస్తర్ >>2

## రేపటి నుంచి ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు బిగ్ అలర్ట్ ప్రకటించారు. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. బాగా పని చేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తామని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి ప్రజలు మెచ్చే పాలన చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు బాగా పని చేయాలని, లేనిపక్షంలో మొహమాటం లేకుండా నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. ఆ మేరకు ఆయన "ఎక్స్" పోస్ట్ చేసారు.సంక్షేమ పథకాల అమలుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని ఈ పోస్టులో అధికారులకు సూచించారు. పెన్షన్ పంపిణీని రియల్ టైమ్ మానిటర్ చేస్తున్నామని తెలిపారు. కొంతమంది అధికారులకు సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. బాగా పని చేస్తున్న అధికారులను తాను అబినందిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. వర్క్ చేయని అధికారులతో పని చేయిస్తానని, అది తన బాధ్యత అని చంద్రబాబు చెప్పారు.

# 'పోర్టుకు పోదాం'

## మూలపేట పోర్టు పనులకోసం వైఎస్సార్సీ ఉద్యమ బాట

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), మార్చి 30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న మూలపేట పోర్టు పనులను కూటమి ప్రభుత్వం అడ్డుకోవడంతో వైయస్ఆర్‌సీపీ ఉద్యమబాట పట్టింది. ఈ మేరకు సోమవారం వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన మన మూలపేటకు పోదాం కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ప్రజలు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు కదం తొక్కి పోర్టు వద్దకు తరలి వచ్చారు. ప్రభుత్వ ఆంక్షలు, పోలీసుల అడ్డంకులు ఉన్నప్పటికీ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి తమ నిరసనను తెలియజేశాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే పోర్టు పనుల్లో సుమారు 70 శాతం పూర్తి అయ్యాయి. అయితే తరువాత వచ్చిన కూటమి ప్రభుత్వంలో మిగిలిన పనులు నిలిచిపోయాయి. క్రెడిట్ కోసం టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు మళ్లీ భూములు అవసరమంటూ అధికారుల ప్రకటనలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు తీరుకు నిరసనగా వైయస్సార్సీపీ మూలపేటకు పోదాం కార్యక్రమం పిలుపునిచ్చింది.

**భారీ పోలీస్ బందోబస్తు.. అడ్డంకులు**

మన మూలపేటకు పోదాం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు నౌపాడ జంక్షన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ముల్లకంచెలతో గేట్లు ఏర్పాటు చేసి, మూలపేటకు వచ్చే ప్రధాన రహదారులను బ్లాక్ చేశారు. పోర్టు రోడ్డును టిప్పర్లతో మూసివేసి నాయకులు, కార్యకర్తలు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అరెస్టులకు సిద్ధమయ్యారు. అయినప్పటికీ వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వెనుకడుగు వేయకుండా పెద్దఎత్తున >>2

# ఇక జనాభా స్థిరీకరణ

## రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు పెంచేందుకు చర్యలు ● కొత్త విధానం రూపురేఖలు వివరించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆందోళనకర రీతిలో రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు క్షీణించడంతో కొత్త రకం పాపులేషన్ ఖిటైం బాంబుఖి విస్ఫోటనం జరిగి అనర్ధకరమైన పరిణామాలేర్పడే అవకాశంపై రాష్ట్ర ప్రజల్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం విడుదల చేసిన ఒక వివరణాత్మక ప్రకటనలో రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (జీవితకాలంలో మహిళలు జన్మనిచ్చే పిల్లల సంఖ్య) క్రమేణా అతి తక్కువగా 1.50కు పడిపోవడం, దాని పరిణామాలపై మంత్రి తీవ్ర ఆందోళనను వెలిబుచ్చారు. ఈ సమస్యను సమిష్టిగా ఎదుర్కోడానికి ప్రజలు, మీడియా, ఇతర భాగస్వాములు ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా స్థిరీకరణకు




సంతానోత్పత్తి రేటు 2.10 అవసరం కాగా...పలు దశాబ్దాలుగా అనుసరించబడిన జనాభా నియంత్రణ విధానంతో ఈ రేటు నేటికి 1.50 శాతానికి పడిపోయిందని, ఇకనైనా దిద్దుబాటు చర్యల్ని చేపట్టకుంటే ప్రజలు మరియు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తీవ్ర విఘాతం ఏర్పడనుందని మంత్రి హెచ్చరించారు. తీరు మారకుంటే అధిక యువశక్తితో కూడిన జనాభాతో లభించే ప్రయోజనం (పాపులేషన్ డివిడెండ్) 2040 నాటికి కనుమరుగై అధిక శాతం వృద్ధులతో కూడిన జనాభా భారంగా (పాపులేషన్ డెట్) మారనుందని మంత్రి స్పష్టం చేశారు. సంతానోత్పత్తి క్షీణతతో ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే కార్మిక శక్తి (వర్క్‌ఫోర్స్) తగ్గిపోయి భారీగా పెరగనున్న వయో వృద్ధుల భారాన్ని మోయాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో...2035 నాటికి రాష్ట్రంలో జనాభా స్థిరీకరణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన ప్రణాళికను (ఫ్రేమ్‌వర్క్) రూపొందించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కుటుంబ నియంత్రణ లక్ష్యాల సాధనంగా అమలైన జనాభా నియంత్రణ విధానానికి స్వస్తి >>2

## మాజీ ఎంఎల్‌ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి హైకోర్టులో సీఎం చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు అవినీతి పాల్పడ్డారంటూ తీవ్ర అభియోగాలతో మంగళగిరా మాజీ ఎంఎల్ఎ ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దుచేయాలన్న పిటిషన్ కోర్టు కొట్టివేసింది, ఏసీబీ కోర్టులో విచారణను.. ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలన్న పిటిషన్ కోర్టు.కొట్టివేసింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు వ్యాజ్యాలను హైకోర్టు కొట్టివేసింది. ఆళ్ల దాఖలు చేసిన 3 పిటిషన్లకు విచారణ అర్హత లేదని హైకోర్టు స్పష్టం చేసింది.


# ప్రతి ధాన్యం గింజపై రైతు పేరు



## దేశంలోనే ఏపి రోల్ మోడల్
### విద్యార్థులకు సరఫరాచేసే సన్న బియ్యం బ్యాగ్‌లపై రైతు వివరాలతో క్యూఆర్ కోడ్
### మంత్రి నాదెండ్ల మనోహర్

**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 30, ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా రైతులకు అత్యంత గౌరవం ఇచ్చిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ మీద వారి పేరు ఉండేలా, ఎక్కడ పండించిందో తెలిసేలా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ముద్రించి రైతుల శ్రమను భావితరాలకు తెలిసేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలల్లో, 400 కు పైగా సంక్షేమ వసతి గృహాల్లో రైతుల పండించిన సన్నబియ్యాన్ని పిల్లలకు అందించడం ద్వారా, వారు తింటున్న భోజనం తాలూకా ధాన్యం ఎవరు పండించారో తెలిసేలా బియ్యం సరఫరా బ్యాగులపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ మోడల్‌ను దేశంలోనే మొదట అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుంది చెప్పారు. ఈ పద్ధతి దేశానికి రోల్ మోడల్ కానుందని అన్నారు. ఖరీఫ్ ధాన్యం ఆలస్యంగా కొనుగోలు చేస్తున్న నెల్లూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి, సోమవారం ఆయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లో రైస్ మిల్లర్లు, రైతులు, జిల్లా అధికారులతో మనోహర్ 3 గంటల పాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. జిల్లాలో ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాల సమస్య, గోనె సంచుల సమస్య ఉందని దీని >>2





## మోనిక హత్య కేసు
## పోలీసుల అదుపులో నిందితుడు
### ప్రేమపేరుతో పాశవికం
### ముందస్తు పథకంతో హత్య
### విశాఖ గాజువాకలోని నేవీ ఉద్యోగి దారుణం
### మృతదేహాన్ని ముక్కలు చేసి ఫ్రిడ్జ్, సూట్ కేసులో దాచిన వైనం
### హత్యకు ముందే కత్తి ఆర్డర్..
### తర్వాత అమానుషం

4లో

31-03pg2exHMNWJQEP.qxd:31-03pg2exHMNWJQEP.qxd 1/1/02 6:32 AM Page 1



# 17 లక్షల ఇళ్లు లక్ష్యం



తిరుపతిలో జరిగిన సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

>> రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. అవినీతి, అక్రమాలు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఎం ఆరోపించారు. ఇళ్ల కోసం లబ్దిదారులు కట్టిన 174 కోట్లను కూడా వాడేసుకున్నారని దుయ్యాబట్టారు. 22 వేల మంది లబ్దిదారులకు ఆ డబ్బులను తక్షణమే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 300 చదరపు అడుగుల ఇల్లు ఉచితమని, 350,400 చదరపు అడుగుల ఇళ్ల రాయితీపై ఇస్తామని ప్రగల్భాలు పలికి మోసం చేశారన్నారు. నివాస యోగ్యం కాని స్థలాలను ఇచ్చి ఇళ్లు కట్టించే ప్రయత్నం చేసి 3,109 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేశారని సీఎం విమర్శించారు. శ్మశానాల్లో, వాగుల్లో, బురద నేలల్లో స్థలాలు ఇచ్చి ఎవరికీ ఉపయోగపడకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిని మారుస్తూ పేదలు మురికివాడలు కాకుండా పరిశుభ్రమైన ప్రాంతాల్లో ఉండాలన్న లక్ష్యంతో అన్ని సదుపాయాలతో ఇళ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు.

**ఏప్రిల్ నుండి ఆకస్మిక తనిఖీలు:**

అందరికీ ఇళ్లు కార్యక్రమం కింద రాష్ట్రంలో పేదలకు ఉచితంగా ఇళ్లస్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతీ ఇంటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఉచిత సిలెండర్ కు ఇచ్చే డబ్బులు ప్రతీ రెండు నెలలకూ వినియోగదారులకు చెల్లిస్తామన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కూడా గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. కేంద్రాన్ని ఒప్పించి 2028 వరకూ ఈ పథకం కొనసాగించేలా చేశామన్నారు. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన కూడా జరుగుతుందని.. మహిళలకూ చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే మహిళలకు టీడీపీ, ఎన్డీఏలు స్వాగతం పలుకుతాయన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతోనే అనునిత్యం పనిచేస్తున్నామని సీఎం వివరించారు. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు వచ్చేలా వ్యవస్థను గాడిలో పెట్టామన్నారు. పెన్షన్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పౌర సేవల అమలులో ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, ,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, ఎపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బి.తాతయ్య బాబు, చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పి-4 పథకం సక్సెస్

>> సంతోషకరమైన సమాజం నిర్మాణం కావాలని పిలుపునిచ్చారు. పేద,ధనిక తారతమ్మం లేకుండా అందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని నిర్మించాలన్నది నా లక్ష్యమని సిఎం ఉద్ఘాటించారు. రాష్ట్రంలో మనం తీసుకొచ్చి అమలుచేసిన పీ4 మోడల్ దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. తిరుపతి పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన పీ4 వార్షికోత్స వంలో ముఖ్యంమత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఇదొక పవిత్రమైన కార్యక్రమం అని,మొదటి ఏడాది పూర్తి చేసుకున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన ఆశయంగా పెట్టుకుని పీ4 ప్రారంభిం చామన్నారు. పీ4 సేవకులకు పాదాభివందనం చేస్తున్నానని, పేదలను ఆదుకునే పీ4 విజయవం తం చేశారన్నారు. ఇప్పటికే తాను అనేకకార్యక్ర మాలు చేపట్టానని,అయితే పీ4 పథకంలో ఉన్న సంతృప్తి మరేదేనిలోనూ కలగలేదన్నారు. ప్రజల భాగస్వామ్యంతో 2.1 లక్షల కుటుంబాలకు మేలు జరిగిందని, ఇది మొదటి అడుగు మాత్రమేనని అన్నారు.ఈ పథకం ద్వారా మొత్తం మార్పు జరిగిందని చెప్పడం లేదని, ఇది మార్పునకు నాంది మాత్రమేనని సిఎం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అందుకుని స్పందించి ఎందరో వారిలోని ఉదారతను చాటుకుని నిరూపించారని సంతృప్తి చెందారు.12 నెలల్లో 1.06 లక్షల మంది మార్గదర్శులు ముందుకొచ్చి,10.30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకోవడం సంతోషనీయమన్నారు. ప్రభుత్వం బాధ్యతగా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందని,

ప్రభుత్వానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సూపర్ సిక్స్ అమలుచేసి ఏడాదికి 33 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు.ఆరు పథకాలు గురించి వివరించారు. సమాజంలో సంపద పెరిగిందని, అలాగే ఆర్థిక అసమానతలు పెరిగాయని సిఎం వివరించారు. మార్గదర్శుల సేవలను ప్రజాప్రభుత్వం గుర్తించి, ప్రత్యేక అవార్డులతో సమాజంలో గౌరవం పెంచుతామన్నారు.రాష్ట్ర స్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరుతో అవార్డులు ఇస్తున్నామన్నారు.

జిల్లా స్థాయిలో విశిష్ట మార్గదర్శ పేరుతో ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు, నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గదర్శులకు ప్రశంసా పత్రాలు అందిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, , డి ఐ జీ షిమోజి బాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్ గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య ,పి4లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే లక్ష్యం

### పి4తో మారనున్న 'బంగారు కుటుంబాల' తలరాతలు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పార్వతీపురం (మన్యం జిల్లా), మార్చి 30, ప్రభాతవార్త:** పేదరికం లేని సమాజమే లక్ష్యం, పి4తో మారనున్న బంగారు కుటుంబాల తలరాతలు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక పి4 మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ పి4 కార్యక్రమంలో, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.5 లక్షల మంది సహాయం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో సహాయం కోరిన వీరిని ప్రభుత్వం బంగారు కుటుంబాలుగా గుర్తించింది. ప్రభుత్వ చొరవతో, దాతలను (మార్గదర్శకులు) ఈ కుటుంబాలతో అనుసంధానం చేయడం ద్వారా కేవలం ఏడాది కాలంలోనే 5 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. పి3 నుంచి పి4 వరకు ఒక ప్రస్థానం. గతంలో ప్రభుత్వం మరియు ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా రోడ్లు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని, అయితే ఇప్పుడు ముఖ్యమంత్రి దీనికి ప్రజలను కూడా జోడించి పీ4 గా మార్చారని అన్నారు.

**వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టి**

పార్వతీపురం వంటి గిరిజన మరియు వెనుకబడిన జిల్లాల్లో పారిశ్రామికవేత్తల కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా ఈ రోజు రాష్ట్రంలో మొత్తం 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక్కడ స్థానిక మార్గదర్శకులు తక్కువగా ఉన్నందున విశాఖపట్నం వంటి నగరాల నుండి లేదా రాష్ట్ర స్థాయి నుండి పెద్ద ఎత్తున దాతలను ఈ జిల్లాలోని బంగారు కుటుంబాలకు అటాచ్ చేస్తాం అని అన్నారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ఒక సామాజిక బాధ్యత అని నేతలు స్పష్టం చేశారు. 'డబ్బు ఉన్నవాడు మరింత సంపాదిస్తున్నాడు, పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించడమే పి4 లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై, కనీసం 10 కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మార్గదర్శకులు పి4 పై పలు అంశాలు వివరించారు. మార్గదర్శకులు ముఖ్య అతిధి దుశ్శాలువలతో సన్మానించారు. పాఠశాల విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించారు.

# 'పోర్టుకు పోదాం'

>> తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు. వైయస్ఆర్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, వైయస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ బూడి ముత్యాల నాయుడు, మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీలు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, పేరాడ తిలక్, కేకే రాజు తదితరులు హాజరయ్యారు. సంతబొమ్మాళి మండలం నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద సోమవారం నిర్వహించిన భారీ సభలో రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వంపై రాష్ట్ర మాజీ మంత్రులు, మాజీ స్పీకర్ దుమ్మెత్తి పోసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణ దాస్, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, పుష్పవాణిలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం హయాంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి జరగలేదని రాజధానిపైనే అందరి దృష్టి ఉందని, ఇసుక నుంచి ఊక, చివరకు పేద సైతం దోచుకునేందుకు అవధులు లేవని అన్నారు. మూలపేట పోర్టు ఈ జిల్లాకి కాకుండా రాష్ట్రానికి తలమానికమని అటువంటి పోర్టును మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణానికి కంకణం కట్టుకొని 70 శాతం పనులు పూర్తి చేశారన్నారు.

# ఎపిలో ఏకీకృత పెన్షన్ పథకం

**విజయవాడ,మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో జాతీయ పెన్షన్ పథకం (ఎన్పీఎస్) ఆధారంగా అఖిల భారత సర్వీసు అధికారులకు, సీసీఎస్ అధికారులకు ఏకీకృత పెన్షన్ పథకం అమలుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ మార్గదర్శకాలు జారీ చేసింది. 2025 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా ఆయా అధికారుల కోసం జాతీయ పింఛను వ్యవస్థ క్రింద ఏకీకృత పింఛను పథకం ను అమలు చేయడానికి సంబంధించిన కార్యాచరణ మార్గదర్శకాలపై ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల కోసం యూపీఎస్ ను ఒక ఐచ్ఛిక పింఛను పథకంగా ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఒక నిర్దిష్ట కాంట్రిబ్యూషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా స్థిరమైన, ఊహించదగిన పదవీ విరమణ ఆదాయాన్ని అందించడం, పదవీ విరమణ తర్వాత క్రమబద్ధమైన చెల్లింపు ఆప్షన్స్ ఇవ్వడం. యూపీఎస్ ను ఎంచుకునే ఏఐఎస్, సీసీఎస్ అధికారుల కోసం ఏపీ ప్రభుత్వం ఇవాళ మార్గదర్శకాలను విడుదల చేసింది.దీని అమలు, పెన్షన్ పథకం చందాదారుల డేటా నిర్వహణ, నిధుల బదిలీలకు బాధ్యత వహించే రాష్ట్ర నోడల్ అధికారిగా మంగళగిరి పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్‌ను నియమించారు. కాబట్టి ఇకపై కొత్తగా నియమితులైన అధికారులు తమ యూపీఎస్ ఆప్షన్ ను తమ డీడీవోకు తెలియజేయాలి. వారు ఆ డేటాను ఆన్‌లైన్‌లో ఫార్వార్డ్ చేసి యుపిఎస్ ప్రాణ్ (శాశ్వత పదవీ విరమణ ఖాతా సంఖ్య)ను రూపొందిస్తారు. ఉద్యోగుల నుండి వచ్చే నెలవారీ చెల్లింపులు, ప్రభుత్వ సహ చెల్లింపులు, సీఎంఎఫ్ఎస్ సర్వర్, సీఆర్ఏ (సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్) స్ట్రీమ్ నుంచి యుపిఎస్ పూల్డ్ ఖాతాకు బదిలీ చేస్తారు.సాధారణ ప్రభుత్వ విభాగాలలోని అధికారుల విషయంలో, చెల్లింపులు జీతాల నుండి తీసేసి, సీఎంఎఫ్ఎస్ ద్వారా నమోదు చేసి, ఎన్పిఎస్ ట్రస్ట్ ద్వారా తయారైన, ధృవీకరించబడిన ట్రాన్సాక్షన్ ఐడీలతో ఆటోమేటెడ్ లావాదేవీల ద్వారా బదిలీ చేస్తారు. విదేశీ సేవలోని అధికారుల విషయంలో, చెల్లింపులు చలాన్‌ల ద్వారా పంపుతారు. నిధుల బదిలీ కోసం డేటా కూడా ఇదే విధంగా నమోదు చేసి ప్రాసెస్ చేస్తారు. బిల్లులను రూపొందించడం, చెల్లింపులను ఆమోదించడం, బదిలీ అయిన అధికారులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న లేదా అందని చెల్లింపులను నిర్వహించడంతో సహా, చెల్లింపులు నిర్దేశిత యుపిఎస్ ఖాతాలకు జమ అయ్యాయని పీఏవోలు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# అణు ఒప్పందం వద్దంటున్న ఇరాన్?

**టెహ్రాన్, మార్చి 30:** పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకునే యోచనచేస్తోంది. అంతర్జాతీయ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్పీటీనుంచి వైదొలగాలని ఇరాన్ పార్లమెంట్ తీవ్రంగా ఆలోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, ఇరాన్ అణు కార్యక్రమాలపై ఉన్న అంతర్జాతీయ ఆంక్షలు, పర్యవేక్షణ పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి ఎదురవుతున్న ఒత్తిడి, ఆంక్షలు, బెదిరింపుల కారణంగానే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ కుండబద్ధలు కొట్టారు. మా అణు హక్కులను అనుభవించనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, మా అణు కేంద్రాలపై దాడులు చేస్తున్నప్పుడు ఇలాంటి ఒప్పందాల్లో కొనసాగడం వల్ల ప్రయోజనం ఏంటని ఆయన ప్రశ్నించారు. తమ వద్ద అణు ఆయుధాలు లేవని, భవిష్యత్తులో కూడా వాటిని తయారు చేసే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు.

# లొంగుబాట్లకు నేటితో గడువు పూర్తి

>> ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు. మావోల లొంగుబాటుకు రేపే (మంగళవారం) ఆఖరి తేదీ అని అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని హితవుపలికారు అమిత్ షా. ఆయుధాలు వీడని వారి అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. వారి పాలనలో బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులను 60 ఏళ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిజం పెరిగిందని కేంద్ర హోంమంత్రి ఆరోపించారు. మావోయిజం వల్ల 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని అమిత్ షా ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని లోక్‌సభ వేదికగా కేంద్ర మంత్రి ప్రకటించారు.

# 10న కేబినెట్ భేటీ

**విజయవాడ, మార్చి30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 10.30కు వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతుంది.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు.సచివాలయంలోని కేబినెట్ మీటింగ్ హాలులో ఈ సమావేశం జరుగుతుంది.అనేక కీలకంశాలు ఈ సమావేశంలో చర్చించి ఆమోది స్తారు,ఇక మంత్రి మండలి నేపథ్యంలో ఆయా కీలకశాఖాధిపతులు తమ విభాగాలకు సంబంధించి సమగ్ర సమాచార పంపవలసిందిగా న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్. ఉత్తర్వులో స్పష్టం చేసారు.

# రాజధాని అమరావతిలో హై అలర్ట్

## ఎస్పీ కీలక ప్రకటన

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి లో పోలీసులు హై అలెర్ట్ జారీ చేశారు. ఇటీవల రాజధానిలో జరుగుతున్న ఘటనుల, అలాగే అమరావతి చట్టత నేపథ్యంలో అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఎస్పీ వకుల్ జిందాల్ కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతలో విద్రోహక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాదు అమరావతిలో 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో డ్రోన్లతో నిఘా పెట్టినట్లు ప్రకటించారు.

అలాగే ప్రతినిత్యం పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని తెలిపారు. ఇక నిర్మాణ సంస్థలు కెమెరాలతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని పెట్టుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు.

# అమరావతిలో రూ.300 కోట్లతో క్రౌన్ ప్లాజా

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో అత్యాధునిక 5స్టార్ హోటల్ నిర్మాణానికి ముందడుగు పడింది. రాజధాని గ్రామం శాఖమూరు వద్ద ఇండ్‌రాయల్ హోట ల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సార్షియం ఆధ్వర్యం లో క్రౌన్ ప్లాజా హోటల్‌ను నిర్మించ నున్నా రు. గుత్తేదారు సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కోసం సీఆర్డీఏ నాలుగు ఎకరాల భూమిని కేటాయిం చింది. మొత్తం 200 గదులతో కట్టనున్న ఈ అధునాతన హోటల్ నిర్మాణానికి ఆ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వా రా 500 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అమరావతిలో అభివృద్ధిని సమానంగా విస్తరించే క్రమంలో వివిధ ప్రాంతాల్లో సంస్థలకు భూములు కేటా యించి, వాటి కార్యకలాపాలకు సీఆర్డీఏ కృషి చేస్తోందని కమిషనర్ ఆఫీస్ వెల్లడించింది.

## వారం - వర్జ్యం

31-03-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, రేవతి కార్తె
త్రయోదశి ఉ.6.56
పూర్వఫల్గుణి మ.3.23
వర్జ్యం : రా.10.52-రా.12.32
ు.ఉ.8.30-ఉ.9.19, 2) రా.11.15-రా.12.04
శుభసమయం: ఉ.5.30-ఉ.6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** మీరు నిర్వహిస్తున్నా బాధ్యతలు పదవులపై న్యాయపరమైన వివాదాలు చెలరేగుతాయి. జీవిత భాగస్వామి సలహాలు పాటిస్తారు.

**వృషభం:** విదేశీ వ్యవహారాలు అనుకూలిస్తాయి. జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. వస్త్రలాభం.

**మిథునం:** ఇంతవరకు మీరు సాధించిన స్థాయిని నిలబెట్టుకోవడానికి మరింత శ్రమిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు.

**కర్కాటకం :** తల్లివైపు బంధువులు స్థితిని చక్కదిద్ద వలసి వస్తుంది. రావలసిన ఋణాలు వాయిదాపడతాయి.

**సింహం:** సామాజిక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి.

**కన్య :** కారణం లేని చికాకులు అప్రశాంతతకు గురిచేస్తాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తలు అవసరం.

**తుల :** ప్రతి చిన్నపని స్వయంగా నిర్వహించవలసి రావడం ఇబ్బందికరవౌతుంది. వ్యాపారస్తులకు మధ్యస్థంగా ఉంటుంది.

**వృశ్చికం:** ప్రభుత్వ పరమైన ఉత్తర్వులు, కాంట్రాక్టులు, మీ అంచనాలమేరకు కాకపోయినా కొంత వరకు ఫలిస్తాయి.

**ధనుస్సు:** మీరు కొన్న స్థిరాస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది. కోర్టుతీర్పులు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** మీ సంస్థలలోని భాగస్వాములు, కార్యాలయములోని సహోద్యోగులు, ఓర్పు లేనివారై ఉంటారు. ఇది మీకు ఇబ్బంది కలిగిస్తుంది.

**కుంభం:** ప్రజా సంబంధాలను పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు సూత్రప్రాయంగా ఉంటాయి.

**మీనం :** జీవితాశయం సాధించుకోవడానికి సమాజంలో ప్రతిష్ట నిలబెట్టు కోవడానికి ఎక్కువగా శ్రమిస్తారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి ధాన్యం గింజపై రైతు పేరు

>>పరిష్కరించేలా సమష్టిగా పని చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం మీడియాతో మనోహర్ మాటాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం. గత ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మూడు సంవత్సరాల కాలంలో కనీసం ఒక్క ధాన్యపు గింజ కొనలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కేవలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే సేకరించాం. ఈ ఏడాది రెండు లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెట్టుకున్నాం. దానికి అనుగుణంగా ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం సేకరించాం. మరి కొద్ది రోజుల్లో అనుకున్న లక్ష్యం చేరుకుంటాం. చరిత్రలో ఎన్నడూ లేనట్లుగా ఈ ఖరీఫ్‌లో రాష్ట్రం మొత్తం మీద 51 లక్షల మెట్రిక్ టన్నులను కూటమి ప్రభుత్వం సేకరించింది. ధాన్యం సేకరించడమే కాదు 24 గంటల్లో రైతు ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ చేసి రైతులకు అండగా ఉన్నామని చాటాం.

**సమస్యలు అన్ని పరిష్కరిస్తాం:** ధాన్యం సేకరణ ను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాలు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడాం. రవాణా శాఖ ఉప కమిషనర్‌తో చర్చించుకుని అదనపు వాహనాలు ఏర్పాటు చేసి, సమస్యను తీరుస్తాం. రైస్ మిల్లర్ల బ్యాంకు గ్యారంటీల విషయంలో ఇబ్బందులు పడుతున్నట్లు సమీక్ష సమావేశంలో తెలిపారు. వారి సౌలభ్యాన్ని, రైతులకు వారు మరింతగా ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఉన్న 1:2 బ్యాంకు గ్యారంటీ ను సవరించి, ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా 1:3 రేషియోలో బ్యాంకు గ్యారంటీలు తీసుకునే ఏర్పాటు చేస్తాం. దీనివల్ల ధాన్యం సేకరణలో వేగం మరింత పెరుగుతుంది. ఇప్పటివరకు రోజుకు కేవలం 5వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సగటున సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇప్పుడు లోపాలను సవరిస్తే రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ సాధ్యం అవుతుందని భావిస్తున్నాం.

# ఇక జనాభా స్థిరీకరణ

>> పలికి, జనాభా సంరక్షణతో కూడిన సానుకూల వాతావరణంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనేలా కుటుంబాలు స్వచ్ఛంద నిర్ణయాలు తీసుకునే అనుకూల పరిస్థితుల్ని కల్పించడం ఈ నూతన విధానం లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. తల్లికి పూర్తి ఆరోగ్య భద్రత కల్పించి ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వడం, వారి పోషణ మరియు పెంపు, పూర్తి ఆరోగ్యంతో కూడిన సమర్థులైన కౌమార మరియు యువశక్తి కి దారులు వేయడం,సాంఘిక భద్రతతో కూడిన, గౌరవ ప్రదమైన మరియు ఉత్పాదక అవకాశాలతో కూడిన వార్ధక్య జీవితానికి గట్టి పునాదులు వేయడం ఈ నూతన ప్రణాళిక లక్ష్యమని మంత్రి విపులీకరించారు. సంతానోత్పత్తి క్షీణత కారణంగా రాష్ట్రంలో 14 ఏళ్ల లోపు జనాభా 2011లో మొత్తం జనాభాలో 25 శాతం ఉండగా ఇది 2036 నాటికి 15 శాతానికి తగ్గనుందని, దీనికి సమాంతరంగా 60 ఏళ్లు దాటిన వారి జనాభా 10 శాతం నుండి దాదాపు రెట్టింపై 2036 నాటికి 19 శాతానికి, 2047 నాటికి 23 శాతానికి పెరిగి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యానికి తీవ్ర విఘాతమేర్పడనుందని మంత్రి ఆందోళన వెలిబుచ్చారు. ..ఈ నేపథ్యంలో...స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు రానున్న 10 సంవత్సరాలు అత్యంత కీలకమని, 2035 నాటికి 2.10 సంతానోత్పత్తి రేటును సాధించి జనాభా స్థిరీకరణకు బాటులు వేయాల్సిన అవసరముందని మంత్రి స్పష్టం చేశారు...

**మహిళా సాధికారత అత్యంత కీలకం**

జనాభా స్థిరీకరణ సాధనకు మహిళల సాధికారత అత్యంత కీలకమని, ఈ దిశగా నూతన ప్రణాళిక రూపొందించబడిందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మాతృత్వ మరియు నవజాత శిశువుల ఆరోగ్య భద్రత, కౌమారుల ఆరోగ్య రక్షణ, నైపుణ్య సామర్థ్యాల పెంపు, గౌరవప్రదమైన వృద్ధాప్య దశల వరకు మహిళలకు పూర్తిగా అండగా ఉండే విధంగా నూతన ప్రణాళిక అమలు చేయబడుతుందని మంత్రి తెలిపారు.

# మావోయిస్టుల్లేరు



>> లచ్చుకు రూ. 5 లక్షలు, పోడియం రాజే, ముచ్చుక మాస, మడవి జోగి, కరతం అడ్డమేలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు, మాదివి అడ్డమా, ముచ్చుక లక్ష్మణ్ . కడితి హుర్రేలకు ఒక్రికి రూ. 1 లక్ష చొప్పున రివారు లభిస్తతంది మరియు తక్షణ సహాయంగా ఒక్రికి రూ.20,000/ చొప్పున డైరెకటర్ జనరల్ ఆఫ్ పోలీస్ గారు అందజేశారు.

**సైద్ధాంతికంగా మావోయిస్టు పార్టీ ప్రజా మద్దతు కోల్పోంది: చెల్లూరి నారాయణరావు**

సైద్ధాంతికంగా మావోయిస్టు పార్టీ ప్రజా మద్దతు కొల్పోయించిన ఆ పార్టీ అగ్రనేత చెల్లూరి నారాయణరావు విజయవాడలోని పోలీసుల సమక్షంలో డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత చెల్లూరి నారాయణరావు లొంగుబాటుపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన కాలంతో పాటు మావోయిస్టు పార్టీ తమ సిద్ధాంతాలను మార్చుకోలేదని అందుకే ప్రజల మద్దతు కోల్పోయి దెబ్బతిందని డీజీపీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు సీనియర్ నాయకుడు చెల్లూరి నారాయణరావు తెలిపారు. లొంగిపోయిన అనంతరం మీడియాతో తన స్పందనను తెలియజేశారు. ఎవరిపైనా నాకు వ్యక్తిగత శత్రుత్వం లేదు. నేను పాల్గొన్న హింసాత్మక ఘటనల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నా. హిడ్మా ఎన్‌కౌంటర్ ఘటన ఒక్కటే పార్టీ దెబ్బతినడానికి కారణం కాబోదు. సరైన సమయంలో సరైన రాజకీయ నిర్ణయాలు తీసుకోకపోవడమే అసలు లోపంగా తెలిపారు.

**రాష్ట్రంలో మావోస్టులు లేరు: డిజిపి హరీష్‌కుమార్**

జనజీవన స్రవంతిలో కలవాలని ఇప్పటికే మావోయిస్టులకు పిలుపునిచ్చామని, పలువురు మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారని డీజీపీ తెలిపారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి సోమన్న లొంగిపోయారని, ఆయనతో పాటు ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన పలువురు మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి భారీగా డంప్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఏడాది కాలంగా పెద్దఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని, మార్చి 31 లక్ష్యంగా పెట్టుకున్నామని, కానీ ఒకరోజు ముందే ఆ లక్ష్యం నెరవేర్చామని డీజీపీ అన్నారు. ఏపీలో అజ్ఞాతంలో ఎవరూ లేరని, ఏపీకి చెందినవారు ఒకరిద్దరు ఇతర రాష్ట్రాల్లో ఉండవచ్చని అన్నారు. ఈ ప్రయత్నంలో పలు చోట్ల ఎదురుకాల్పులు, లొంగుబాట్లు జరిగాయని ఇంక అరెస్టులు కూడా చేశామని విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. నేటితో వామపక్ష తీవ్రవాదం రాష్ట్రంలో ముగింపు దశకు వచ్చిందని పేర్కొన్నారు.

# ఖర్గ్ ద్వీపాన్ని నాశనం చేస్తాం!

**టెహ్రాన్, టెల్‌అవీవ్, వాషింగ్టన్ మార్చి 30:** మధ్యప్రాచ్యంలో యుద్ధకాండ సమీపభవిష్యత్తులో ఆగేటట్లు కనిపించడంలేదు. రోజుకోరకంగా కొత్త హెచ్చరికలు, కొత్తతరహా దాడులతో మొండిగా ముందుకుపోతున్నాయి. ఇరాన్‌ను ధ్వంసంచేయాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్, అమెరికాలు సంయుక్త దాడులుచేస్తుంటే ఇరాన్ సైతం అమెరికా బేస్‌లనే లక్ష్యంగాచేసుకుని దాడులు చేస్తున్నది. అలాగే మిత్రదేశాల మౌలికవ నరులను కూడా టార్గెట్‌చేయడంతో ఇపుడు ఇవన్నీ అమెరికావైపు చూస్తున్నాయి. నెలరోజులు దాటినా ఎక్కడా సంధి సంప్రదింపులు కనిపించడంలేదు. ఎవరికివారు షరతులు విధించుకున్నప్పటికీ చర్చలు ప్రారంభం అనేది ఇప్పటికీ లేదు. ఇదిలా ఉంటే సోమవారం కూడా కువైట్ ఇంధన ప్లాంట్‌పై ఇరాన్ క్షిపణి దాడితో పెద్ద విఘాతం కలిగింది.విద్యుత్, జలశుద్ధి ప్లాంట్లపై దాడితో అక్కడ పనిచేస్తున్న భారతీయుడు మృతిచెందాడు. ఇపుడు ఇరాన్ రహస్యంగా అణుబాంబు తయారుచేస్తోందని, అందుకే నిల్వలు పెంచుకుంటున్నదని ముందు నుంచీ ఆరోపిస్తున్న అమెరికా ఇపుడు ఇరాన్‌వదనద ఉన్న 400 కిలోల యురేనియం స్వాధీనం చేసుకోవాలన్న లక్ష్యంతో భూతల దాడులకు సన్నాహాలుచేస్తోంది. అందుకు ట్రంప్ మైండ్ గేమ్ మళ్లీప్రారంభించారు. అలాగే ఇరాన్‌లోని భారజల ఉత్పత్తినత కేంద్రంపై క్షిపణులు దాడితో ఆ కేంద్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఇదిలా ఉంటే హర్ముజ్ జలసంధిపై ట్రంప్ మళ్లీ తనవంతు హెచ్చరికలు ప్రారంభించారు. హర్ము జ్‌ను ప్రారంభించకపోతే ఖర్గ్ ద్వీపాన్ని నాశనం చేసేస్తామని హెచ్చరించారు. సత్వరమే ఒప్పందాలకు రావాలని, చర్చలకు రావాలని వ్యవధి తగ్గుతున్నకొద్దీ ఉద్రిక్తతలు మరింతపె రుగుతాయన్న హెచ్చరికలుచేయడంతో రెండుదేశాల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉంది.

# వైద్య విద్యార్థుల పరిశోధనలు, క్రీడలకు ప్రోత్సాహం

● అల్లోపతితోపాటు ఆయుష్, డెంటల్, ఫిజియోథెరపీ, అలైడ్ సైన్సెస్ కోర్సులకు వర్తింపు ● విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫ్యాకల్టీకి రీసెర్చ్ గ్రాంట్ పెంపు ● వైద్య విద్యలో ప్రమాణాల పెంపు, వినూత్న కార్యక్రమాలకు మరిన్ని నిధులు ● ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్



సచివాలయం, మార్చి 30 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పరిశోధనలు, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నామని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ పుల్లల చంద్రశేఖర్ వెల్లడించారు. వైద్య విద్యలో ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న చర్యలకు కొనసాగింపుగా విశ్వవిద్యాలయం తరపున కూడా కొత్త నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. విజయవాడలోని విశ్వవిద్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 17వ తేది విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ అధ్యక్షతన 244వ పాలకవర్గ సమావేశం జరిగింది. కేవలం అల్లోపతి వైద్యంలో మాత్రమే కాకుండా ఆయుష్ డెంటల్, నర్సింగ్, ఫిజియోథెరఫీ, ఎలైడ్ సైన్సెస్ (పారా మెడికల్) ఇతర వైద్య కోర్సుల్లో చదివే విద్యార్థులు, బోధకులు పరిశోధనల వైపు దృష్టి పెట్టేలా, క్రీడలను ప్రోత్సహించేలా పూర్వ వైద్య విద్యార్థుల సహకారాన్ని పొందేందుకు వీలుగా నిర్ణయాలు జరిగాయి. వీటిని కార్యాచరణలోనికి తెచ్చేందుకు ఏటా రూ.22.13 కోట్ల వరకు వ్యయమవుతుంది. తాజాగా తీసుకున్న నిర్ణయాలు మూడేళ్ళపాటు కొనసాగుతాయి. తదుపరి మరోమారు పున:పరిశీలన చేసి, వాటి అవసరాలకు తగ్గట్లు చర్యలు తీసుకుంటారని ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. అమరావతి పరిధిలో విశ్వవిద్యాలయం కోసం ప్రత్యేకంగా సుమారు 25ఎకరాల స్థలం కేటాయించాలని చేసిన విజ్ఞప్తిని సిఆర్‌డియే చురుగ్గా పరిశీలించిందని చెప్పారు.

**1,000 మంది పరిశోధన విద్యార్థులకు రూ.30వేల చొప్పున ఉపకార వేతనం:** పరిశోధనల పట్ల విద్యార్థులు మొగ్గుచూపేలా ప్రతి ఏటా కనీసం 1,000మందికి ఉపకార వేతనం కింద 6నెలలపాటు రూ.5 వేల చొప్పున రూ.30 వేలు ఇస్తాం. ప్రస్తుత విధానంలో ప్రతి ఏడాది యూజి మెడికల్ విద్యార్థులకు మాత్రమే పరిశోధనల నిమిత్తం నెలకు రూ.5వేల చొప్పున 500మందికి రెండు నెలలకు కలిపి మొత్తం రూ.10,000లుమాత్రమే ఇస్తున్నాం అని ఉపకులపతి చంద్రశేఖర్ వివరించారు.

**క్రీడల నిర్వహణకు ఏటా రూ.10లక్షలు:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో క్రీడల నిర్వహణ, మైదానాల అభివృద్ధి కోసం ప్రతి కళాశాలకు రూ.10 లక్షల చొప్పున ప్రతిఏటా ఇస్తారు. వైద్య విద్యార్థులకు భోధనతోపాటు మానసికోల్లాసాన్ని కలిగించేలా క్రీడలు, ఇతర పోటీల నిర్వహణకు ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు. దీనివల్ల ప్రతి ఏడాది రూ.170కోట్ల వరకు వ్యయమవుతుంది. ప్రస్తుతం క్రీడల పోటీలు, ఆటలకు ఉన్న ప్రాధాన్యం పెరగాల్సి ఉంది నిధులు ఇవ్వడం ద్వారా క్రీడలవైపు విద్యార్థులను దృష్టిపెట్టేందుకు ఆటలకు ఉన్న ప్రాధాన్యం పెరగాల్సి ఉంది నిధులు ఇవ్వడం ద్వారా క్రీడలవైపు విద్యార్థులను దృష్టిపెట్టేందుకు వీలవుతుంది అని ఉపకులపతి చంద్రశేఖర్ వివరించారు. విలేకర్ల సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్, వర్సిటీ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.లక్ష్మీ సూర్యప్రభ, సిఇఒ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో పాశవికం

## ముందస్తు ప్రణాళికతో ప్రియురాలి దారుణహత్య



● గాజువాకలో నేవీ ఉద్యోగి దారుణం ● మృతదేహాన్ని ముక్కలు చేసి ఫ్రిజ్, సూట్‌కేసులో దాచిన వైనం ● హత్యకు ముందే కత్తి ఆర్డర్.. తర్వాత అమానుషం ● తల వేరేచోట పడేయడంతో కలకలం ● పోలీసుల అదుపులో నిందితుడు





విశాఖ (క్రైమ్), మార్చి 30 ప్రభాతవార్త: సంబంధాల వెనుక దాగి ఉన్న మానసిక వికృతులు ఎప్పుడెప్పుడు భయానక రూపం దాలుస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇటీవలి కాలంలో వ్యక్తిగత సంబంధాలు, వివాహేతర బంధాలు, భావోద్వేగ ఒత్తిళ్లు చివరకు నేరాలకు దారితీస్తున్న ఘటనలు పెరుగుతున్న తరుణంలో విశాఖపట్నం గాజువాకలో వెలుగుచూసిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. క్షణికావేశంలో జరిగిన హత్యగా మొదట భావించిన ఈ కేసులో, నిందితుడు ముందుగానే పథకం రచించి నేరానికి సిద్ధమైనట్టు పోలీసులు గుర్తించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. పథకం ప్రకారమే ప్రియురాలి హత్య..? విశాఖపట్నం గాజువాక పరిధిలోని ఎల్‌వీ నగర్‌లో నివాసముంటున్న నేవీ టెక్నీషియన్ రవీంద్ర(35) తనకు పరిచయం ఉన్న మౌనిక (29)ను హత్య చేయడానికి ముందుగానే ప్రణాళిక వేసుకున్నట్టు దర్యాప్తులో బయట పడింది. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా కత్తి, క్లీనింగ్ సామాగ్రి కొనుగోలు చేసి ఇంట్లో సిద్ధంగా పెట్టుకున్నట్టు పోలీసులు గుర్తించారు. భార్య పుట్టింటికి వెళ్లిన సమయాన్ని అనుకూలంగా మార్చుకుని ఆదివారం మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట మధ్య మౌనికను ఇంటికి పిలిపించుకున్నాడు. ఇంట్లోకి వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య గత పరిచయం, వ్యక్తిగత సంబంధాలపై తీవ్ర వాగ్వాదం జరిగినట్టు పోలీసులు చెబుతున్నారు. ఆ వాగ్వివాదం సమయంలోనే మౌనికకు ఊపిరాడకుండా చేసి రవీంద్ర హత్య చేసినట్టు వెల్లడించారు. అనంతరం నేరాన్ని దాచిపెట్టేందుకు ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం మృతదేహాన్ని ఐదు భాగాలుగా విభజించినట్టు విచారణలో తేలింది. తల, రెండు చేతులు, మొండెం, నడుము భాగం, రెండు కాళ్ల వేర్వేరుగా కత్తిరించినట్టు పోలీసులు గుర్తించారు. శరీరంలోని మొండెం భాగాన్ని ఫ్రిజ్‌లో పెట్టగా, నడుము, కాళ్ల భాగాలను సూట్‌కేసులో భద్రపరిచినట్టు వెల్లడించారు. ఇంటి పరిశీలనలో పోలీసులు ఈ భాగాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే తల భాగం ఇంట్లో కనిపించకపోవడంతో నిందితుడిని ప్రశ్నించగా, తలతో పాటు చేతులను మూటగట్టి అడవివరం ప్రాంతానికి తీసుకెళ్లి దహనం చేసినట్టు రవీంద్ర తెలిపినట్టు పోలీసులు పేర్కొన్నారు. అక్కడి ప్రాంతంలో ప్రత్యేక బృందాలు ఆనవాళ్ల కోసం గాలింపు చేపట్టాయి. హత్య అనంతరం రవీంద్ర తన స్నేహితుడు సందీప్‌కు ఫోన్ చేసి విషయం చెప్పినట్టు తెలుస్తుంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన సందీప్, వెంటనే రవీంద్ర భార్యతో పాటు అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. కుటుంబ సభ్యులు పరిస్థితి తీవ్రతను గ్రహించి పోలీసులకు సమాచారం అందించడంతో గాజువాక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రవీంద్రకు మౌనికతో 2020 నుంచే పరిచయం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఆ పరిచయం తర్వాత వ్యక్తిగత సంబంధంగా మారిందని తెలుస్తోంది. 2023లోనే మౌనికతో తన సంబంధం ముగిసిందని, ఆమెకు బ్రేకప్ చెప్పానని రవీంద్ర పోలీసులకు వెల్లడించినట్టు సమాచారం. అనంతరం మౌనికకు వివాహం జరిగినప్పటికీ తనను తిరిగి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చిందని, అదే విభేదాలకు కారణమై చివరకు హత్యకు దారితీసిందని నిందితుడు చెప్పినట్టు తెలుస్తోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నేవీ వంటి క్రమశిక్షణ గల వ్యవస్థలో పనిచేస్తున్న వ్యక్తి ఇంత చల్లగా ముందస్తు ప్రణాళికతో నేరానికి పాల్పడటం పోలీసులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఆన్‌లైన్‌లో కత్తి, శుభ్రపరిచే సామాగ్రి కొనుగోలు చేయడం, భార్య లేని సమయాన్ని ఎంచుకోవడం, మృతదేహాన్ని భాగాలుగా చేసి ఆధారాలు మాయం చేయడానికి ప్రయత్నించడం, ఇవన్నీ నిందితుడు ముందే నిర్ణయంతో వ్యవహరించినట్టు సూచిస్తున్నాయని అధికారులు భావిస్తున్నారు. నిందితుడిపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు, డిజిటల్ ఆధారాలు, ఆన్‌లైన్ కొనుగోలు వివరాలు, ఫోన్ కాల్ రికార్డులు, సంఘటన సమయంలో జరిగిన కదలికలపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ పూర్తయ్యాక వెల్లడిస్తామని గాజువాక సిఐ పార్థసారథి తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక కోర్టులోనే వ్యాపారి ఆత్మహత్యాయత్నం

విశాఖ (క్రైమ్). మార్చి 30 ప్రభాతవార్త: అప్పుల బాధ తాళ లేక ఓ కిరాణా వ్యాపారి జిల్లా కోర్టులోని జడ్జి ఎదురుగా ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. వెంటనే కోర్టు సిబ్బంది గమనించి ఆ వ్యాపారిని కేజీహెచ్‌కు తరలించడంతో ప్రాణపాయం తప్పింది. జగదాంబ జంక్షన్, ఎల్లమ్మ తోట సమీపంలో నివాసముంటున్న కే శ్రీనివాసరావు (42)కు భార్య, పిల్లలు ఉన్నారు. స్థానికంగా జయరాం కిరాణా జనరల్ స్టోర్ పేరుతో దుకాణాన్ని శ్రీనివాసరావు నడుపుతున్నాడు. వ్యాపారం సరిగా లేక ఇటీవల శ్రీనివాసరావు స్థానికంగా అప్పుల పాలయ్యాడు. దీంతో ఫైనాన్సర్‌లు తీసుకున్న డబ్బులు చెల్లించాలని కిరాణా దుకాణం వద్దకు చేరుకొని వేధించడం ప్రారంభించారు. వేధింపులు తాళలేక సోమవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో జిల్లా కోర్టుకు చేరుకొని న్యాయమూర్తి ఎదురుగా తనకు న్యాయం చేయాలని, లేదంటే చావే గతి అని పురుగుల మందు సేవించి శ్రీనివాసరావు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న కోర్టు సిబ్బంది గమనించి వెంటనే అతనిని 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్ కు తరలించారు. వైద్యులు అతనిని పరిశీలించి శ్రీనివాసరావు సేవించిన పురుగుల మందును ప్రస్తుతం అతని చేత కక్కిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు చెప్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేజీహెచ్ చేరుకొని ఆత్మహత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. సీఐ ఎర్రంనాయుడు నేతృతంలో రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అమరావతిపై తీర్మానం శుభపరిణామం

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం శుభపరిణామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులతో ఆదివారం సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తీర్మానం అమరావతి రైతుల్లో విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా అమరావతే రాజదానిగా కొనసాగుతుందనే భరోసాను పారిశ్రామికవేత్తలు, వ్యాపారవర్గాలు, రాజకీయ నాయకులకు ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ తీర్మానం ఆమోదం పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధానికి ఇంకా భూములు తీసుకోవాలని ఆలోచన సరికాదన్నారు.

## ఎసి కంప్రెసర్ పేలి ఒకరి మృతి

అనకాపల్లి, మార్చి 30 ప్రభాతవార్త: ఎసి కంప్రెసర్ పేలి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి రేబాక రామారావు(71) ప్రాణాలు కోల్పోయారు. అనకాపల్లి పట్టణంలోని లక్షీ ్మదేవిపేటలో సోమవారం తెల్లవారుజామున ఈ హృదయ విదారక సంఘటన జరిగింది. నీటిపారుదల శాఖ విశ్రాంత ఉద్యోగి రామారావు గదిలో నిద్రిస్తున్న సమయంలో గదిలో మంటలు వ్యాపించాయి. దీంతో పక్కగదిలో నిద్రిస్తున్న ఇతర కుటుంబ సబ్యులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలింగా అప్పటికే మృతి చెందారు. సిఐ ప్రేమ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. ఘటనకు దారితీసిన కారణాలపై క్లూస్ టీముతో విచారణ చేపట్టారు. కుమారుడు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## టిడ్కో ఇళ్లపై చంద్రబాబు క్రెడిట్ చోరీ

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: టిడ్కో ఇళ్లపై కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారని బాపట్ల జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కొత్తగా ఒక్క ఇల్లు కట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో ఊర్లకు ఊర్లు నిర్మించామన్నారు. ఇప్పుడు టిడ్కో ఇళ్లను తమవిగా చూపుతున్న కూటమి ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని, వాస్తవాలను గుర్తించాలని మేరుగు నాగార్జున హితవు చెప్పారు.

# రావణ వాహనంపై ఆదిదంపతులు



● వైభవంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు ● నేడు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం ● హుండీ ఆదాయం రూ.3.30కోట్లు

ఇంద్రకీలాద్రి, మార్చి 30 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో రెండోరోజు సోమవారం చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీమల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో మూలమంత్ర హవనములను పూర్తి చేశారు. సాయంత్రం 5గంటలకు ఉపాసన, బలి హరణ, హారతి, మంత్రపుష్పం సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. బ్రహ్మోత్సవ వాహన సేవలో భాగంగా సాయంత్రం 5 గంటలకు శ్రీ మల్లేశ్వరస్వామి వారు అమ్మవార్లతో కలిసి రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీస్వామి అమ్మవార్ల వాహనసేవలో పలు రకాల విన్యాసాలతో భక్తులు ముందు సాగారు. కోలాటాలు, తప్పెట్లు, సాము గిరికీలు, భజన బృందాలు, శంఖ, భేరి, ఢక్క, ఢమరుక నాదాలతో స్వామి అమ్మవార్లకు పలు భక్త బృందాలు నీరాజనాలు పలుకుతూ వాహనసేవకు ముందుగా కదులుతుండగా తమ ప్రాంతాలకు వచ్చిన శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా ప్రాంత భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పండ్లు, పూలు సమర్పించి మొక్కుకున్నారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి, అర్చక స్వాములు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం:** మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద "రాయబారము" (ఎదుర్కోలు ఉత్సవము) అనంతరం రాత్రి 10:30 గంటలకు ఈ బ్రహ్మోత్సవాలకే అత్యంత ప్రధాన ఘట్టమైన "శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం" అత్యంత వైభవంగా జరగనుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.


**హుండీ ఆదాయం రూ.3.30 కోట్లు:** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.3 కోట్ల 30 లక్షల 98 వేల 699ల నగదుతో పాటు, 275 గ్రాముల బంగారం, 3కేజిల 275 గ్రాముల వెండి, 627 యుఎస్ఎ డాలర్స్, 50 యూరోస్, 100 మలేషియన్ రింగేట్స్, 27 సింగపూర్ డాలర్స్, 40 యుఎఇ దిర్హమ్స్, 2 కువైట్ దీనార్లు, 5 కెనడా కాడ్లు, 100 సౌదీ రియాల్స్ లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

**ఏప్రిల్ 2న గిరి ప్రదక్షణ:** దుర్గమ్మవారికి ప్రతి మాసం పౌర్ణమిలో నిర్వహించే గిరి ప్రదక్షణ చైత్రమాస శుద్ధ పౌర్ణమి పర్వదినం ఏప్రిల్ 2న ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డులో వున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ విద్యాధరపురం, కుమ్మరిపాలెం, సితార, పాలఫ్యాక్టరి, బ్రాహ్మణవీధి మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంటుందన్నారు.

**సీనియర్ అర్చకులు మృతి:** దుర్గమ్మవారి ఆలయంలో 40ఏళ్లపాటు సేవలందించిన సీనియర్ అర్చకస్వామి పాణిగ్రాహి జగన్మోహన శర్మ సోమవారం మృతి చెందారని ఆలయ అధికారులు తెలిపారు.

# గవర్నర్‌కు లోకాయుక్త వార్షిక నివేదిక అందజేత

## 2025లో 3,654 ఫిర్యాదుల పరిష్కారం



కర్నూలు, మార్చి 30 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను ఉపలోకాయుక్త పి. రజని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అధికారికంగా సమర్పించారు. లోకాయుక్త, ఉపలోకాయుక్త చట్టం, 1983లోని సెక్షన్ 12(5) ప్రకారం ఈ నివేదికను అందజేశారు. ఈ నివేదికలో 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు లోకాయుక్త సంస్థ నిర్వహణ, సాధించిన విజయాలు, చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలు పొందుపరచబడ్డాయి. లోకాయుక్త పదవీకాలం ముగియడంతో పి.రజని 15.09.2024 నుంచి అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 2025 సంవత్సరంలో మొత్తం 3,106 కొత్త ఫిర్యాదులు అందగా, పెండింగులో ఉన్న 4,325 కేసులతో కలిపి మొత్తం 7,431 కేసులు పరిష్కారానికి వచ్చాయి. వీటిలో 3,654 ఫిర్యాదులను పరిష్కరించి కేసుల పెండెన్సీని గణనీయంగా తగ్గించారు. ఫిర్యాదులలో అధిక శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవిగా గుర్తించారు. లోకాయుక్త జోక్యంతో దుర్వినియోగమైన రూ.15.29 కోట్ల ప్రజాధనం తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేయబడింది. ఖనిజ ఆదాయం, స్టాంపు డ్యూటీ, లైబ్రరీ సెస్సు, గ్రామీణాభివృద్ధి నిధులు వంటి విభాగాలలో ఈ వసూళ్లు సాధించబడ్డాయి. అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంస్థ సిఫార్సు చేసింది. ఇందులో ఉద్యోగాల నుండి తొలగింపులు, జరిమానాలు విధించడం వంటి చర్యలు ఉన్నాయి. అనుమతి లేకుండా గైర్హాజరైన వైద్యులను కూడా ఉద్యోగాల నుండి తొలగించేందుకు సూచనలు ఇచ్చింది. సూమోటో అధికారాలను వినియోగిస్తూ వలస కార్మికులు, కర్షకుల పిల్లల సంక్షేమం, ప్రజారోగ్యం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలలో లోకాయుక్త జోక్యం చేసుకుని పరిష్కార మార్గాలను సూచించింది. అలాగే భూపరిహారం, ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, భూవివాదాలు వంటి దీర్ఘకాల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించింది. తక్కువ బడ్జెట్‌తో పనిచేస్తూనే అవినీతి నియంత్రణలో సమర్థవంతమైన స్వతంత్ర వ్యవస్థగా లోకాయుక్త కొనసాగుతోందని నివేదికలో పేర్కొన్నారు. సంస్థ సిఫార్సులను అమలు చేయడంలో సహకరించిన ప్రభుత్వ విభాగాలకు ఉపలోకాయుక్త పి. రజని కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకత, నైతికత, సుశాసనాన్ని మరింత బలోపేతం చేయడానికి లోకాయుక్త సంస్థ కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు.

# రైల్వే ఉద్యోగులకు 'ఎంప్లాయీ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులు


**- పురస్కారాలను ప్రదానం చేసిన ఎస్‌సిఆర్ జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్), సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించిన ఒక సమగ్ర సమీక్షా సమావేశం ద్వారా, రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత పట్ల తన అంకిత భావాన్ని /దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించింది. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో చురుకుదనం, అంకితభావాన్ని ప్రదర్శించినందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పది మంది ఉద్యోగులకు"ఎంప్లాయీ ఆఫ్ ది మంత్" భద్రతా అవార్డులను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్‌తో పాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్‌కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జోన్ పరిధిలోని వివిధ డివిజన్‌లకు చెందిన ట్రాక్ నిర్వహకులు, పాయింట్స్‌మెన్, సాంకేతిక నిపుణులు, ట్రైన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, లోకో పైలట్లతో సహా క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించడంలో చూపిన అంకితభావాన్ని, చిత్తశుద్ధిని ప్రశంసించారు. ఇటువంటి గుర్తింపు ఇతర ఉద్యోగులను కూడా అప్రమత్తంగా ఉండటానికి, రైలు కార్యకలాపాలలో భద్రతా ప్రమాణాలను పాటించడానికి ప్రేరేపిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

ఈ సమావేశంలో శ్రీవాస్తవ అధికారులను పనిస్థలాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి షార్ట్‌కట్‌లను అనుసరించవద్దని /పాటించవద్దని/ ఆశ్రయించవద్దని ఆదేశించారు. అధికారులు, పర్యవేక్షకులు సిబ్బంది అప్రమత్తతపై, అలాగే నిర్దేశించిన విధానాలను అనుసరించడంపై దృష్టి పెట్టి, క్రమం తప్పకుండా భద్రతా డ్రైవ్‌లు నిర్వహించాలని ఆయన సూచించారు. భద్రతా అవసరాల విషయంలో ఎన్నడూ రాజీ పడకూడదని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నొక్కి చెప్పారు.

# డబుల్ రిజిస్ట్రేషన్ దందాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● అమెరికా ఆశ చూపి నిలువునా ముంచిన ఎన్నారై భర్త.. న్యాయం చేయాలంటూ వినతి ● వారసత్వ భూమిపై కబ్జాదారుల కన్ను.. సంతకాలు లేకుండానే రికార్డులు మాయం ● జమ్మలమడుగులో కబ్జాదారుల బరితెగింపు.. కులం పేరుతో దూషణలు ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా పెనమలూరు మండలం వణుకూరు గ్రామానికి చెందిన విజయలక్ష్మి నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామం సర్వే నెం. 286/1, 273లో గల 39వ నంబర్ ప్లాట్ తన పేరు మీద ఉంది. దీనికి సంబంధించిన అసలు పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు అన్నీతన వద్దే ఉన్నాయి. సదరు ప్లాటును కొందరు వ్యక్తులు అక్రమంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయించారు. ప్రస్తుతం ఆ ప్లాటులో తనని అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్‌ఐగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఈ ఆక్రమణలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారు. "నేను స్పెషల్ బ్రాంచ్ ఏఎస్‌ఐని, నీ ప్లాటులోకి వస్తే ఖబర్దార్" అంటూ తన అధికార బలంతో బెదిరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. తిరుపతికి చెందిన కె.ప్రవీణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ అమెరికాలో సీనియర్ అప్లికేషన్ డెవలపర్‌గా పనిచేస్తున్న తిరుమలశెట్టి జగదీష్‌తో 10-11-2024న వివాహం జరిగింది. పెళ్లయిన 20 రోజులకే భర్త 32సవర్ల బంగారం, పెళ్లి కానుకలు తీసుకుని, వీసా పంపిస్తానని నమ్మించి అమెరికా వెళ్లిపోయాడు. భర్త ఫోన్ కాల్స్ తగ్గించి, తన తండ్రి ఆస్తిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేస్తేనే కాపురానికి తీసుకెళ్తానని కండిషన్ పెట్టడం. అత్త సుధా లక్ష్మి, మామ మోహన్ కుమార్, ఆడ పడుచు లావణ్యలు ఇంట్లో నుండి గెంటివేయడం. దిశా పోలీస్ స్టేషన్ రైటర్ (మునిరాజా) నిందితులకు కొమ్ముకాస్తూ తాను ఇచ్చిన ఫిర్యాదును మార్చి, సెక్షన్లు తగ్గించి కేసు నమోదు చేశారు. నిందితుల నుండి తన తండ్రికి ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపులు వస్తున్నా పోలీసులు చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. మార్కాపురం జిల్లా పామూరు మండలం చట్టుబడుగు గ్రామానికి చెందిన కుందూరు నాగేషు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామంలో తన జేజినాయన కుందూరు చిన్నబ్బికి భూమి వారసత్వంగా తమకు రావాల్సి ఉంది. దీనికి సంబంధించి 1998లోనే తన తండ్రి బసవయ్య శిస్తు కూడా చెల్లించారు. అయితే తన తల్లిదండ్రుల సంతకాలు లేకుండానే బొల్లా వెంకట సుబ్బయ్య, బొల్లా సుబ్బమ్మ తదితరులు అక్రమంగా రికార్డులను తమ పేర్ల మీద మార్చుకున్నారు. ఈ అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయగా స్థానిక తహశీల్దార్ విచారణ జరిపి 'ఇది మీకే సంక్రమిస్తుంది' అని ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. కానీ ఇప్పుడున్న తహశీల్దార్ మాత్రం మాట మార్చి "నీకు హక్కు లేదు, కోర్టుకు వెళ్ళండి" అని దురుసుగా మాట్లాడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కడప జిల్లా జమ్మలమడుగు మండలం సాకేవారి ఉప్పలపాడు గ్రామానికి సాంబశివయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తల్లి వెంగమ్మ పేరిట ఉన్న భూములు కె.సుబ్బారెడ్డి, కె.సహదేవ రెడ్డి అనే వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఆక్రమణను ప్రశ్నించినందుకు, తనను కులం పేరుతో దూషిస్తూ "నీ భూమి దగ్గరికి వస్తే నిన్ను చంపి అక్కడే పాతిపెడతాం" అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు గ్రీవెన్స్ లో నేతలకు అందించారు.

# తిరుమల సమాచారం

## బెంగళూరు వెంకటేశ్వరాలయంలో వైభవంగా వసంతోత్సవాలు



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలోని వయ్యాలికావల్‌లో వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం వసంతోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది. గృహస్తులు (ఇద్దరు) వెయ్యిరూపాయలు చెల్లించి ఒక రోజు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ సేవలో పాల్గొన్న భక్తులకు ఒక అంగవస్త్రం, రవికె, ఒక పెద్ద లడ్డూ, ఒక వడ బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్ జయంతి, ఆలయ ఇన్స్పెక్టర్ ప్రభావతి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సప్తగిరులపై భిన్నవాతావరణం
### - వేసవిలో ఉదయం మంచుతో పరవశం



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరులపై వేసవికాలంలో ఓ వైపు ఎండవేడి మండిపోతుండగా మరోవైపు వేకువజామున ఉదయం 6గంటల వరకు భిన్నవాతావరణం కనిపిస్తోంది. మారిన వాతావరణం సోమవారం వేకువజామున పూర్తిగా తిరుమల ఆలయం పరిసరాలు పొగమంచుతో కమ్మేసింది. ఆలయం పూర్తిగా పొగమంచులో అద్భుతంగా కనువిందుచేసింది. ఆలయ నాలుగుమాఢవీదులు, జిఎంసి, ఘాట్‌రోడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు కూడా పొంగమంచులో కమ్ముకోవడంతో భక్తులు వైకుంఠంలో విహరించినట్లు అనుభూతి చెందారు. ఆలయం ముందున్న పుష్పాలంకరణలతో తమతమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. సోమవారం ఉదయం జమ్మూకాశ్మీర్ ఎన్నికల కమిషనర్ సంజీవ్‌వేరం, జార్ఖండ్ హైకోర్టు జడ్జి జస్టీస్ సంజయ్‌ప్రసాద్, మాజీ మంత్రి కొడాలి నాని,

తమిళనాడు మాజీ సిఎం పన్నీర్‌శెల్వం కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్నకు వసంతంతో ఉపశమనం
### - వేదోక్తంగా ఉత్సవాలు ప్రారంభం

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లోని ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతోత్సవ మండపంలో ఏడుకొండలస్వామి సాలకట్ల వసంతోత్సవాలు సోమవారం మధ్యాహ్నం వేదోక్తంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి వసంతోత్సవమని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపించే ఉత్సవం. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదించారు. ఈ వేడుకల కోసం వట్టివేరుతో ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. సహజసిద్ధమైన అడవిని తలపింపజేసేల వేలాడే కోతులు, ఏనుగులు, సింహాలు, పులులు, నెమళ్లు, పాముల తదితర జంతువులు, పలురకాల చెట్ల ప్రతిరూపాలతో ఈ మండపాన్ని తీర్చిదిద్దారు. ఉత్సవాలకు ముందు సోమవారం ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్పస్వామి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీభూ సమేత మలయప్పస్వామికి స్నపనతిరుమంజనం వేదమంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు జరిపించారు. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా అర్చకులు చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయ ల్దేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర,

టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## ప్రకాశ్ రాజ్ తల్లి మృతికి డి సిఎం పవన్ కల్యాణ్ సంతాపం..

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** నటుడు ప్రకాశ్ రాజ్ తల్లి సువర్ణలత మృతిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. సువర్ణలత కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రకాశ్ రాజ్ ,ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఇదిలా ఉంటే పవన్ కల్యాణ్, ప్రకాశ్ రూజ్‌ల మద్య గత కొంతగకాలంగా తీవ్రస్థాయిలో రాజకీయ, భావజాల విభేదాల నడుస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, సనాతన ధర్మం, హిందీ భాషా అంశాలపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. అనేకసార్లు పవన్ కల్యాణ్ తీరును ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విమర్శించగా, పవన్ కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. జనాతన ధర్మంపై తాను మాట్లాడతితే ప్రకాశ్ రాజ్‌కు ఎందుకు అంత నొప్పి అని పవన్ గతంలో ప్రశ్నించారు. అయితే రాజకీయంగా ఎన్ని గొడవలు ఉన్నా వీరిద్దరూ వెండితెరపై మాత్రం వృత్తిపరమైన గౌరవాన్ని ప్రదర్శిస్తారు. ఈ క్రమంలోనే ప్రకాశ్ రాజ్ తల్లి మరణానికి పవన్ సంతాపం తెలపడం ప్రజాస్వామ్యంలో ఉండాల్సిన కనీస సంస్కారానికి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD**
Project Office, Rayapudi, Amaravati, Guntur Dist., AP-522237.
**EMPLOYMENT NOTIFICATION No.5/2026, Dt. 30.03.2026**
Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on Deputation/ Contract basis. Online application is available in the AGICL & APCRDA websites in careers tab and can be submitted from 31.03.2026 to 14.04.2026. For further details pls visit https://agicl.org & https://crda.ap.gov.in.

| S.No. | Name of the post | No's of Posts |
|---|---|---|
| 1 | Chief Engineer (Electrical) | 1 |
| 2 | Superintending Engineer (Electrical) | 1 |
| 3 | Executive Engineer (Electrical) | 2 |
| 4 | Executive Engineer (Mechanical) | 1 |

Sd/- Managing Director, AGICL, Amaravati



ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకున్న కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, జగన్మోహన్ రాజు తదితరులు

## రేపే ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
### నవనీత కృష్ణ అలంకారంలో కోదండ రాముడు - ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

**రాజంపేట, మార్చి30 ప్రభాతవార్త:** కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణానికి కనివిని ఎరుగని విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత పేర్కొన్నారు. సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి సోమవారం పరిశీలించారు. కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ,టిటిడి జెఈఓ వీరబ్రహ్మంతో కలిసి మంత్రి క్షుణ్ణంగా సీతారాముల కళ్యాణం ఏర్పాట్లను, రామలయాన్ని, కళ్యాణ వేదిక పరిశీలించారు. సీఎం బస చేసే టీటీడీ అతిథి గృహాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ విశ్వనాథ్ ,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు .కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. సీతారాముల కళ్యాణాన్ని కనులారా చూసేందుకు భక్తులు వస్తారని వారిని ప్రేమతో పలకరించాలని అధికారులకు సూచించారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు
### - సేవాభావంతో ముందుకు సాగాలి: గవర్నర్ నజీర్ - పశుసంపదే గ్రామీణ ఆర్థికానికి బలం - ఉద్యోగాలకే కాదు అవకాశాలు సృష్టించండి: డా. నితిన్ పాటిల్




సోమవారం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో జరిగిన కాన్వొకేషన్ వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తున్న దృశ్యం

**తిరుపతి విద్య, మార్చి 30 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, విద్య ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలనే దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో జరిగిన 13వ కాన్వొకేషన్ వేడుకలో ఆయన ప్రసంగించారు. స్నాతకోత్సవం విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని పేర్కొన్న గవర్నర్, కష్టపడి చదివి పట్టాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. వారి విజయాల్లో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ఎంతో విలువైనదని అన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ఆవిష్కరణ శక్తి, నైపుణ్యాలు దేశాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. నైతిక విలువలు పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా తమ వృత్తిని నిబద్ధతతో కొనసాగించాలని సూచించారు.భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశమని, ఇది దేశానికి గొప్ప అవకాశమని గవర్నర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, రాజ్యాంగంలోని మౌలిక కర్తవ్యాలను పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా నిలవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కొత్త మార్పులకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మొత్తం 415 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయగా, ప్రతిభ కనబరిచిన 38 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. విద్యార్థుల విజయాలు విశ్వవిద్యాలయానికి గర్వకారణమని గవర్నర్ పేర్కొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర అనిమల్ అండ్ ఫిషరీస్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. నితిన్ వి. పాటిల్ మాట్లాడుతూ, పశుసంపద రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది కుటుంబాల జీవనాధారంగా ఈ రంగం నిలుస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, జూనోటిక్ వ్యాధులు వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం అత్యవసరమని సూచించారు.పట్టభద్రులు ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా, ఉపాధి సృష్టికర్తలుగా ఎదగాలని పిలుపునిచ్చిన ఆయన, కొత్త ఆలోచనలు, స్టార్టప్‌ల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జె.వి. రమణ తన ప్రసంగంలో వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు సాధించడం, ఐసీఏఆర్ గుర్తింపు పొడిగింపు వంటి విజయాలు విద్యా నాణ్యతకు నిదర్శనమన్నారు. ఆధునిక పరిశోధన ప్రాజెక్టులు ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్ల పిఆర్‌సిని నియమించాలి'

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘం (పీఆర్‌సీ)ను నియమించాలని, ఐఆర్ 29 శాతం ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఫెడరేషన్ సమావేశం విజయవాడలో ఆదివారం జరిగింది. ఈ నిర్ణయాలను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో రణభేరి 2.0 కార్యాచరణ నిర్వహించామని తెలిపారు. రణభేరి 3.0 పేరుతో ఈ నెల 24న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు నిరాహార దీక్షలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్య ధోరణితో ఉందని తెలిపారు. ఏప్రిల్ ఒకటిన అన్ని జిల్లా కేంద్రాల్లో జరగనున్న నిరాహార దీక్షల్లో ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొనాలని కోరారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను సమావేశం ఖండించింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె సురేష్‌కుమార్, ఎఎన్ కుసుమకుమారి, కోశాధికారి రెడ్డి మోహనరావు, కార్యదర్శులు బి లక్ష్మిరాజా, ఎస్‌పి మనోహర్ కుమార్, ఎన్ మురళీ మోహన్, ఎన్ఎస్ నాయుడు, ఎన్ నవకోటేశ్వరరావు, కెవి ఉమామహేశ్వరరావు, బి సుభాషిణి, జివి రమణ,శ్రీలక్ష్మి, ఎన్ రవి పాల్గొన్నారు.

## టిటిడి విద్యాసంస్థల్లో ఆధునిక విద్యాబోధనకు ప్రత్యేక చర్యలు :జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో రానున్న విద్యా సంవత్సరం నుండి ఆధునికంగా, నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ అధికారులకు సూచించారు. విద్యాసంస్థల్లో ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధనతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు చేశారన్నారు. తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ఉదయం అధ్యాపకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ఇందుకోసం టిటిడి పాలకమండలి 118 కోట్లను కేటాయించిందని చెప్పారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, బోధన విధానాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాసులు, మెరుగైన బోధన విధానాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షల సమయంలో పర్యవేక్షణ, విద్యార్థుల భద్రత, వసతి, భోజనం, పోటీ పరీక్షలకు శిక్షణ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన కోర్సులు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూతన విద్యా విధానాలకు అనుగుణంగా టిటిడి విద్యాసంస్థల్లో మార్పులు తీసుకురావడానికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జెఇఒ పరిశీలించి, విద్యార్థులు మరింత మెరుగ్గా అభ్యసించేందుకు అవసరమైన చార్ట్‌లు, బోధనా సాధనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్, కామర్స్ శాఖాధిపతి డాక్టర్ మల్లికార్జున, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్. బీమన్న, వార్డన్ డాక్టర్ ఎం. లోకనాథం, డిప్యూటీ వార్డెన్ వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో తెలుగు ప్రజావేదికలో పాల్గొనే మంత్రులు, నేతల వివరాలు ప్రకటించిన టిడిపి

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావేదికలో ఏప్రిల్ రెండో తేదీ నుంచి పాల్గొనే మంత్రులు , నేతల వివరాలను ఆ పార్టీ మీడియాకు విడుదల చేసింది.ఆయా రోజుల్లో వీరు కార్యాలయంలోఅందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 2 న మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ రాజశేఖర్ 4న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ ఛైర్మన్ రఘురామరాజు, 6న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, 7న మంత్రి పయ్యావుల కేశవ్, పీలా గోవింద సత్యనారాయణ, 8న హోంమంత్రి వంగలపూడి అనిత, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ 9న మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, 11న డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ కావలని గ్రీష్మ, 13 న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, 14న మంత్రి టీజీ భరత్ లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, 15న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ 16 న మంత్రి గొట్టిపాటి రవికుమార్ , నేత సుజయకృష్ణ రంగారావు, 18న మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, 20న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, 21న మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ జి.నరసింహయాదవ్, 23న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, నేత రాజశేఖర్ 25న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, 27న మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, 28న మంత్రి కొలుసు పార్థసారథి , నేత పీలా గోవిందసత్యనారాయణ, 29న గుమ్మిడి సంధ్యారాణి , గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్, 30న మంత్రి నారాయణ, నేత బొడ్డు వెంకట రమణచౌదరి పాల్గొంటారు.

### కాకినాడ గేట్‌వే పోర్టు నిర్మాణ గడువు పెంపు..

**విజయవాడ మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా తొండంగి మండలం కోన గ్రామంలో నిర్మిస్తున్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ ప్రాజెక్టు నిర్మాణ గడువును 2028 సెప్టెంబరు 16 వరకు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒప్పందం ప్రకారం 2026 జులై 20 నాటికి పోర్టు నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. గడువును మరో 789 రోజులు పెంచాలని కోరుతున్నారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫినకుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 06.04.2026 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 19-1-13, Kapileswarpuram Road, Near Radham Temple, Ward No. 11, Mandapeta Mandal, Dr. BR Ambedkar Dist - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
MANDATPETA ARVOG F :
MAND-71155, MAND-67373, MAND-81713.
For More Details, Contact : JOGESWARARAO NAVARA, Mob. : 7416735560
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫినకుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 06.04.2026 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Door No. 24-29, Opp. Masid, above Jio Office Narasannapeta, Village Post Mandalam, Dist. Srikakulam - 532421 AP. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
Narasannapeta Vizag Arvog Branch : NARA-07001.
For More Details, Call : Veera Bhadrarao, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

గౌరవనీయ వాణిజ్య అప్పీలేట్ న్యాయస్థానం
చిరాంగ్, కాజల్‌గావ్ వద్ద
నిర్ణయించబడిన తేది: 06-04-2026
షోకాజ్‌కు నోటీసు
Misc. (J) కేసు నం: 06 / 2026
[Misc. అప్పీల్ నం. .......... ./2026 నుండి ఉత్పన్నమైనది]
[Misc. మధ్యవర్తిత్వ నం. 02/2020కి సంబంధించినది]
పిటీషనర్-అప్పీలెంట్:- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, [బొంగైగావ్ రిఫైనరీ]
-Vs-
ప్రతిపక్షం-ప్రతివాది:- M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కో. లిమిటెడ్.
వీరికి,
1. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. A-12 & 13, పంచవటి టౌన్‌షిప్, మణికొండ, రాజేంద్రనగర్ మండలం (R.R. జిల్లా), హైదరాబాద్, తెలంగాణ, పిన్-500089.
2. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. 70, 3వ అంతస్తు, అంశు కలర్స్, రోడ్ నం. 1, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ, పిన్-500033.
విషయం ఏమనగా, చిరాంగ్ కాజల్‌గావ్‌లోని వాణిజ్య న్యాయస్థానం-కం-సివిల్ న్యాయమూర్తి (సీనియర్ విభాగం) అయిన శ్రీమతి సయేదా సబీనా అఫ్జల్ జిన్నత్ గారు, Misc. మధ్యవర్తిత్వ నం. 02/2020లో తేది 04.06.2025న వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా, పిటిషనర్-అప్పీలెంట్ ఈ అప్పీలును దాఖలు చేశారు. ఈ అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన జాప్యాన్ని మన్నించవలసిందిగా కోరుతూ, పరిమితి చట్టంలోని సెక్షన్ 5తో కలిపి చదవాల్సిన ఆర్డర్ 41 రూల్ 3-A మరియు CPC లోని సెక్షన్ 151ల క్రింద ఒక పిటిషన్‌ను కూడా దీనితో పాటు దాఖలు చేసారు.
మీరు, వ్యతిరేక పక్షం... ప్రతివాదులైన మీరు, 06 ఏప్రిల్, 2026వ తేదీన ఉ.10.00 గం.లకు ఈ కోర్టు ఎదుట స్వయంగా మరియు/లేదా మీరు నియమించిన న్యాయవాది/ప్లీడర్ ద్వారా హాజరు కావాలని, మరియు అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు అనుమతించకూడదో కారణాలు చూపుతూ, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించాలని ఇందుమూలంగా ఆదేశించడమైనది.
పైన పేర్కొన్న రోజు మరియు సమయంలో మీ తరఫున మీరు గానీ/మీ ప్లీడర్/న్యాయవాది గానీ హాజరు కాకుండా, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించని పక్షంలో, ఈ విషయం ఏకపక్షంగా విచారించబడి, మీ గైర్హాజరీలోనే నిర్ణయించబడుతుందని గమనించగలరు.
నా స్వహస్త మరియు కోర్టు ముద్రతో, ఈ 17వ మార్చి, 2026 తేదీన ఇవ్వబడినది.
న్యాయమూర్తి, వాణిజ్య అప్పీలేట్ కోర్టు-కమ్-జిల్లా న్యాయమూర్తి, చిరాంగ్
ఆదేశానుసారం
ప్రధాన పరిపాలనా అధికారి
జిల్లా & సెషన్స్ జడ్జి కార్యాలయం
చిరాంగ్, కాజల్‌గావ్

గౌరవనీయ వాణిజ్య అప్పీలేట్ న్యాయస్థానం
చిరాంగ్, కాజల్‌గావ్ వద్ద
నిర్ణయించబడిన తేది: 06-04-2026
షోకాజ్‌కు నోటీసు
Misc. (J) కేసు నం: 05 / 2026
[Misc. అప్పీల్ నం. .......... ./2026 నుండి ఉత్పన్నమైనది]
[Misc. మధ్యవర్తిత్వ సంఖ్య 01/2020కి సంబంధించినది]
పిటీషనర్-అప్పీలెంట్:- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, [బొంగైగావ్ రిఫైనరీ]
-Vs-
ప్రతిపక్షం-ప్రతివాది:- M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కో. లిమిటెడ్.
వీరికి,
1. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. A-12 & 13, పంచవటి టౌన్‌షిప్, మణికొండ, రాజేంద్రనగర్ మండలం (R.R. జిల్లా), హైదరాబాద్, తెలంగాణ, పిన్-500089.
2. M/S ECI ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం. 70, 3వ అంతస్తు, అంశు కలర్స్, రోడ్ నం. 1, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ, పిన్-500033.
విషయం ఏమనగా, Misc. మధ్యవర్తిత్వ నం 01/2020లో, శ్రీమతి సయేదా సబీనా అఫ్జల్ జిన్నత్, గౌరవ న్యాయమూర్తి, వాణిజ్య న్యాయస్థానం-కమ్-సివిల్ న్యాయమూర్తి (సీనియర్ డివిజన్), చిరాంగ్ కాజల్‌గావ్ వారిచే తేది 04.06.2025న వెలువరించబడి (సవరణలు మరియు దిద్దుబాట్ల అనంతరం తేది 02.07.2025న తుది తీర్పుగా ప్రకటించబడిన) తీర్పు మరియు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పిటిషనర్-అప్పీలెంట్ ఒక అప్పీల్‌ను దాఖలు చేశారు.
ఈ అప్పీల్ దాఖలు చేయడంలో జరిగిన జాప్యాన్ని మన్నించమని కోరుతూ, పరిమితి చట్టం లోని సెక్షన్ 5తో కలిపి చదవాల్సిన సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 151 మరియు ఆర్డర్ 41 రూల్ 3-A కింద ఒక పిటిషన్‌ను కూడా దీనితో పాటు దాఖలు చేశారు.
మీరు, వ్యతిరేక పక్షం... ప్రతివాదులైన మీరు, 06 ఏప్రిల్, 2026వ తేదీన ఉ.10.00 గం.లకు ఈ కోర్టు ఎదుట స్వయంగా మరియు/లేదా మీరు నియమించిన న్యాయవాది/ప్లీడర్ ద్వారా హాజరు కావాలని, మరియు అప్పీలు దాఖలు చేయడంలో జరిగిన ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు అనుమతించకూడదో కారణాలు చూపుతూ, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించాలని ఇందుమూలంగా ఆదేశించడమైనది.
పైన పేర్కొన్న రోజు మరియు సమయంలో మీ తరఫున మీరు గానీ/మీ ప్లీడర్/న్యాయవాది గానీ హాజరు కాకుండా, ఏవైనా ఉంటే మీ వ్రాతపూర్వక అభ్యంతరాన్ని సమర్పించని పక్షంలో, ఈ విషయం ఏకపక్షంగా విచారించబడి, మీ గైర్హాజరీలోనే నిర్ణయించబడుతుందని గమనించగలరు.
నా స్వహస్త మరియు కోర్టు ముద్రతో, ఈ 17వ మార్చి, 2026 తేదీన ఇవ్వబడినది.
న్యాయమూర్తి, వాణిజ్య అప్పీలేట్ కోర్టు-కమ్-జిల్లా న్యాయమూర్తి, చిరాంగ్
ఆదేశానుసారం
ప్రధాన పరిపాలనా అధికారి
జిల్లా & సెషన్స్ జడ్జి కార్యాలయం
చిరాంగ్, కాజల్‌గావ్

31-3Pg6exHMNWJQE.qxd:31-3Pg6exHMNWJQE.qxd 1/1/02 5:50 AM Page 1



# ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం

- శాఖల మధ్య సమన్వయం ఉండాలి... గ్యాస్ సరఫరా పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్
- సారిక వద్ద పది ఎకరాల్లో జిల్లా జైలు నిర్మాణం : జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత
- అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం: రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, మార్చి 30 ప్రభాతవార్త : ప్రభుత్వ శాఖల మధ్య పూర్తిస్థాయిలో సమన్వయం ఉన్నప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. మంత్రి అనిత అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, పారిశుధ్యం, అగ్నిప్రమాదాల నివారణ, ఉద్యాన సాగు, గ్యాస్ సరఫరా, సాగునీరు తదితర కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సంపద సృష్టి కూడా ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. గృహవసర సిలెండర్ల సరఫరాలో ఎటువంటి సమస్య లేదని, ఎప్పటిలాగే సరఫరా జరుగుతుందని చెప్పారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా ఎక్కువ మంది ఒకేసారి బుకింగ్ చేపడుతున్నారని అన్నారు. గ్యాస్ సరఫరాపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే సెల్ నెం.80744 00947 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటయ్యిందని తెలిపారు. జిల్లా జైలు నిర్మాణానికి సారిక వద్ద పదెకరాల వరకు స్థలాన్ని గుర్తించడం జరిగిందని, దీని ఇప్పటికే సుమారు రూ.14 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో డిఆర్‌సి వివరాలను మంత్రి తెలియజేశారు. జిల్లాకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.3000 కోట్లు నిధులు మంజూరయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొనేందుకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. త్వరలో నెల్లిమర్ల పిహెచ్‌సిని ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు సుమారు రూ.118 కోట్లతో భూసేకరణకు ప్రతిపాదించామన్నారు. రైతుల అంగీకారం లేకుండా భూసేకరణ చేపట్టేది లేదని స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశంలో మాట్లాడుతూ, అర్హత ఉన్నవారందరికీ ఇళ్లు కేటాయించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. దీనికోసం లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే ఎంతమందికి లేఅవుట్లలో ఉన్న మౌలిక సదుపాయాలు, సమస్యలు, ఎంతమందికి ఇళ్లు ఇచ్చారు, స్థలాలు లేకుండా పట్టాలు మాత్రమే కలిగినవారు ఎంత మంది తదితర సమగ్ర వివరాలతో నివేదిక అందజేయాలని గృహనిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి సంబంధించి పరిహారం చెల్లింపు సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ శాఖాపరమైన అంశాలను మంత్రులకు వివరించారు.

## కెజిబివిలో మౌలిక సదుపాయాల కల్పనలో

# ఎపి ప్రభుత్వ పనితీరు భేష్



- 528 కస్తూర్బా విద్యాలయాలలో 1.16 లక్షల మంది విద్యార్థినులకు ప్రవేశ అవకాశం
- లోక్‌సభలో ఎంపి కేశినేని అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం

విజయవాడ, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 528 కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 587 విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 528 పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఆయా విద్యాలయాల ద్వారా 1.16 లక్షల మంది విద్యార్థినిలకు ప్రవేశం కలగనుందని మంత్రి చెప్పారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో కస్తూర్బా పాఠశాలల మంజూరు, మంజూరైన విద్యాలయాల్లో ఎన్ని అందుబాటులోకి వచ్చాయి? విద్యార్థినిలకు ప్రవేశాలు, తదితర వివరాలు కోరుతూ అడిగిన ప్రశ్నకు మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి) పనితీరుపై ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల కోసం కేంద్రం భారీగా నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. 2021-22లో రూ.329.80 కోట్లు కేటాయించగా, 2023-24లో రికార్డు స్థాయిలో రూ.749.97 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.464.10 కోట్ల (46,410.07 లక్షలు) నిధులను ఆమోదించినట్లు వివరించారు. ఈ నిధులను సమగ్ర శిక్ష పథకం కింద విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ విద్యాలయాల్లో మొత్తం 1,16,160 మంది విద్యార్థినులకు ప్రవేశం కల్పించే సామర్థ్యం ఉందని మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గరిష్టంగా 51 పాఠశాలలు మంజూరు కాగా 48 అందుబాటులో ఉన్నాయన్నారు. నంద్యాల జిల్లాలో 47 మంజూరు కాగా 46 పనిచేస్తున్నాయని, విజయనగరం జిల్లాలో 46 మంజూరు అయితే 43 పనిచేస్తున్నట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 46 మంజూరు కాగా 43 పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో మంజూరైన 42 పాఠశాలలు అన్నీ ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి తెలిపారు.

బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వపరంగా మంత్రి జయంత్ చౌదరి అభినందించారు. విద్యాలయాల్లో విద్యుదీకరణ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, అదనపు తరగతి గదులు, ఐసిటి ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఎపిలోని అన్ని కస్తూర్బా విద్యాలయాలు శాశ్వత భవనాల్లోనే నడుస్తున్నాయని, ఇది విద్యార్థినుల భద్రతకు భరోసానిచ్చే అంశం అన్నారు. దశలవారీగా 68 తరగతుల స్థాయి నుంచి 12వ తరగతి వరకు (ఇంటర్మీడియట్) కస్తూర్బా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (పిహెచ్‌సి) కోసం అన్ని పాఠశాలల్లో ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం వంటి సౌకర్యాలు కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. కెజిబివిలలో సౌకర్యాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యాన్యువల్ వర్క్ ప్లాన్ ఆధారంగా ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పిఎబి) నిధులను కేటాయిస్తుందని, క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల ద్వారా విద్యార్థిఉపాధ్యాయ నిష్పత్తిని కాపాడుతున్నట్లు వివరంచారు.



## గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో ధ్వజస్తంభం

ఏర్పేడు, మార్చి 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభం ప్రతిష్ట జరిగింది. ఈ ధ్వజస్తంభం దాతలుగా ఎమ్మెల్సీ బీద రవీంద్రజ్యోతి కాగా ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గం శైవాలయాలకు నిలయంగా ఉందని అందులో శ్రీకాళహస్తితో పాటు గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయం, బొక్కసం పాళెంలోని మరో శైవాలయం, బత్తినయ్య కోనలాంటి ప్రసిద్ది చెందిన ఆలయాలు ఉన్నాయన్నారు. గుడిమల్లం ఆలయం ప్రాశస్త్యంను ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చామన్నారు. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చేసి అభివృద్ధి పరచాలనే దిశగా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.



## నవనీత కృష్ణుడిగా అలరించిన ఒంటిమిట్ట రామయ్య

ఒంటిమిట్ట, మార్చి 30 ప్రభాతవార్త: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం స్వామివారు నవనీత కృష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తూ మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా సాగింది. మార్గమంతా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం బాలకృష్ణుడు వెన్నదొంగగా ప్రసిద్ధి. యశోదమ్మ ఇంట్లోనే కాక రేపల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి వెన్నను ఆరగించేవాడని కథలు చెబుతాయి. ఈ బాలకృష్ణుడి లీలలను స్మరింపజేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల భద్రతకు

# అధిక ప్రాధాన్యం

- హోంమంత్రి అనిత స్పష్టీకరణ
- విజయనగరం సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- ఖైదీలతో ముఖాముఖీ, సదుపాయాలపై వాకబు
- పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల పరిశీలన



విజయనగరం, మార్చి 30 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా హోం మంత్రి అనిత స్థానిక సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో రికార్డులను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలను మంత్రి అనిత స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయనగరం రూరల్ పోలీసు స్టేషన్‌ను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను, స్టేషనులోని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్టేషనులో సిబ్బంది వివరాలను, స్టేషనులో జరుగుతున్న క్రైమ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో శక్తి టీంలు ప్రతి స్కూలు, కాలేజీలను సందర్శించి మహిళల, పిల్లల భద్రత, శక్తి యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మహిళలు, పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్ పరిసరాలలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి జిల్లా కేంద్రంలో ఒక ప్రదేశంను గుర్తించి అక్కడకు తరలించాలని, తద్వారా పోలీసు స్టేషనులో ఖాళి స్థలం ఉంటుందని, దానిని వేరే అవసరాలకు వినియోగించుకోవచ్చునని పోలీసు అధికారులకు సూచించారు. పోలీసు స్టేషనులో జరుగుతున్న క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉండే రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులకు కొన్ని సూచనలు చేసారు. అనంతరం సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, 1వ పట్టణ సిఐ చౌదరి, ఎస్ఐ అశోక్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ఫస్ట్

- ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



తిరుపతి, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ తిరుపతి కార్పొరేట్ సంస్థ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీసులో సోమవారం ఉదయం డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరులో చోటుచేసుకుంటున్న జాప్యాన్ని సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రైతులకు ఫోన్ చేసి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సర్వీసుల మంజూరులో నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా సెక్షన్ల వారీగా వ్యవసాయ విద్యుత్ సర్వీసు దరఖాస్తుల సీనియారిటీ లిస్టును నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా ఇంటి స్థలాలు, పొలాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాల ఏర్పాటు సందర్భంలో భూ యజమానులకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. కాగా సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎపి ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 56 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912, 1800 425 155333కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, కె.ఆదిశేషయ్య, యం.మురళీ కుమార్, యం.కృష్ణారెడ్డి, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు సురేంద్రరావు, విజయన్, చక్రపాణి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, పిఆర్‌ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో 25 కాంట్రాక్ట్ క్యారేజీ

# బస్సులపై కేసులు నమోదు

### రెండు బస్సులు స్వాధీనం: ఆర్టీఓ మురళీమోహన్



తిరుపతి (రవాణ), మార్చి 30 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల ట్రావెల్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఇటీవల కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఈ సమావేశంలో సూచించారు. వాహనాల సాంకేతిక పరిస్థితి, డ్రైవర్ల నైపుణ్యం, భద్రతా ప్రమాణాల పాటింపు విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ట్రావెల్స్ యాజమాన్యాలకు పలు ముఖ్య సూచనలు చేశారు. తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ వాహనాలు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సక్రమంగా పనిచేసే స్థితిలో ఎల్లప్పుడూ ఉండేలా చూడాలని సూచించారు. సీనియర్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి వనం వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, స్లీపర్ బస్సుల్లో బెర్త్ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు బస్సులో ఏ ప్రాంతాల్లో ఉన్నాయో ప్రయాణికులకు ప్రయాణం ప్రారంభానికి ముందు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఎంవిఐలు చంద్రశేఖర్, అతికా నాజ్, స్వర్ణలత, పరిపాలన అధికారులు విజయ్ కుమార్, విజయ ప్రశాంతి, యువకిశోర్ ట్రావెల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో మోటార్ వాహన నియమ నిబంధనలను ఉల్లంఘించిన 25 వాహనాలపై కేసులు నమోదు చేసి, సుమారు రూ.5 లక్షల అపరాధ రుసుము వసూలు చేశారు.

## నందిపాడులో ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య



దుత్తలూరు (నెల్లూరు), మార్చి 30 ప్రభాతవార్త: ఫ్యానుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన సోమవారం మండలంలోని నందిపాడు ఎస్‌సి కాలనీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నందిపాడు ఎస్‌సి కాలనీకి చెందిన ఒక్కా ప్రసాద్ (32) తన బావమరిది కోసిన పోగు మధు పెళ్ళి శుభకార్యానికి వైఎస్‌ఆర్ జిల్లా కాజీపేటకు ఆదివారం వెళ్ళి తిరిగి అర్ధరాత్రికి కాలనీకి చేరాడు. ముందు తన ఇంటికి వెళ్లి అనంతరం సోమవారం తెల్లవారుజామున తన భార్య అదే కాలనీలో పుట్టింట్లో ఉండడంతో అక్కడికి వెళ్ళాడు. కాసేపటికి ఏమైందో ఏమో కానీ తలుపులు వేసుకొని లోపల గడియ పెట్టుకొని ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఎంతసేపు తలుపులు తట్టిన తీయక పోవడంతో అనుమానపం వచ్చి ఇంటి వెంటి లేటర్ నుండి తొంగి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. వెంటనే తలుపులు బద్దలు కొట్టి ప్రసాద్‌ను కిందికి దించారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ ఆదిలక్ష్మీ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ కలహాలతోనే ప్రసాద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రసాద్ మృతితో కాలనీలో విషాద చాయలు అలముకున్నాయి. కాగా మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పి4తో పేదరిక నిర్మూలన

- స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం
- ఆత్మకూరులో మంత్రి 'ఆనం' సమీక్ష



ఆత్మకూరు, (నెల్లూరు), మార్చి 30, ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో పి4 కార్యక్రమం, నియోజకవర్గ ప్రగతిపై రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం ఆయా శాఖల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పేదరిక నిర్మూలన దిశగా గత ఏడాది పి4 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రజలకు, పారిశ్రామిక వేత్తలు, ఎన్‌ఆర్‌ఐల సహకారంతో రాష్ట్రంలో పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమం కొనసాగుతుందని, పి4 కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయం పెంచాలని, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు తక్షణ ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక వెనుకబాటు ఉండకూడదని అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా పి4 అమలు చేస్తున్నామన్నారు. ప్రతి శాఖ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి సమయపాలనతో పనిచేయాలన్నారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పి4 ద్వారా గ్రామ, పట్టణ స్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పి4ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పి4 ద్వారా పనుల ప్రణాళిక, అమలు, ఫలితాలపై ముందస్తు సమీక్ష అవసరమన్నారు. పనుల ప్రారంభానికి ముందే స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ సిద్ధం చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళిక కీలకమన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులదేనని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కొడవలూరులో జంట హత్యలు

- ప్రేమ వ్యవహారమే కారణమా..?
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

కొడవలూరు (నెల్లూరు), మార్చి 30 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం పరిధిలో సోమవారం తెల్లవారుజామున జరిగిన జంట హత్యలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. గండవరం - పెద్దపుత్తేడు గ్రామాల మధ్య రహదారిపై ఇద్దరు యువకులు దారుణంగా హత్య చేయబడి కనిపించడం ఆందోళనకు గురిచేసింది. ప్రయాణికులు మృతదేహాలను గమనించి వెంటనే కొడవలూరు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ దుర్గాప్రసాద్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుల గుర్తింపు:పోలీసుల వివరాల ప్రకారం, మృతులు దగదర్తి మండలం పెద్దపుత్తేడు గ్రామానికి చెందిన వెంకటేష్ (29), సంఘం మండలం వెంగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బాల వెంకయ్య (28)గా గుర్తించారు. ఇద్దరిపై ఇనుప రాడ్లు లేదా పదునైన ఆయుధాలతో దాడి చేసినట్లు గాయాల ఆధారంగా తెలుస్తోంది.

ఈ జంట హత్యల వెనుక అక్రమ సంబంధాలు లేదా పాత కక్షలు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు వెంకటేష్‌కు వివాహితతో సంబంధం ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇదే ఈ ఘటనకు దారితీసి ఉండొచ్చని భావిస్తున్నారు.

దర్యాప్తు షురూ: ఘటనాస్థలానికి క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలు సేకరించింది. నెల్లూరు ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, ఏఎస్పీ సౌజన్య, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, హత్యలకు గల అసలు కారణాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిజాలు వెలుగులోకి తీసుకువస్తాం" అని తెలిపారు. మృతులు గడ్డి మిషన్ ట్రాక్టర్‌కు డీజిల్ నింపేందుకు గండవరం సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి డీజిల్ కొనుగోలు చేసి తిరిగి ప్రయాణించే క్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## తిరుపతిలో డ్రైవర్‌ను హత్య చేసిన క్లీనర్



తిరుపతి, మార్చి 30 ప్రభాతవార్త: తిరుపతిలో ఓ ప్రైవేట్ బస్సు డ్రైవర్ హత్యకు గురయ్యారు. బస్సు క్లీనర్ ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి చింతల చేను ప్రాంతంలో ప్రైవేటు బస్సులు ఆపి ఉంచుతారు. ఆ ప్రాంతంలో ప్రైవేటు బస్సుల సముదాయాల వద్ద ఈ ఘటన జరగడం సంచలనంగా మారింది. మంజునాథ ట్రావెల్స్ చెందిన బస్సు డ్రైవర్ సేలంకు చెందిన సెల్వరాజ్ అనే గోపిగా గుర్తించారు. తాడిపత్రికి చెందిన క్లీనర్ రాజా ఈ హత్య చేసి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.



# నర్సీపట్నంలో గ్యాస్ కొరత లేదు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం-ప్రభాతవార్త

నర్సీపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ సందర్భంగా ప్రజలకు గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, వంట గ్యాస్ కోసం ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. పండుగకు సుమారు లక్ష మంది వరకు వస్తారు కాబట్టి, ప్రతి ఇంటికి బంధువుల రాకతో గ్యాస్ అవసరం పెరుగుతుందని గుర్తించి అధికారులతో మాట్లాడి ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు సుమారు 4,500 గ్యాస్ సిలిండర్లను నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోకి తెప్పించామని, మరో 2,000 సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చాయని ఆయన వివరించారు. ఇంకా అవసరమైన మరో 2,000 సిలిండర్ల లోడ్ కూడా రాత్రికి చేరుకుంటుందని భరోసా ఇచ్చారు. నర్సీపట్నం పట్టణ ప్రజలకు గ్యాస్ విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదని, ఆన్లైన్లో బుక్ చేసుకుని స్థానిక ఎమ్మార్వోను సంప్రదిస్తే వెంటనే సిలిండర్ అందేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు. గ్యాస్ సమస్య ఉంటే నేరుగా ఎమ్మార్వోను కలిసి పరిష్కరించుకోవచ్చని, ఎవరూ ఆందోళన పడకుండా రెండు రోజుల పాటు ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు.

# నిరుద్యోగ భృతితో చదువుకుని ఐ.ఆర్.ఎస్.కు ఎంపిక

## 20 ఏళ్ల నాటి ఘటన గుర్తు చేసుకున్న గంటా




# పేదల సొంతింటి కల సాకారం చేసిన కూటమి

## టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేత -చంద్రబాబు సంకల్పం ఫలించింది... టిడ్కో ఇళ్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మార్చి 30, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం పేదల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గం పరిధిలో తలారువానిపాలెంలో టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. విశాఖ పట్నం ఇంచార్జ్ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా గాజువాకలో 1393 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసిందన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. గతేడాది తొలి విడతలో 3 లక్షల ఇళ్లను పంపిణీ చేయగా, ఇప్పుడు రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తంగా గత 21 నెలల కాలంలోనే 5.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు 8వ పేజీలో



# సొంతింటి కలకు ప్రభుత్వ భరోసా



## టిడ్కో ఇళ్లను ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

పేదవాడి సొంతింటి కల తీర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కొమ్మాదిలో రూ.30.55 కోట్లతో నిర్మించిన 336 ఇళ్ల టిడ్కో ప్రాజెక్టుకు సోమవారం ప్రారంభోత్సవం చేశారు. మొదటి విడతలో 144 మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ 2018లో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టామని.. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలి ఉన్న పనులు పూర్తి చెయ్యకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అసంపూర్ణంగా ఉన్న పనులు పూర్తి చేసి ప్రాజెక్టు ప్రారంభించామని, కాలనీలో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో 5.5 లక్షల మందికి సొంతింటి కల నెరవేర్చామని తెలిపారు. మధురవాడ జోన్‌లో రూ.100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని.. అయిదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేదని పేర్కొన్నారు. ధనిక రాష్ట్రాల్లో ఎక్కడా ఇవ్వనంతగా 8వ పేజీలో

# భక్తులకు ఇబ్బందుల్లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు




# పార్టీ విధేయతకు దక్కిన గౌరవం..



విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

40 సంవత్సరాలకు పైగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన బొలిశెట్టి శ్రీనివాసరావు సేవలకు గుర్తింపుగా ఉత్తమ కార్యకర్తగా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా అరుదైన సత్కారం అందుకున్నారు. వివరాల్లోకి వెళితే.. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు 8వ పేజీలో

# నాడు మాటిచ్చారు.. నేడు నిలబెట్టుకున్నారు..

## రూ.6 కోట్లతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -పూర్తి వసతులతో 200 స్టాల్స్ ఏర్పాటుకు సన్నాహాలు




# డాక్టర్ సంజయ్ ముచర్లకు ఘన సత్కారం



విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త

రోటరీ డిస్ట్రిక్ట్ 3020 పరిధిలోని విశాఖపట్నం రోటరీ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినీ డిజిగ్నేట్‌గా ఎంపికైన డా.సంజయ్ ముచ్చర్లని ఘనంగా సన్మానించారు. హోటల్ దసపల్లా త్రివేణి హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నగరంలోని రోటేరియన్లు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, డిస్ట్రిక్ట్ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం, విశాఖపట్నం సౌత్, విజాగ్ హిల్ వ్యూ, విశాఖ పెర్ల్ సిటీ, విశాఖ పోర్ట్ సిటీ, విశాఖ వ్యాలీ, విజాగ్ కపుల్స్, విజాగ్ మెట్రో, విశాఖ సెంటెనియల్, విజాగ్ డైమండ్స్, గ్రేటర్ విశాఖ, విజాగ్ సురభి ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా క్లబ్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, డాక్టర్ సంజయ్ ముచర్ల సేవా కార్యక్రమాలు, నాయకత్వాన్ని ప్రశంసించారు. సత్కారం అనంతరం సంజయ్ ముచర్ల మాట్లాడుతూ, ఈ బాధ్యతను హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. తన పదవీకాలంలో డిస్ట్రిక్ట్‌లోని అన్ని క్లబ్‌లను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని, అలాగే విశాఖపట్నంలోని క్లబ్‌లు కలిసికట్టుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# తక్షణమే ఫుడ్ కోర్ట్‌ను తెరిపించాలి

## ఆరో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులను జీవీఎంసీ, ప్రభుత్వ అధికారులు ఆదుకొని, వెంటనే తెరిపించాలని సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష సోమవారానికి ఆరో రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్‌ను 8వ పేజీలో




# ప్రేమ పేరుతో పాశవికం

సమాజాన్ని కుదిపేస్తున్న నేరాల శృంఖలలో మరో భయానక ఘటన విశాఖ నగరాన్ని వణికించింది. ఒకప్పుడు కుటుంబ విభేదాలు, అనుమానాలు, వ్యక్తిగత తగాదాలు ఇంటి గడప దాటకుండా ముగిసేవి. ఇప్పుడు అదే విభేదాలు క్షణికావేశంతో ప్రాణాంతక దిశగా మళ్లుతున్నాయి. ఇటీవల దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్న క్రూర హత్యల తరహాలోనే విశాఖపట్నం గాజువాకలో తాజాగా విశాఖ నగరంలోని గాజువాకలో చోటుచేసుకున్న తాజా ఘటన అదే భయానక దిశను మరోసారి చూపించింది. నేవీలో పనిచేస్తున్న వ్యక్తి తన ప్రియురాలిని ఇంటికి పిలిచి హత్య చేయడమే కాకుండా, మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో దాచడం నగరాన్ని షాక్‌కు గురిచేసింది. సంబంధాల విలువ తగ్గిపోవడం, కోప నియంత్రణ లేకపోవడం, నైతిక బలహీనతలు కలిసి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేసింది.

## ముందస్తు పథకంతో ప్రియురాలి హత్య -గాజువాకలో నేవీ ఉద్యోగి దారుణం -మృతదేహాన్ని ముక్కలు చేసి ఫ్రిజ్, సూట్‌కేసులో దాచిన వైనం -హత్యకు ముందే కత్తి ఆర్డర్.. తర్వాత అమానుషం -తల వేరేచోట పడేయడంతో కలకలం -పోలీసుల అదుపులో నిందితుడు

# ఏసి కంప్రెసర్ పేలి విశ్రాంత నీటి పారుదల శాఖ ఉద్యోగి దుర్మరణం

అనకాపల్లి, మార్చి30, ప్రభాతవార్త



ఏసి కంప్రెసర్ పేలి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి రేబాక రామారావు (71) దుర్మరణం చెందారు. పట్టణంలోని లక్ష్మీదేవి పేటలో సోమవారం తెల్లవారు ఈ హృదయ విదారక సంఘటన జరిగింది. స్తానికుల కదనం ప్రకారం ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నీటిపారుదల శాఖ విశ్రాంత ఉద్యోగి రామారావు గదిలో నిద్రిస్తున్న సమయంలో తెల్లవారు సంబందించి గదిలో మంటలు వ్యాపించాయి. దీంతో పక్కగదిలో నిద్రిస్తున్న ఇతర కుటుంబ సభ్యులు ప్రాణభయంతో పరుగులు తీశారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పగా కుటుంబ సభ్యులు హుటాహుటిన స్తానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలింగా అప్పటికే మృతి చెందారు. టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. సంటనకు దారి తీసిన కారణాలపై 8వ పేజీలో

## విశాఖ క్రైమ్ డీసీపీగా చౌదరి పాపారావు

**- పోలీసు శాఖలో పదోన్నతులతో పోస్టింగ్ ఉత్తర్వులు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో పదోన్నతుల భాగంగా పలువురు అదనపు ఎస్పీలకు నాన్ క్యాడర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో పోస్టింగ్‌లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా చౌదరి పాపారావును నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి కల్పించి విశాఖ సిటీ క్రైమ్ డీసీపీగా నియమించారు. ప్రస్తుతం అదనపు ఎస్పీగా వెయిటింగ్‌లో ఉన్న చౌదరి పాపారావుకు ఈ పదోన్నతి లభించింది. ఎస్పైగా 1989 బ్యాచ్‌కు చెందిన ఆయనకు పోలీసు శాఖలో విస్తృత అనుభవం ఉంది. విశాఖ నగర పోలీసు కమిషనరేట్‌లో క్రైమ్ విభాగ బాధ్యతలు ఆయన చేపట్టనున్నారు. ఇప్పటి వరకు విశాఖ సిటీ క్రైమ్ డీసీపీగా లతా మాధురి కొనసాగారు. ఆమె స్థానంలో చౌదరి పాపారావు నియామకం చోటుచేసుకుంది. ఇటీవల నగరంలో నేరాల దర్యాప్తు, కీలక కేసుల పర్యవేక్షణకు క్రైమ్ విభాగానికి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. అదే ఉత్తర్వుల్లో ఇతర అధికారులకు కూడా పదోన్నతులు, పోస్టింగ్‌లు కల్పించారు. టి. కనకరాజును సీఐడీ ఎస్పీగా, చి. లక్ష్మీపతిని ఆక్టోపస్ ఎస్పీగా, ఎన్. సూర్యచంద్రరావును విజయవాడ ఎన్‌టీఆర్ పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా నియమించారు. బి. విమలకుమారిని ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా, ఎం. దేవప్రసాద్‌ను సీఐడీ ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. పదోన్నతి పొందిన అధికారులు పదిహేను రోజుల్లోగా కొత్త బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## ఎంజీఎం పార్క్ సమీపంలో యువతి మృతదేహం కలకలం

**- సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన మృతదేహం**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ బీచ్‌రోడ్డులో సోమవారం ఉదయం యువతి మృతదేహం కనిపించడం కలకలం రేపింది. ఎంజీఎం పార్క్ సమీపంలోని సముద్ర తీరానికి మృతదేహం కొట్టుకొచ్చినట్లు స్థానికులు గుర్తించి వెంటనే 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు .సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో మృతురాలు పెదగంట్యాడ హెచ్‌బీ కాలనీకి చెందిన వంగిపురం వైష్ణవిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.త్రీటౌన్ సీఐ పైడయ్య నేతృత్వంలో ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువతి సముద్రంలో పడిపోవడం, ప్రమాదవశాత్తు మృతి చెందడం లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అన్న కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు. మృతికి గల ఖచ్చిత కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశముందని పోలీసులు తెలిపారు.

## మద్ది శ్రీధర్మశాస్త అయ్యప్ప పీఠంలో ఏప్రిల్ 1న అయ్యప్ప జయంతి వేడుకలు

**పద్మనాభం, మార్చి 30,ప్రభాతవార్త :**




మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ సమీపంలో ఉన్న శ్రీధర్మ శాస్త అయ్యప్ప సేవా పీఠంలో ఏప్రిల్ ఒకటివ తేదీన అర్చకులు, గరు స్వామి సామవేదం బదిరకావాసు ఆధ్వర్యంలో అయ్యప్ప జయంతి మహోత్సవం జరగనున్నట్లు ఎంపీపీ కె.రాంబాబు చెప్పారు. ఈ సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు చేయనున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు

**గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ విఫల విధానాల వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ కుప్పకూలుతోందని గాజువాక జీవీఎంసీ 68వ వార్డ్ మాజీ కార్పొరేటర్, వైకాపా నాయకురాలు గుడివాడ అనూష విమర్శించారు. సోమవారం ఆమె గాజువాకలో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అత్యున్నత ప్రమాణాలతో వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు, నేడు కూటమి నిర్లక్ష్యం వల్ల ప్రాభవం కోల్పోతున్నాయని మండిపడ్డారు. నాడు జగన్ హయాంలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ వసతుల వల్ల సీట్లు దొరకని పరిస్థితి ఉండగా, నేడు ఉపాధ్యాయులు ఇళ్ల వద్దకు వెళ్లి పిల్లలను చేర్పించమని అభ్యర్థించే దుస్థితి వచ్చిందన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పడిపోవడం, ట్యాబ్‌ల పంపిణీ నిలిపివేయడం వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే విద్యావ్యవస్థను పునరుద్ధరించకపోతే పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

## మెప్పించిన చెరిగిపోని చిరునామా ఉత్తమ రచన, ప్రదర్శనతో పాటు మూడు విభాగాల్లో పురస్కారాలు

**(విశాఖపట్నం ప్రభాతవార్త)**



రేపల్లిలో రాఘవ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన నాటికల పోటీల్లో "చెరిగిపోని చిరునామా" నాటిక ప్రేక్షకులను, న్యాయనిర్ణేతలను భావోద్వేగానికి గురిచేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించింది. మధ్యతరగతి కుటుంబ జీవన వాస్తవాలను హృదయాన్ని తాకే విధంగా ఆవిష్కరించిన ఈ నాటికకు ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఉత్తమ నటి, ఉత్తమ రచన విభాగాల్లో బహుమతులు లభించాయి. నాటికలో కుటుంబ బంధాలు, వాయిదా పడిన చిన్న కోరికలు, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆవేదన, పిల్లల నిర్లక్ష్యం వంటి అంశాలను సహజంగా ప్రతిబింబించారు.కథా పరంగా సావిత్రమ్మ అనే మధ్యతరగతి గృహిణి జీవితాంతం ఒక చిన్న కోరిక ఇంట్లో ఏసీ కొనించాలని ఆశపడుతుంటుంది. అయితే కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా భర్త సుబ్బారావు ఆ కోరికను వాయిదా వేస్తూ ఉంటాడు. ఆ తర్వాత ఆమె క్యాన్సర్ బారిన పడటం, చికిత్స వల్ల శరీరం వేడిని తట్టుకోలేని స్థితికి చేరడం, అప్పులు చేసి వైద్యం చేయించాల్సిన పరిస్థితి కుటుంబ విషాదాన్ని మరింతగా ముద్రిస్తుంది.ఆర్థికంగా బలంగా ఉన్న కొడుకు తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, కనీసం వారిని చూడటానికి కూడా రాకపోవడం నాటికలో ప్రధాన భావోద్వేగ ఘట్టంగా నిలుస్తుంది. చివరికి భార్య మరణించిన తర్వాత ఆమె కోరికను తీరుస్తున్నట్టుగా ఫ్రీజర్ బాక్స్‌లో రెండు రోజులు ఉంచడం, భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త ఆత్మహత్య చేసుకోవడం ప్రేక్షకులను కదిలించింది.తల్లిదండ్రుల ప్రేమ చెరిగిపోని చిరునామా అని, వారు బ్రతికి ఉన్నప్పుడే సేవ చేయాలని ఈ నాటిక బలంగా తెలియజేసింది. భార్యాభర్తల అనుబంధం, తల్లిదండ్రుల ఉనికి, కుటుంబ విలువలపై ఆలోచింపజేసేలా కథనం సాగింది.ఈ నాటికకు ఉత్తమ రచన బహుమతి పి టి. మాధవ్ కు లభించింది. సామాజిక అంశాన్ని హృదయానికి హత్తుకునేలా రచించిన తీరు న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. ప్రదర్శనలో నటీనటుల భావ వ్యక్తీకరణ, సంభాషణలు, వేదిక విన్యాసం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి .

## మంత్రి బాలవీరాంజనేయ స్వామికి ఘన సత్కారం

**గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త**



విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామిని సోమవారం బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. గాజువాక నియోజకవర్గం తలారువానిపాలెంలో టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్‌ఆర్), వడ్లపూడి మండల అధ్యక్షుడు అశోక్ చేబ్రోలులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గాజువాక బీజేపీ తరపున మంత్రికి సాదర స్వాగతం పలికినట్లు ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

## కృష్ణాపురం నూతన కాలనీలో మంచినీటి బోరు ప్రారంభం

**పద్మనాభం, మార్చి 30, ప్రభాతవార్త**



మండలంలో కృష్ణాపురం నూతన కాలనీలో ఇటీవల మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అబ్రహం సొంత నిధులు సుమారు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి బోరును సోమవారం గ్రామ మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రీను, పాండ్రంగి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మహంతి శ్రీను ప్రారంభించారు. ఈ బోరులో రుచికరమైన స్వచ్ఛమైన మంచినీరు పడిందని, ఈ బోరు సుమారు వంద కుటుంబాలకు ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే పలువురు కాలనీ మహిళలకి అబ్రహం చీరలు అందజేసారు.

## బీసీల రక్షణకు చట్టం చేయాలి: బి.సి.వై.పి

**గాజువాక,ప్రభాతవార్త**



బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని భారత చైతన్య యువజన పార్టీ (బి.సి.వై.పి) డిమాండ్ చేసింది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు గత మూడు రోజులుగా జిల్లాలో సాగిన ఇంటింటికీ బీసీ చైతన్యం కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విశాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నేతలు అల్లూ రమణారావు యాదవ్, అనుపమ యాదవ్ మాట్లాడారు. సమగ్ర కుల గణన చేపట్టాలని, చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అమరావతిలో కుల భవనాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలని, బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ట కోటేశ్వరరావు, పళ్ళ వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ పీజీఆర్ఎస్‌లో 127 వినతులు

**: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్ ) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 127 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 127 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 15, ఈస్ట్ జోన్ కు 21, వెస్ట్ జోన్ కు 11, నార్త్ జోనుకు 25, సౌత్ జోన్ కు 15, పెందుర్తి జోన్ కు 05, అగనంపూడి జోన్ కు 02, గాజువాక జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 07, రెవెన్యూ విభాగమునకు 20, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 66, ఇంజినీరింగు విభాగమునకు 21, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 02 కలిపి మొత్తంగా 127 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, ఆర్.ఎఫ్.ఒ కృపావరం, పర్యవేక్షక ఇంజనీర్లు, డీసీపీ లు, ఏసీపీ లు, యు సి డి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనపై యువత దృష్టి పెట్టాలి

**గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త**




విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, సామాజికాభివృద్ధికి తోడ్పడాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి పిలుపునిచ్చారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన ఖిసీనియర్ విద్యార్థినుల అభినందనఖి సభలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థినులు తమ ప్రతిభతో కళాశాలకు గర్వకారణంగా నిలవాలన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. విలువలతో కూడిన జీవనం సాగించాలని హితవు పలికారు. అనంతరం ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, క్రీడలు, విద్యలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిస్టర్స్ పాల్గొన్నారు.

## షాపింగ్ మధ్యలో షాక్. !

**- ఇనార్బిట్‌లో సీలింగ్ కూలి కలకలం**

**- సీలింగ్ కూలడంతో భయంతో షాపర్ల పరుగులు**

**- స్వల్ప ప్రమాదంతో తప్పిన పెను ముప్పు - భద్రతపై ప్రశ్నలు లేవనెత్తిన ఘటన..!**

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**







విశాఖ నగరంలో ఇటీవల ప్రారంభమైన ఇనార్బిట్ మాల్ లో సోమవారం స్వల్ప ప్రమాదం చోటుచేసుకుని కొంతసేపు కలకలం రేపింది. షాపింగ్ కోసం మాల్‌కు వచ్చిన వినియోగదారులు మొదటి అంతస్తులో సంచరిస్తుండగా, పైభాగంలోని సీలింగ్‌కు అమర్చిన ప్లైవుడ్‌తో పాటు ఇతర నిర్మాణ సామాగ్రి ఒక్కసారిగా కూలి కిందపడింది. దీంతో అక్కడ ఉన్న వారు ఒక్కసారిగా భయాందోళనకు గురై ప్రాణభయంతో పరుగులు తీశారు . షాపర్ల కథనం ప్రకారం, మొదటి అంతస్తు స్లాబ్ భాగం నుంచి ప్లైవుడ్ ముక్కలు, ఇతర సీలింగ్ మెటీరియల్ గ్రౌండ్ ఫ్లోర్ వరకు పడిపోవడంతో కొద్ది క్షణాలు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో షాపింగ్ చేస్తున్న కుటుంబాలు, చిన్నారులతో వచ్చిన వినియోగదారులు భయంతో బయటకు వెళ్లేందుకు తొందరపడ్డారు. అయితే అదృష్టవశాత్తూ ఎవరూ కూలిన భాగాల కింద చిక్కుకోకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఘటన జరిగిన వెంటనే మాల్ సిబ్బంది, భద్రతా సిబ్బంది అప్రమత్తమై ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. ప్రమాదం జరిగిన భాగాన్ని తాత్కాలికంగా మూసివేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో కొనుగోలుదారులు ఊపిరి పీల్చుకున్నారు.ఇదిలా ఉండగా, మాల్ నిర్మాణం పూర్తిస్థాయిలో ముగియకముందే వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించారనే ఆరోపణలు మరోసారి వినిపిస్తున్నాయి. పూర్తి భద్రతా ప్రమాణాలు, అనుమతులు లేకుండానే మాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ సంబంధిత పనులు కొనసాగుతూనే ఉండగా ప్రజలను అనుమతించడం ఎంతవరకు సమంజసం అన్న చర్చ మొదలైంది .ఘటన సమయంలో కొందరు వినియోగదారులు వీడియోలు తీసేందుకు ప్రయత్నించగా, భద్రతా సిబ్బంది వారిని అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నగరంలో భారీ స్థాయిలో ప్రారంభమైన వాణిజ్య సముదాయాల్లో భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులు మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు. స్వల్ప ప్రమాదమే అయినప్పటికీ, జనసంచారం ఎక్కువగా ఉండే సమయాల్లో ఇలాంటి ఘటనలు పెను ముప్పుకు దారితీయవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## అప్పుల బాధ తాళ లేక జడ్జి ఎదురుగా కిరాణా వ్యాపారి ఆత్మహత్యాయత్నం

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



అప్పుల బాధ తాళ లేక ఓ కిరాణా వ్యాపారి జిల్లా కోర్టులోని జడ్జి ఎదురుగా ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన కలకలం సృష్టిస్తుంది. వెంటనే కోర్టు సిబ్బంది గమనించి ఆ వ్యాపారిని కేజీహెచ్ కు తరలించడంతో ప్రాణపాయం తప్పింది. జగదాంబ జంక్షన్, ఎల్లమ్మ తోట సమీపంలో నివాసముంటున్న కే శ్రీనివాసరావు (42)కు భార్య, పిల్లలు ఉన్నారు. స్థానికంగా జయరాం కిరాణా జనరల్ స్టోర్ పేరుతో దుకాణాన్ని శ్రీనివాసరావు నడుపుతున్నాడు. వ్యాపారం సరిగా లేక ఇటీవల శ్రీనివాసరావు స్థానికంగా అప్పుల పాలయ్యాడు. దీంతో ఫైనాన్సర్ లు తీసుకున్న డబ్బులు చెల్లించాలని కిరాణా దుకాణం వద్దకు చేరుకొని వేధించడం ప్రారంభించారు. వేధింపులు తాళలేక సోమవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో జిల్లా కోర్టుకు చేరుకొని న్యాయమూర్తి ఎదురుగా తనకు న్యాయం చేయాలని, లేదంటే చావే గతి అని పురుగుల మందు సేవించి శ్రీనివాసరావు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న కోర్టు సిబ్బంది గమనించి వెంటనే అతనిని 108 అంబులెన్స్ ద్వారా కేజీహెచ్ కు తరలించారు. వైద్యులు అతనిని పరిశీలించి శ్రీనివాసరావు సేవించిన పురుగుల మందును ప్రస్తుతం అతని చేత కక్కిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు చెప్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేజీహెచ్ చేరుకొని ఆత్మహత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. సీఐ ఎర్రంనాయుడు నేతృతంలో రెండో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గంభీరం రిజర్వాయలో పడి ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

**ఆనందపురం, మార్చి30, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలోని గంభీరం రిజర్వాయర్ లో ఈతకు దిగి ఇంజినీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందాడు. ఆనందపురం సీఐ వాసునాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, కాగిత గ్రామానికి చెందిన మలినెడ్డి నితిన్ మధురవాడలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో ఉండి, తగరపువలసలోని అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఇదిలా ఉండగా నితిన్ తన స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇవ్వకుండా ఆటోలో గంభీరం డ్యామ్‌కు వెళ్లారు. అక్కడికి చేరుకుని వారిలో కొంతమంది ఈతకు దిగగా, నితిన్ సిమెంట్ గోడపై కూర్చుని ఉండగా అదుపు తప్పి నీటిలో పడిపోయాడు. అతన్ని రక్షించడానికి స్నేహితులు ప్రయత్నించి బయటకు తీశారు. కానీ అప్పటికే ముక్కు నుంచి రక్తం రావడంతో అంబులెన్స్‌కు సమాచారమివ్వడంతో పరిశీలించి సిబ్బంది నితిన్ మరణించినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని కేజీహెచ్ శవాగారానికి తరలించారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ పి.శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. .

## విశాఖ ఐటీ సెజ్‌లో అలరించిన సంగీత విభావరి

**- జాము రాతిరి జాబిలమ్మతో హోరెత్తిన**

**యువనగరంలో కొనసాగుతున్న హోస్ట్ అండ్ హైప్ వినూత్న కార్యక్రమాలు**

**విశాఖపట్నం, మార్చి 30 (ప్రభాతవార్త )**




విశాఖ ఐటీ కారిడార్‌లో సంగీత జల్లులు కురిశాయి. ఖిహోస్ట్ అండ్ హైప్‌ఖి ఆధ్వర్యంలో మధురవాడలోని ఐటి సెజ్ ఖివరుణ్ ఈట్స్‌ఖి వేదికగా నిర్వహించిన ఖిజాము రాతిరి జాబిలమ్మఖి సింగ్‌అలాంగ్ కార్యక్రమం అన్ని వయసుల వారిని అలరించింది. ఈ కార్యక్రమంలో సింగర్ తుషార తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. లైవ్ వోకల్స్ నడుమ పాత, కొత్త తెలుగు హిట్ గీతాలను ఆలపిస్తూ ప్రాంగణమంతా సంగీతమయంగా మారింది. కేవలం వినడమే కాకుండా, శ్రోతలు కూడా గాయకులుగా మారి తమలోని ప్రతిభను చాటుకోవడం ఈ వేడుక ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు లావణ్య,ప్రతినిధులు సుజిత్, అవనీష్ మీడియతో మాట్లాడారు .. యాంత్రిక జీవనం, వారమంతా పని ఒత్తిడిలో ఉండే ఐటీ ఉద్యోగులకు ఈ కార్యక్రమం మంచి ఉపశమనాన్ని ఇచ్చిందన్నారు. ప్రకృతి ఒడిలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ వేడుక విభిన్నమైన అనుభూతిని పంచిందని తెలిపారు. గతంలో ఉగాది వేడుకలను వినూత్నంగా నిర్వహించి సక్సెస్ అయ్యామని, భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి వినోదాత్మక కార్యక్రమాలతో తాము ముందుకు వస్తామని వారు పేర్కొన్నారు.హోస్ట్ అండ్ హైప్ అనేది ఒక్క ప్రత్యేక సమూహం గా రానున్న రోజుల్లో వినూత్న తరహా కార్యక్రమాలు నిర్వహించే దిశగా పయనిస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు తన్వి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సంజయ్ ముచర్లకు ఘన సత్కారం

**విశాఖపట్నం, మార్చి 28, ప్రభాతవార్త**



రోటరీ డిస్ట్రిక్ట్ 3020 పరిధిలోని విశాఖపట్నం రోటరీ క్లబ్‌లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినీ డిజిగ్నేట్‌గా ఎంపికైన రొటేరియన్ . డా . సంజయ్ ముచర్ల ను ఘనంగా సన్మానించారు.హోటల్ దసపల్లా లో జరిగిన ఈ కార్యక్రమానికి నగరంలోని రోటేరియన్లు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, డిస్ట్రిక్ట్ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం, విశాఖపట్నం సౌత్, విజాగ్ హిల్ వ్యూ, విశాఖ పెర్ల్ సిటీ, విశాఖ పోర్ట్ సిటీ, విశాఖ వ్యాలీ, విజాగ్ కపుల్స్, విజాగ్ మెట్రో, విశాఖ సెంటెనియల్, విజాగ్ డైమండ్స్, గ్రేటర్ విశాఖ, విజాగ్ సురభి.క్లబ్ లు ఈ కార్యక్రమానికి హోస్ట్ గా వ్యవహరించాయి.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, డాక్టర్ సంజయ్ ముచర్ల సేవా కార్యక్రమాలు, నాయకత్వాన్ని ప్రశంసించారు.సత్కారం అనంతరం సంజయ్ ముచర్ల మాట్లాడుతూ, ఈ బాధ్యతను హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. తన పదవీకాలంలో డిస్ట్రిక్ట్‌లోని అన్ని క్లబ్‌లను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని, అలాగే విశాఖపట్నంలోని క్లబ్‌లు కలిసికట్టుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## రౌడీషీటర్లకు చెక్.. బైండోవర్ ఉల్లంఘిస్తే జైలుకే!

**- మల్కాపురం పోలీసుల హెచ్చరిక.. -రూ. 2 లక్షల జరిమానా జప్తు**

**గాజువాక,మార్చి 30,ప్రభాతవార్త**



శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్ల పట్ల మల్కాపురం పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని హార్బర్ ఏసీపీ ఐ చిట్టిబాబు హెచ్చరించారు. సోమవారం మల్కాపురం పోలిస్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రౌడీ షీటర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ నాగరిక సురక్ష సంహిత ప్రకారం.. రౌడీషీటర్లు ఏడాది పాటు సత్ప్రవర్తనతో ఉంటామని మెజిస్ట్రేట్ ముందు సమర్పించే షూరిటీ బాండ్ కాలంలో తిరిగి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగానే, మల్కాపురానికి చెందిన రౌడీషీటర్ ములగపాక ఉదయ్ కుమార్ గతంలో బైండోవర్ అయ్యారు. అయితే, నిబంధనలు అమలులో ఉండగానే యారాడ బీచ్ వద్ద మరో నేరానికి పాల్పడటంతో అతడిని న్యూపోర్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. షరతులు ఉల్లంఘించినందుకు గాను, నిందితుడు షూరిటీగా ఉంచిన రూ. 2 లక్షల సెక్యూరిటీ బాండ్ మొత్తాన్ని ప్రభుత్వం జప్తు చేసినట్లు ఏసీపీ వివరించారు. నేరచరిత ఉన్న వారెవరైనా నిబంధనలు అతిక్రమిస్తే నేరుగా జైలుకు పంపుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్కాపురం సి ఐ గొలగాని అప్పారావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ నార్త్ జోన్ పీజీఆర్ఎస్ కు 11 ఫిర్యాదులు

**మాధవధార, మార్చి 30, ప్రభాతవార్త**




మాధవధార ఉడా కాలనిలో గల జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 11:వినతులు వచ్చాయి.ఈ వినతులను నార్త్ జోన్ జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు.వీటిలో యూసిడి 1, టౌన్ ప్లానింగ్ 5,పబ్లిక్ హెల్త్ 3,ఇంజినీరింగ్ 1, రెవిన్యూ 1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పబ్లిక్ వర్క్ ఈ ఈ పద్మావతి,టీపీఓ ప్రవీణ్,ఏపిడి పుణ్యవతి, ఆర్ ఓ బాబూరావు, ఆఫీసు సూపరిండెంట్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ అధికారులు ఉన్నారు.

## అంతరిస్తున్న పిచ్చుకలను సంరక్షించుకుందాం

**:జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త:**



నగరాలలో కాలుష్యం, రేడియేషన్ ప్రభావం వలన అంతరించిపోతున్న పిచ్చుకలన్నుసరక్షిం చేందుకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, వాటిని రక్షించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాంతన సేవా సమితి, ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పిచ్చుకల సంరక్షణ దిశగా అవగాహన పోస్టర్ ను జీవీఎంసీ కమిషనర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జీవీ ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరాలలో కాలుష్యం, రేడియేషన్, ఆధునిక నిర్మాణాలు వలన పిచ్చు కలతోపాటు కొన్ని రకాల పక్షులు అంతరించిపోతున్నాయని వాటిని మానవతా దృక్పథంతో సంరక్షిం చుకోవలసిన అవసరం ఉందన్నారు. పిచ్చుకలు అంతరించిపోకుండా వాటికి అనుకూలమైన వాతావ రణం కల్పించడం ద్వారా వాటిని రక్షించవచ్చునన్నారు. మట్టి పాత్రలు, చెక్కపెట్టెలు ,మేడలు, మిద్దెలపై ఏర్పాటు చేసి నీటితోపాటు ఆహారంగా చిరుధాన్యాలు వేయాలని, అలాగే చిన్న చిన్న పొదలు, మొక్కలు పెంచి వాటికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వేసవి కాలంలో పక్షులతో పాటు జంతువులకు నీరు, ఆహారం అందించేందుకు వాటి సంరక్షణకై పలు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, పి. నల్లనయ్య ఇతర ఉన్నతాధికారులు, అధికారులు స్వాంతన సేవా సమితి సభ్యులు ఆన్నె గ్రేస్, ఆర్తి, శంకర్, గంట మహేష్, క్రూజ్ మహేష్,వివేక్ పాల్గొన్నారు.

ong-11._ong-11..qxd 3/31/2026 12:14 AM Page 1






## హోటల్, రెస్టారెంట్, లాడ్జిల్లో మైనర్ల తో పనిచేయించవద్దు

**అరకులోయ, మార్చి 30, ప్రభాతవార్త :**



రెస్టారెంట్లు, హోటల్లు, లాడ్జిల్లో మైనర్లతో పని చేయించవద్దని, అలా చేయిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని మానవ హక్కుల నేర నిరోధిక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి హెచ్చరించారు. సోమవారం మండలంలోని పలు హోటల్లు, లాడ్జీలు, రెస్టారెంట్లను కృష్ణకుమారి సందర్శించి నిర్వాహకులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మైనర్ యువకులతో పనులు చేయించి రాదని , అలా చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. మైనర్ లను పనిలో పెట్టుకోవడం వలన కలిగే నష్టాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. అనంతరం రెస్టారెంట్లను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలని అన్నారు. అరకులోయ పర్యాటక కేంద్రం కావడంతో రెస్టారెంట్లు యజమానులు నాణ్యమైన ఆహారాన్ని పర్యాటకులకు, స్థానికులకు అందించాలని , అలాగే గ్యాస్ కొరతను సాకుగా చూపి ధరలను పెంచవద్దని సూచించారు. పర్యాటకులకు మంచి సేవలు అందించి , అరకులోయ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కృష్ణకుమారి అన్నారు.

## ఐటిడిఏ అంబులెన్స్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించండి:

**- ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి అమర్,జల్లి రాజబాబు:**

**పాడేరు, మార్చి 30, ప్రభాతవార్త:**



ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న అంబులెన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కరించాలని గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని(ఏఐటీయూసి )ఆదివాసి అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమర్, జల్లి రాజు బాబు, ఆదివాసి అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 52 మంది డ్రైవర్లు ఉన్నారని వారికి కనీస వేతనం అమలు కావడం లేదని వారాంతపు సెలవులు లేవని అన్నారు. 24శ్రీ7 కష్టపడి అహర్నిశలు పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేదని అన్నారు.15 నుండి 18 సంవత్సరాల సీనియారిటీ కలిగివున్నప్పటికీ పి.ఎఫ్ ఖాతాలు లేవని అన్నారు.పి.హెచ్.సి. ఏ.హెచ్.సి.,సి.హెచ్.సి లలో డ్రైవర్ లుగాఉద్యోగాలు నిర్వహిస్తున్న వారికి ఎఫ్.ఆర్.ఎస్. రద్దు చేయాలని అన్నారు.ప్రస్తుతం 15000 మాత్రమే జీతం ఇస్తున్నారని కనుక తక్షణమే 108 డ్రైవర్స్ ల మాదిరి 28500 రూపాయలు జీతం అమలుచేయాలని అన్నారు.అలానే బప్పర్ డ్రైవర్స్ లను నియమించాలని అన్నారు.తగు సమస్యలు పై మంత్రి తో మాట్లాడటంతో కచ్చితంగా సమస్యలు పరిష్కారానికి చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వందనా పల్లి గ్రామంలో ఆశా కార్యకర్త పోస్టులకు రాత పరీక్ష

**ముంచంగిపుట్టు మార్చి 30 (ప్రభాతవార్త)**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్య కర్త పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ను జారీ చేసింది. ఇందులో భాగంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచం గిపుట్టు మండలంలో గల బంగారుమెట్ట పంచా యతీ వందనపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన ఆశ కార్యకర్త పోస్ట్ కు నలుగురు దరఖాస్తు చేసుకోగా వారికి సోమవారం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నికిల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ సమాల బాబుజీరావు కమిటీ సభ్యులు సిహెచ్.జగన్నాథం, ఎంఎల్ హెచ్ పి.రజనీ, ఏఎన్ఎం,సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ వెటర్నరీ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)**

**ముంచంగిపుట్టు మార్చి 30 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లో ఉన్న మంచి నీటి, రహదారులు సమస్యలపై సోమవారం ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ ( సంధ్య) గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ తో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించి మండలంలో ఉన్న పలు సమస్యలను వివరించారు. మండలం లో గల 23 పంచాయితీలలో ఉన్న రహదారులు లేని గ్రామాలలో నూతన బీటి రోడ్లు, సీసీ రోడ్లు, మంజూరుచేయాలనీ, అదేవిధంగా రానున్న వేసవి కాలంలో మంచి నీటి సమస్య లు, పరిష్కరించాలని వివరించారు.ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సన్యాసమ్మ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు, విశ్వకర్మ, పథకాలుపై అవగాహన కల్పించి రుణ సహాయం అందించాలి

**: జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,మార్చి30, ప్రభాతవార్త:**



జిల్లాలో వ్యవసాయేతర రుణాలు పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు రైతులకు అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి మూడవ త్రైమాసిక బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారులు సంఘాలను పెట్టుబడి రుణ సహాయంతో ప్రోత్సహించాలని, అర్ ఓ ఎఫ్ అర్ పట్టా కలిగి ఉన్న రైతులుకి రుణ వితరణ , అదే విధంగా కౌలు రైతులకు , పశు సంవర్ధక , ఫిషరీస్ , పట్టు పరిశ్రమలకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో వివిధ కోర్సుల్లో జాయిన్ అయిన వారికి విద్యా రుణాలు మంజూరు చేసి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పరిశ్రమల శాఖకు సంబంధించి ముద్ర లోన్స్, తయారీ మరియు సేవా రంగానికి కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ అయినటువంటి , విశ్వకర్మ నందు మంజూరు పెంచాలని సూచించారు. జిల్లాలో త్వరలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ యూనియన్ బ్యాంకు ఆద్వర్యంలో అరకు లో ప్రారంభం చేస్తునట్లు ఇందులో ప్రతి నెల రెండు దఫాలుగా స్వయం ఉపాధి ద్వారా వ్యాపారం ప్రారంభించడానికి ట్రైనింగ్ ఇస్తూ క్రెడిట్ లింకేజ్ ఇవ్వడం జరుగుతుందని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. జిల్లాలో కొత్త బ్యాంకు శాఖలను ప్రారంభించి బ్యాంకు సేవలను ఇంటీరియర్ గ్రామాలకు అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులని సూచించారు. ఈ సమావేశం లో డీసీసీ కన్వీనర్ యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ రాజ , ఆర్బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నవీన్ , నాబార్డ్ డీడీఎం గౌరి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు , ఎస్బిఐ,ఏపీజివిపి ,బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్ డి ఎఫ్ సి, ఇతర బ్యాంకు అధికారులు, వ్యవసాయ , ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ, జిల్లా పౌర సరఫరాల, ఇండస్ట్రీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలపై..

# జిల్లా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమం సమీక్ష

*జిల్లా ఇన్చార్జ్ మంత్రి,,స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి*

**పాడేరు,మార్చి30, ప్రభాతవార్త:**



జిల్లా అభివృద్ధి సంక్షేమ, ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ పనులపై సమీక్ష మరియు 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల ఖరారుపై జిల్లా ఇంచార్జి మరియు స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జిల్లా బడ్జెట్ అంచనాలపై రూ. 3,067.076కోట్లు, అరకు నియోజకవర్గనికి రూ.1,545.823కోట్లుగా, పాడేరు నియోజవర్గానికి రూ. 1,460.793 కోట్ల తో బడ్జెట్ అంచనాలు రూపొందించి నియోజకవర్గాల స్పెషల్ అధికారులతో 5మంది సభ్యులతో నియోజకవర్గ స్థాయి కమిటీ ఏర్పాటుచేసి గ్రామ మండల నియోజకవర్గ అభివృద్ధి పనులు రూపొందించుకొని నిధులు ఖర్చు చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా అధికారులతో వ్యవసాయము, విద్య, వైద్య ఆరోగ్యము, ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమం , అంగన్వాడి, డిఆర్డిఏ వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న రైతు భరోసా, అన్నదాత సుఖీభవ,పి ఏం కిసాన్,తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా, దీపం, శ్రీ శక్తి, వంటి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా గర్భిణీ స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జిల్లాలో వన్ స్టాప్ సెంటర్ల ద్వారా తీసుకుంటున్న చర్యలు, మార్మూల ప్రాంతాల రోడ్లు, డోలుమూత నివారణ అంశాల పై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బడ్జెట్ అంచనాల ఖరారు 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలాలు, వివిధ శాఖలకు సంబంధించిన విభాగాల వారీగా బడ్జెట్ అంచనాలను కూలంకషంగా చర్చించి, తుది రూపం ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాఖల వారీ ప్రణాళికలు ముఖ్యంగా స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, తల్లికి వందనం పథకాలు పూర్తిచేశాలో అమలు జరిగాక చూడాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి ఏ విధంగా చేకూరాలని విషయాన్ని అధికారులు వివరించాలన్నారు. మార్మూల గ్రామీణ ప్రాంతాలలో ప్రతిపాదనలు పొంది ఇంతవరకు పెండింగ్ ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అమలు జరుగుతున్న భోజన,వసతి వంటి సౌకర్యాలు మౌలిక సదుపాయాలపై ఎటువంటి లోటు రాకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 23 నుండి జూన్ 12 వరకు వేసవి సెలవు వెళ్లిన స్కూల్ పిల్లలకు తిరిగి స్కూలుకు రాగానే వారానికి రెండుసార్లు దగ్గరలో ఉన్న పి ఎస్ సి డాక్టర్లచే స్క్రీనింగ్ టెస్ట్ చేయించాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ2627 సంవత్సరానికి అనుగుణంగా సకల సమన్వయంతో బడ్జెట్ ప్రణాళిక రూపొందించి వాటి ద్వారా రోడ్లు నీటి సదుపాయం ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రణాళికను రూపొందించి ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీపూజ, సహాయ కలెక్టర్ కె. సాహెత్, జిసిసి చైర్మన్ ఎదారి శ్రావణ్, రాష్ట్ర జానపద కలలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ వంపూరుగంగలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్ రెడ్డి, జిసిసి మెంబర్ బొర్రానాగరాజు,ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇంచార్జి ఈవోపీఆర్డిపై పాలకవర్గ సభ్యులు ఫిర్యాదు

**అరకులోయ, మార్చి 30, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈ వో పీ ఆర్డి సత్యనారాయణ పై సోమవారం ఆ పంచాయతీ కి చెందిన పలువురు పాలకవర్గ సభ్యులు స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారణ వేదిక ( పీ జీ ఆర్ ఎస్ ) లో ఎంపీడీవో లవరాజు కు పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు తో ఎటువంటి సమావేశాలు గ్రామసభ నిర్వహించకుండా నిర్వహించినట్లు అలాగే పాలకవర్గ సభ్యుల తీర్మాన ఆమోదం లేని పనులకు తప్పుడు బిల్లులు, తప్పుడు నివేదికల రికార్డు నమోదు చేస్తున్నారని, పాలకవర్గ సభ్యులు ఇన్చార్జి ఈ వో పి ఆర్డి పై ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఎల్ బి కిరణ్ కుమార్,, కడలి శివ, సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ పెదలబుడు మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి సత్యనారాయణ గత ఆరు నెలల్లో పాలకవర్గ సభ్యుల తీర్మానం లేకుండా తప్పుడు రికార్డులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గత అక్టోబర్ 2 వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా జరగాల్సిన గ్రామసభ, దసరా పండుగ కావడంతో గ్రామసభను జరగలేదని, అయితే గ్రామసభ ఆ వారం వ్యవధిలోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. అయితే మండలంలోని 13 గ్రామ పంచాయతీ ల్లో గ్రామసభ నిర్వహించగా, పెదలబుడు పంచాయతీలో మాత్రం గ్రామ సభ గ్రామసభ నిర్వహించలేదన్నారు. ఎటువంటి ఎజెండా నోటీసు, సమాచారం లేకుండా గత ఏడాది అక్టోబర్ నెలలో 3 వ తేదీ, 4 వ తేదీల్లో అలాగే ఈ ఏడాది జనవరి 5 వ తేది, 23 వ తేదీ, 26 వ తేదీ ల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఇంచార్జ్ ఈవోపీఆర్డి రికార్డులను పొందుపరిచారని వారు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను ఈ వో పి అర్డీ కాలరాస్తూ, పంచాయితీ రాజ్ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యుల ప్రమేయం, తీర్మానం, ఆమోదం లేని పనులకు బిల్లులు కూడా చెల్లించినట్లు చూపిస్తున్నారని చెప్పారు. దీని పై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి ఇన్చార్జి ఈ వో పీ ఆర్డి పై చర్యలు చేపట్టి, విధుల నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు పై ఎంపీడీవో లవ రాజును సంప్రదించగా పాలకవర్గ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలి

**- రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.సత్యనారాయణ**

**పాడేరు,మార్చి 30, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రికల్ ప్లంబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం సోమవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ చేపట్టిన మూడవ సర్వేయాత్రలో భాగంగా సోమవారం రాష్ట్ర కమిటీ పాడేరు విచ్చేసిన సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు రకాల సంక్షేమ పథకాలను ప్రకటించిందని, వాటి లబ్ధి పొందాలంటే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ ఐడీ కార్డు మరియు ఈశ్రమ్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని, అందరూ ఐకమత్యంతో యూనియన్ను బలోపేతం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్నూరు బబ్లు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరావు, పాడేరు మండల అధ్యక్షులు కొమ్ము సురేష్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి సందడి దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పర్యటనలో సమస్యల పరిష్కారానికై వినతి

**గూడెం కొత్త వీధి,మార్చి 30(ప్రభాతవార్త)**

గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీకి చెందిన సంకాడ కొత్తూరు, కుమ్మరపల్లి గ్రామాల నివాసితులు తమ గ్రామ సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ మరియు సంకాడ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు ఊలం ఈశ్వరులకు వినతి పత్రం సమర్పించారు. గ్రామస్తులు చెక్డాం నిర్మాణం కోసం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. చెక్డాం నిర్మాణం వల్ల సుమారు 300 ఎకరాలకు పంట సాగు సులభమవుతుందని, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. అంతేకాదు, సంకాడ కొత్తూరు-కుమ్మరపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం, మట్టి రోడ్డు స్థానంలో సీసీ లేదా బీటీ రోడ్డు నిర్మాణంపై కృషి చేయాలని కూడా వినతి పత్రంలో సూచించారు.

## పీఎం జన్మన్ గృహాలు అట్టహాసంగా ప్రారంభం

**డుంబ్రిగుడ: మార్చి :30: (ప్రభాతవార్త):**



కేంద్ర ప్రభుత్వం పి వి టి జి ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక పథకం ద్వారా అమలు చేసిన పీఎం జన్మన్ పథకంతో నూతనంగా నిర్మించిన గృహాలను మండలంలోని సాగర్ పంచాయతీ ముగిరిగూడ గ్రామంలో స్థానిక హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి సుబ్బారావు, స్థానికఎంపీడీవో ఎన్. విశ్వనాథ , కూటమి నాయకులు రిబ్బాన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యం లో పివిటి గిరిజనులకు కల్పించిన పీఎం జన్మన్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సూపర్ ఎంపీపీ బి. సింహాచలం, ఎస్టీ సెల్ అరకు నియోజకవర్గం అధ్యక్షులు బి కే నాయుడు, జనసేన పార్టీ నాయకులు చిరంజీవి లక్ష్మణ్, సాగర పంచాయతీ ఎంపీటీసీ దేవదాసు, సూపర్ సర్పంచ్ , లచ్చుహౌసింగ్ ఏఈఈ టి.కృష్ణమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు కె భాస్కరరావు, టిడిపి యువ నాయకులు రవి, ఎం భీమరాజు గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక గ్రంథాలయన్నీ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

**డుంబ్రిగుడ మార్చి:30:( ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లా చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతు న్నవిద్యార్థులను ,చదువరులను అడిగి ఈ గ్రంథాలయంలో గల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా వారికి ఏమైనా కావలసిన అవసరాలను గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు కొత్తగా వచ్చిన పుస్తకాలు కొనుగోలు చేయమని ఆయన కోరారు.వైఫై సేవలు ఆధునీకరణ చేస్తామని చైర్మన్ తెలియజేశారు.గ్రంథాలయ విధినిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి సునీత, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు సంబంధించిన 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్రెడిట్ సామర్థ్యం

**- రూ. 2730 కోట్లుగా అంచనా వేయబడింది జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,మార్చి 30, ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం వీడియో సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డి సి సి ) సమావేశంలో నాబార్డ్ రూపొందించిన జిల్లా స్థాయి క్రెడిట్ ప్లాన్ను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రణాళికలో ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి రూ. 2730 కోట్ల క్రెడిట్ సామర్థ్యాన్ని గుర్తించారు. ముఖ్యంగా వ్యవసాయం మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని బ్యాంకులు మరియు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, భూమి స్థాయిలో క్రెడిట్ ప్రవాహాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సహాయంతో పాటు రైతులకు నిరంతర అవగాహన కల్పించడం ద్వారా రుణాల వినియోగాన్ని పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ గౌరీ శంకర్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శనవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మత్తు నాయుడు ప్రైమరీ సెక్టార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 3,426 జన్మాన్ గృహాల మంజూరు

*- జిల్లాలో పూర్తి మౌలిక వసతులతో 1385 గృహాలకు గృహప్రవేశం*

*- జిల్లా ఇన్చార్జి,మంత్రి, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి*

**పాడేరు, మార్చి30, ప్రభాతవార్త:**





అల్లూరు జిల్లా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా జిల్లాకు 3,426 పి.ఎం. జన్మాన్ గృహాలు మంజూరయ్యాయని, పూర్తి అన్ని మౌలిక వసతుల సదుపాయంతో 1385 గృహాలను జిల్లాలో వివిధ మండలాలలో సోమవారం గృహప్రవేశాలు జరిగాయని జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. సోమవారం పాడేరు మండలం, గొండెలి పంచాయతీ పరిధిలోని పిలుపు గ్రామంలో 26 గృహాలు మంజూరు కాగా, ఈ నెల రోజులలో నాలుగు నూతనంగా నిర్మించిన గృహాలకు ఆమె గృహప్రవేశం శ్రీధర్ అప్పారావు, శ్రీధర్ కుమారి, శ్రీధర్ చిరంజీవి రావు, మర్రి వెంకటరావు చేతుల మీదుగా వారికి పట్టు వస్త్రాలు, ఇంటి తాళం తో కలిపి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఇన్చార్జి చేతుల మీదుగా అందించి గృహ ప్రవేశం చేయించారు. సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ ప్రగతిని వివరించారు. గృహాల మంజూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,426 జన్మాన్ గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,385 గృహాల నిర్మాణం విజయవంతంగా పూర్తయిందని, అందులోని పిల్లిపుట్టు గ్రామంలో మొత్తం 26 గృహాలు మంజూరు కాగా, ప్రస్తుతం 4 గృహాలు పూర్తి చేసుకున్నాయని, మిగిలిన గృహాలు వివిధ దశలో ఉన్నవని, వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సొంత ఇంటి కల నెరవేర్చుకున్న లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడిన గిరిజన గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగయ్య, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,జి సి సి మెంబర్ బొర్రా నాగరాజు, హౌసింగ్ పిడి బి. బాబు, ఏఈఈ టి.ఈశ్వరరావు,స్థానిక సర్పంచ్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ong-12_ong-12.qxd 3/31/2026 12:13 AM Page 1



## అడవులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణ**

**ముంచంగిపుట్టు మార్చి 30 (ప్రభాతవార్త):**



అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులకు నిప్పు పెట్టకుండా ప్రకృతి సంపదను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచన కుట్టు మండలంలోని అతిమారుమూల రంగబయలు పంచాయితీ కొబ్బరి పడ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు అడవులకు నిప్పు పెట్టడం వలన కలిగే అనర్థాలను నష్టాలను వివరిస్తూ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవికాలంలో అడవుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణ మాట్లాడుతూ అడవులకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణ వ్యవస్థ వన్యప్రాణులు మానవాళికి తీవ్ర ముప్పు కలుగుతుందని అమూల్యమైన ప్రకృతి సంపద చెట్లు జీవన వైవిధ్యాన్ని నాశనం చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం జోడిగుమ్మ నుంచి కొబ్బరి పడవ వరకు వచ్చే ఆర్ ఓ ఎఫ్ ఆర్ రహదారిపై ఫారెస్ట్ అధికారులు పీఆర్ అధికారులు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ప్రాజెక్టు ఏఈ అశోక్, ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీను, అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌పి శ్యాంసుందర్ చికిత్సకు మండల విద్యాశాఖ ఆర్థిక సహకారం

**అరకు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త**



అరకులోయ మండలం రవ్వలగూడ కాంప్లెక్స్‌లో సి ఆర్ పి గా పని చేస్తున్న ఎస్ శ్యాంసుందర్ కి చికిత్స నిమిత్తం మండల విద్యాశాఖ తరఫున 26 వేల 600 రూపాయలను ఆర్థిక సహకారం అందించారు. సి ఆర్ పి ఎస్ శ్యాంసుందర్ కు గుండె పోటు వచ్చి బాధపడుతూ ఉండడంతో అతని చికిత్స నిమిత్తం మండల విద్యాశాఖ తరఫున మండల విద్యాశాఖ అధికారులు(1,2) ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సి ఆర్ పి శ్యాంసుందర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సహకారం అందించిన వారిలో సంఘ నాయకులు చిట్టిబాబు, పౌలు, సింహాచలం, నారాయణ, రమణ, సూర్య ప్రకాష్, ధనుర్ జై, రాంబాబు, మహదేవ్, చందు, నాగేశ్వరరావు, ఆనంద్, లక్ష్మణరావు, సి ఆర్ పి వాసు తదితరులు ఉన్నారు,

## డిసింగి గ్రామంలో పీఎం జన్ మన్ గృహప్రవేశాలు

**గూడెం కొత్త వీధి, మార్చి 30(ప్రభాతవార్త):**



గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని కొడిసింగి గ్రామంలో గృహప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు సారథ్యంలో జరిగింది. గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మరియు పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పివిటిజీ ఆదిమ గిరిజనుల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని"పీఎం జన్ మన్" పథకం ద్వారా గృహాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లంగి అచ్యుత్, గాబ్రియల్, వైసీపీ నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి, అరడ సత్తిబాబు, జోగిరాజు, గంగరాజు, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సూరిబాబు, చిట్టి పడాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రీవొకేషనల్ విద్య పై విద్యార్థులకు అవగాహన కల్పన

**గూడెం కొత్త వీధి,మార్చి 30(ప్రభాతవార్త):**



జి.కె.వీధి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లోని 6వ, 7వ, 8వ తరగతి విద్యార్థులకు ప్రీవొకేషనల్ విద్యపై అవగాహన కల్పించేందుకు చింతపల్లి ఆర్ఏఆర్ఎస్ కేంద్రానికి విద్యా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు వ్యవసాయం, తోటల పెంపకం, ఆధునిక సాగు విధానాలపై నిపుణుల నుండి వివరాలు తెలుసుకున్నారు. వివిధ పంటల పెంపకం, నర్సరీల నిర్వహణ, విత్తనాల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యక్షంగా పరిశీలించి ప్రాథమిక అవగాహన పొందారు. విద్యార్థుల్లో వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి పర్యటనలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

## ప్రజల ఆర్థిక అసమానతలు తగ్గించడానికి మార్గదర్శినీ పి4

**- ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి**

**పాడేరు,మార్చి30, ప్రభాతవార్త:**




ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల, భాగ్యస్వామ్యం పథకం పి4 ప్రవేశపెట్టి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రజలు ఏ ఆధారము లేనప్పుడు గౌరవప్రదంగా జీవించడానికి వారికి చేయూత, సహాయం అందించుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బృహత్తరమైన పథకం శి4 అని ఆమె తెలిపారు. ఈ పథకంలో భాగంగా జిల్లాలో 3500 మంది మార్గదర్శిలు 35 వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ప్రాంతీయ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ద్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆర్థిక భరోసాతో పాటు జీవనోపాదులు కల్పించుటకు శిక్షణలో ఇప్పించి ముఖ్యంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. ట్రైకార్ ద్వారా మన ప్రాంత ప్రజలకు 20 కోట్ల రూపాయలను రుణాలుగా ఇప్పించి వారి యొక్క ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తూన్నామన్నా రు. జిల్లా బడ్జెట్ ను 3,000 కోట్ల రూపాయలలో అధిక మొత్తం పెన్షన్లు, తల్లికి వందనం, రైతు భరోసా, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ మొదలగు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అధిక మొత్తంలో వెచ్చిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో 500 కోట్లను కేటాయించడం ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందనడానికి ఒక నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,40,000 బంగారు కుటుంబాలు ఉన్నాయని, అందులో 35 వేల మంది బంగారు కుటుంబాలను 3,500 మార్గదర్శిలు దత్తత తీసుకోవడం ఎంతో శుభ పరిణామమన్నారు. పథకాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళుటకు పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారస్తులు, అధికారులు, మార్గదర్శకులుగా ముందుకు రావాలన్నారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 నాటికి ఈ ప్రాంత ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఒక లక్ష్యంతో, ధ్యేయంతో, గొప్ప ఆలోచనతో ఈ పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో బంగారు కుటుంబాల బంగారు భవిష్యత్తుకు ముందుగా బాటలు వేసిన మార్గదర్శి లను శాలువా, జ్ఞాపికలతో విశిష్ట మార్గదర్శిలు గా ఉత్తమ మార్గదర్శిలుగా గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమాని శ్రీపూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పాడేరు ఇంచార్జ ఆర్ డి వో లోకేశ్వరరావు, డీఎస్పీ అభిషేక్, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,పాడేరు ఏఎంసీ చైర్మన్ యం. మంగ తల్లి, పాడేరు పీఏసిఎస్ చైర్మన్ డప్పొడి వెంకట రమణ,పాడేరు మాజీ ఎంపిటిసి బొర్రా విజయ, సర్పంచ్ లకే పార్వతమ్మ,జిల్లా ప్రణాళిక శాఖ అధికారి ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలకర్ణ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని ఝాన్సీరామ్ పడాల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పీబికే పరిమళ,మార్గదర్శులు, వివిధ బంగారు కుటుంబాలు , సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన లీటర్సీ న్యూమరసి ముగింపు పరీక్షలు

**చోడవరం, మార్చి 30, ప్రభాతవార్త**

లిటరసీ అండ్ న్యూమరసీ(జి. యఫ్.యల్.యన్) ముగింపు పరీక్షలను సోమవారం చోడవరం మండలంలో నిర్వహించారు. మొత్తం 52 కేంద్రాల్లో నిర్వహించగా 1902 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థుల కనీస అభ్యసన సామర్ధ్యాల పెంపొందించుటలో మొదటిగా గతంలో ప్రారంభ పరీక్ష నిర్వహించి స్కై,మోంటెయిన్ స్ట్రీమ్ లుగా విభజించి 75 రోజుల ప్రణాళిక బోధన అనంతరం విద్యార్థుల తెలుగు, ఆంగ్లం గణితం లలో సామర్యాలను గుర్తించుటలో బాగంగా గ్యారంటీ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ(జి. యఫ్.యల్.యన్) ముగింపు పరీక్షలను విద్యాశాఖ సిబ్బంది సి.ఆర్.యమ్.టి లు మండల విద్యాశాఖాధికారులు సముదాయ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా చోడవరం మండలం అడ్డూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సి.ఆర్.యమ్.టి కె.వి.యమ్.నాయుడు నిర్వహించారు. ఈ ముగింపు పరీక్షా నిర్వహణ ద్వారా విద్యార్థుల అభ్యసనా స్థాయిలను అంచనా వేసి విద్యార్థుల ప్రగతిని నమోదు చేస్తారు. చోడవరం మండలంలో ఈ ముగింపు పరీక్షలను 52 పాఠశాలల్లో 1902 మంది విద్యార్థులకు నలుగురు సి.ఆర్.యమ్.టిలు ,ఒక డైట్ చాత్రోపాధ్యాయురాలు నిర్వహిస్తున్నారు.

## అమ్మవారి కోసం ఊరే కదిలింది..

**- స్తంభాల కోసం 20 కి.మీ ఆలయం వద్ద**

**క్యూ లైన్లు ఏర్పాటు.. లడ్డూ ప్రసాదాల విక్రయాలు ప్రారంభం.!**

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



రెండేళ్లకోసారి జరిగే గూడుపమ్మతల్లి జాతర ఏర్పాట్లుతో మండలంలోని రేబాక గ్రామం పులకిస్తోంది. మంగళ వారం తెల్లవారుజాము నుంచి బుధవారం ఉదయం వరకూ అమ్మ వారి ఆలయం భక్తులతో కిటకిటలాడి పోతుంది. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో ఎటువంటి తోపులాటలు లేకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. జాతర తొలి రోజైన సోమవారం ఉదయం ఈ గ్రామ పెద్దలు, పూజార్లు ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులంతా అమ్మవారి ఊయల సంబరాన్ని జరపడానికి అవసరమైన స్తంభాలు (చెట్లు) తేవడానికి సుమారు 20 కి.మీ దూరం ప్రయాణమై వెళ్లారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని స్తంభాలు తీసుకురావడానికి గ్రామస్తులంతా కదిలివెళ్లారు. ఇలా తీసుకువచ్చిన స్తంభాలతో మంగళవారం ఉదయం ఊయల కట్టి తొలుత అమ్మ వారి ఘటానికి ఊయల ఉత్సవం జరుపుతారు. ప్రతీ రెండేళ్లకోసారి ఇలా జరుగుతుంది. అమ్మవారి జాతరకు సంబంధించి సోమవారం నుంచి ఆలయం వద్ద లడ్డూ ప్రసాదాల విక్రయాలను ప్రారంభించారు. ఒక్కో లడ్డూను రూ.20లు చొప్పున విక్రయిస్తున్నారు. సోమవారం కూడా అనేక మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. మంగళ వారం ఉదయం నుంచి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు సీఐ మురళీ. ఎస్ఐ సన్నిబాబు తెలిపారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరు మృతి

**కసింకోట, మార్చి 30, ప్రభాతవార్త**



మండలంలోని జమాదుల పాలెం గ్రామానికి చెందిన గంజి శివ అప్పారావు (38) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందినట్లు కసి కోట ఎస్సై కే. లక్ష్మణరావు తెలిపారు. మృతుడు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

## పి ఫోర్‌లో భాగస్వాములైన ఉత్తమ సర్పంచ్ రెడ్డి వరహాలకు సత్కారం.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



జీరో పావర్టీ కార్యక్రమ తొలి వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న రెడ్డి వరహాలు భాగస్వాములు కావడంతో ఘనంగా సత్కరించారు. ఆయన ను సత్కరించిన వారిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సచిత దేవి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, చించలపు పద్దు, ఎండిఓ బీ.చైతన్య, జయరాం తదితరులు ఉన్నారు .

## నూతనంగా తీర్చి దిద్దిన సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నక్కపల్లి జాతీయ రహదారి నానుకొని ఉన్న సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపాన్ని ప్రజల అవసరాలు అనుగుణంగా నూతనంగా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారు సోమవారం ఉదయం గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. నేటి నుంచి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపానికి ఏసీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మండపంలో పలు శుభకార్యాలు జరుపుకునే వారికి అతి తక్కువ ఖర్చుతో జరుపుకునేటట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీసం రామకృష్ణ, ఉప సర్పంచ్ అచ్చిరాజు, కోసూరి శ్రీనివాసరావు, శ్రీపాద ప్రణవ్, డివి రామారావు, కక్కిరాల సురేష్ ,ఎల్లేటి సత్యనారాయణ, కొత్త భగవాన్ ,అల్లాడ కొండబాబు, కొప్పిశెట్టి వీరబాబు, నవర నూకరాజు శర్మ ,పోలినాటి వీరబాబు ,కే. తాతాజీ లతోపాటు పలువురు ఉన్నారు.

## ఘనంగా పి ఫోర్ ప్రథమ వార్షికోత్సవం..

## భాగస్వాములైన హెట్టిరో, డక్కన్ సంస్థలకు అభినందనలు.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



నియోజకవర్గంలోని కాన్స్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లానింగ్ యూనిట్ (సీవీఏపీయూ) ఆధ్వర్యంలో పి4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్‌షిప్) కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధికి నూతన దిశగా ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం, సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యంతో విశేష ఫలితాలను సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా కార్యక్రమం పురోగతిని ప్రతిబింబించే విధంగా పాయకరావుపేట నియోజకవర్గం లోమొత్తం బంగారు కుటుంబాలు 16,297, దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలు 10,326, సమీకరించిన మార్గదర్శులు 1,278, ఈ గణాంకాలు పి4 కార్యక్రమం ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మార్గదర్శుల సహకారంతో అనేక పేద కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా బలపడుతున్నాయి. పాయకరావుపేట నియోజకవర్గంలో 10 గ్రామాలను దత్తత తీసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మెగా వైద్య శిబిరం నిర్వహ ణఐరన్ స్టోరేజ్ అల్మిరాల పంపిణీ స్టెయిన్లెస్ స్టీల్ అన్నపాత్రల పంపిణీ మల్టీ ఫంక్షన్ ప్రింటర్ల ఏర్పాటు దంతాల సరిదిద్దే చికిత్స (మెటల్ బ్రేసెస్), హెటెరో సంస్థ దిళీళి నిధుల ద్వారాకంపౌండ్ వాల్ నిర్మాణం మార్కెట్ యార్డ్ అభివృద్ధి సీసీ రోడ్ల నిర్మాణం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం వంటి పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి ఈ విధంగా నిర్వాహకులు ఈ విజయోత్సవ సభలో వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం,విద్య, ఆరోగ్య రంగాల్లో మద్దతు జీవన ప్రమాణాల మెరుగుద లవంటి అనేక సానుకూల మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ వేడుకల్లో అధికారులు, మార్గదర్శులు, బంగారు కుటుంబాల సభ్యులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కే. సచిదేవి , రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ , బీజేపీ రాష్ట్ర నాయకులు రవి రాజు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు , చించలపు ప్రదీప్ , లతోపాటు పలువురు కూటమి నాయకులు వెలగ సుధాకర్, పప్పల శ్రీనివాసరావు , సింగపల్లి శ్రీనివాసరావు. లతోపాటు హెటెరో సంస్థ ప్రతినిధులు సానే కుల్లాయి రెడ్డి , డెక్కన్ హెచ్ఆర్ రాజు, దానుంజయ్, ఎంపీడీవో బి. చైతన్య, యంగ్ ప్రొఫెషనల్ మోరంపూడి జయరాం సీవీఏపీయూ టీమ్ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మార్గదర్శులను ఘనంగా సన్మానించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమని పి4 కార్యక్రమం మరోసారి నిరూపించింది అని జయరాం చెప్పారు.

## సర్పంచ్,పాలకవర్గం కు సన్మాన సభ

**(ఎస్ రాయవరం మార్చి 30 ప్రభాత వార్త)**

మండలంలోని సోమవారం వాకపాడు పంచాయతీ పాలకవర్గముకు ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పూర్తి అవుతున్న సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు తో పాటు వార్డు సభ్యులకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రజలతోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ మాజీ ఎంపిటిసి మైలపల్లి రాజారావు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంకో సిమెంట్ ఆక్రమణలపై ఫిర్యాదు

**కసింకోట, మార్చి 28, ప్రభాతవార్త**

మండలంలో ఏఎస్ పేట వద్ద గల రాంకో సిమెంట్ వారు చెరువులను ఆక్రమించారని గుబ్బారు గ్రామానికి చెందిన బుద్ధ వెంకటరమణ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేశారు. చెరువుల ఆక్రమణపై పలుమార్లు జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేసి ఆక్రమణ జరిగిన ప్రాంతాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారని, ఆ బోర్డులను కంపెనీవారు తొలగించి ఆక్రమణకు పాల్పడ్డారని బు ద్ధ వెంకటరమణ ఫిర్యాదులో పేర్కొన్నారు

## బిక్షాటన చేసిన చేయించిన శిక్షార్హులే

**(అచ్చుతాపురం మార్చి 30 ప్రభాతవార్త)**



అచ్చుతాపురం మండలం,చోడపల్లి గ్రామంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలల భిక్షాటన మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల బాలికలుచే భిక్షాటన చేయించడం చట్టరీత్యా నేరం బిక్షాటన చేసిన,చేయించిన వారు కూడా శిక్షార్హులే అని తెలియజేయడమైనది. పిల్లలని చదివించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మావతి ఐసిడిఎస్ సూపర్వైజర్, శ్రీను హెడ్ కానిస్టేబుల్,మంగ,రమ్య జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది,వన్ స్టాప్ సెంటర్ నుంచి సరస్వతి మరియు సీడ్ ఆర్గనైజేషన్ నుంచి కె వి చిన్నారావు పాల్గొన్నారు.

## బయ్యవరంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం

**కశింకోట, మార్చి 30, ప్రభాతవార్త;**



మండలంలోని బయ్యవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్నిసర్పంచ్ గొల్లవిల్లి జయ సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గొన్న నాగ సత్యనారాయణ, ఉప సర్పంచ్ చూడే లక్ష్మీ నాగరాజు, గొల్లవిల్లి నానాజీ, నార్ని శ్రీనివాసరావు, పల్లెల సత్యనారాయణ, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమెటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

**కసింకోట, మార్చి 30, ప్రభాతవార్త;**



కసింకోట మండల పరిధిలోని జమ్మాధులపాలెం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రీ సత్యనారాయణ , సెక్రెటరీ శకుంతల , సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపిటిసి గూడెపు రాజు లక్ష్మి,కూటమి నాయకులు కరక రాజు, ఒమ్మి శ్రీనివాసులు, ఇతర కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి.రామ్మోహన్ రావు గారు,ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి సౌజన్య పాల్గొని వేసవిలో పశువుల యాజమాన్యంలో మెలుకువలు తెలిపారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖలో ప్రభుత్వం పథకాలను అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ ఉచిత పశువైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్యమని,డాక్టర్ అల్ఫోన్స్ జార్జ్,డాక్టర్ డయానా, సంచార పశువైద్య డాక్టర్ నికిత ఆధ్వర్యంలో 20 పశువులకు గర్భకోష చికిత్సలు 800 పశువులకు బాహ్యపరాన్న జీవుల మరియు అంతర పరాన్న జీవుల చికిత్స, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది గోపాలమిత్రులు రైతులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దూళి రమణ సేవలు మరువలేనివి :: ప్రగడ నాగేశ్వరరావు

**(రాంబిల్లి మార్చి 30 ప్రభాతవార్త)**





రాంబిల్లి మండలం హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ ధూళి రమణ అకాల మరణం పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పేర్కొన్నారు, ముందుగా రమణ చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు, అనంతరం మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండేవారని కొనియాడారు, రమణ మరణం పార్టీ కార్యకర్తలకు మరియు నాయకులకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, మాజీ మండల అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వర్లు (దినుబాబు), రాంబిల్లి మండల యూనిట్ ఇంచార్జ్ అందుకూరి ప్రసాద్, వాడ నరసాపురం ఇంచార్జ్ కోడా శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల కోసం ఎంవిఆర్ ఉచిత బస్సులు

**ప్రశంసించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి**

**చోడవరం, మార్చి 30, ప్రభాతవార్త**



:అనకాపల్లి జిల్లా చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. ఈ గ్రామం నుండి దొడ్డి ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహిళలందరూ ఎం వి ఆర్ ట్రస్ట్ సహకారం తో ఏర్పాటుచేసిన ఉచిత తీర్థయాత్ర బస్సును బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, చోడవరం నియోజవర్గ ఇన్చార్జ్ ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందర్ప రమణమూర్తి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేష్ ఎం వి ఆర్ సేవలను ప్రశంసిస్తూ.. సామాన్యులకు కూడా పుణ్యక్షేత్రాల దర్శనం భాగ్యం కలగాలనే ఉద్దేశంతో ఎం వి ఆర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ద్వారపురెడ్డి పరమేష్‌ను గ్రామస్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖడైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్, చోడవరం మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పి. వెంకటేశ్వరరాజు, ముద్దుర్తి గ్రామ సర్పంచ్ కడిమి లక్ష్మీ వెంకట్, చోడవరం మండల పార్టీ జనరల్ సెక్రెటరీ గాలి శ్రీనివాసరావు, బంగారమెట్ట సర్పంచ్ సిరిగిరిశెట్టి నానాజీ, బిజెపి చోడవరం నియోజకవర్గ కార్యకర్తలు దొండనానాజీ, దూదు రాజేష్ లతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు మంత్రి నాయుడు, ఆడారి తులసీరామ్, దాడి గోవింద్, శరగడం జగ్గారావు, వడ్డీ సత్యారావు, ద్వారపు రెడ్డి రాజు మరియు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్

**చోడవరం, మార్చి 30, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరం అకాడమిక్ ఆడిట్ సోమవారం ప్రారంభించారు. వి ఎస్ కే గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి డాక్టర్ విజయ ప్రతాప్, ఎలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి ఎం కిషోర్ ఆడిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఆడిట్ అధికారులకు సహకరించారు. ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ విజయ ప్రతాప్, బోటనీ, జువాలజీ ,కెమిస్ట్రీ, ఫిజిక్స్, పీజీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కళాశాల గ్రంథాలయం సందర్శించి ఎన్ ఎ ఎ సి మోడల్ ఆడిట్ రికార్డులను అన్నింటిని లోతుగా పరిశీలించారు. ఎం కిషోర్ హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్స్ కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఈ ఎల్ ఎల్ కంప్యూటర్ ల్యాబ్, స్కిల్ హబ్ ల్యాబ్ యొక్క రికార్డులు, ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్స్, ఎన్సిసి, మౌలిక వసతులు వివిధ రకాలైనటువంటి అంశాల పైన తనిఖీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యాపకుల సమావేశము లో కళాశాల అభివృద్ధికి తీసుకోవలసిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలను సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి, డి.మాల్యాద్రి,బి.పిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు హెచ్ సుదీర్, వి.అప్పలనాయుడు, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సంధ్య శ్రీ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ వాసు దేవరాజు, డాక్టర్ శ్రీవెంకటేష్,సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

31skl13:31skl13.qxd 30-03-2026 21:59 Page 1



## మూడు పీహెచ్‌సీలు అప్‌గ్రేడ్



శ్రీకాకుళం, మార్చి 30, ప్రభాతవార్త : డాక్టర్ రెడ్డీస్ సంస్థ తన సామాజిక బాధ్యతలో (సీఎస్ ఆర్) భాగంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో జిల్లాలో ఆధునీకరించిన మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్‌సీ) ఇటీవల ప్రజలకు అప్పగించింది. సంతబొమ్మాళి మండలంలోని దండుగోపాలపురం, కొత్తూరు మండలంలోని కురిగాం,కోటబొమ్మాళి మం దలంలోని తిలారు గ్రామాల్లోని ఈ ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఆధునీకరణ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి. జిల్లా అధికారుల సహకారంతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఈ ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపా యాలను మెరుగుపర్చి, అత్యాధునిక వసతులను కల్పించింది. దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెరుగైన ఆరోగ్య సేవలను అందించే లక్ష్యంతో దీనిని 4 గ్రామ సచివాలయాలు మరియు 3 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలతో అనుసంధానించారు. తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 8 గ్రామ సచివాలయాలు మరియు 7 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు అనుసంధానం చేయడం ద్వారా ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేశారు. అదేవిధంగా కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 13 గ్రామ సచివాలయాలు మరియు 12 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలతో అనుసంధానం చేసి ప్రజలకు వైద్యం మరింత చేరువయ్యేలా చేశారు.గత వారం రోజులుగా జరిగిన ఈ అప్పగింత కార్యక్రమాల్లో డాక్టర్ రెడ్డీస్ మరియు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ వినూత్న చొరవను చేపట్టారు. జిల్లాలోని ప్రజారోగ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేయడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.

## జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు



శ్రీకాకుళం, మార్చి 30, ప్రభాతవార్త: జిల్లాలో 1112 గృహాలకు రూ.13.22 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. 44వ వార్డులో ప్రధాన మంత్రి ఆవాస యోజన 2.0 కింద మంజూరైన గృహాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి ఆయన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇల్లు మీ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా, మీ కుటుంబానికి భద్రతగా ఉండాలని, మీ జీవితాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, అభివృద్ధి తీసుకురావాలని ఆశిస్తున్నట్లు లబ్దిదారునికి చెప్పారు. పిఎంఎవై గ్రామీణ్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి ఏప్రిల్ నెలలో వస్తాయని, లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో 1112 గృహాలకు 13.22 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవడం ప్రతి కుటుంబానికి ఒక గొప్ప ఆనందకరమైన క్షణమన్నారు. లబ్దిదారుల కలను నిజం చేయడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా గృహ నిర్మాణాల్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 20 నెలల వ్యవధిలోనే మీ గృహాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎపిఈఈడబ్ల్యుఐడిసి డైరెక్టర్ పిఎంజె బాబు, గృహ నిర్మాణ శాఖ పిడి రమాకాంత్, తదితరులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ పిడి డి.రమాకాంత్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కూర్మారావు, ఎపిఈఈడబ్ల్యుఐడిసి డైరెక్టర్ పిఎంజె బాబు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, డిఈ సత్యాజి, ఎఈ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారుడికి అండగా కవిటి యువత



కవిటి, మార్చి 30 ప్రభాతవార్త : ఆర్థిక లేమితో క్రీడలలో పాల్గొనలేకపోతున్న అంతర్జాతీయ క్రీడాకారుడికి అండగా కవిటి యువత నిలిచారు. సోమవారం నాడు సాయంత్రం ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ క్రీడాకారు డు జెన్నీ దేవేంద్రకు 20,000 రూపాయల ఆర్థిక సహకా రాన్ని అందించి ఆదుకున్నారు. జెన్నీ దేవేంద్ర త్వరలో శ్రీలంకలో జరగనున్న క్రీడా పోటీల్లో పాల్గొననున్నాడు. మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్, సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, మొగలి పురి కృష్ణారావు, ఉమామహేశ్వరరావు, కోళ్ల ముఖేంద్రరావు, పొందల భాస్కర రావు, పూడి రామారావు, సంతోష్, పందిరి దశరథ, తొత్తిడిపుట్టికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం : కూన



ఆముదాలవలస, మార్చి 30, (ప్రభాతవార్త) : ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో 295 మంది లబ్దిదారులకు ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు. మున్సిపాలిటీలో 5వ వార్డు సొట్టవానిపేట కాలనీలో, రెండవ వార్డ్ కృష్ణాపురంలో గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ పీఎంఏవై పథకంలో భాగంగా ప్రతి లబ్ధిదారుని బ్యాంక్ ఖాతాలో విడతల వారీగా రెండు లక్షల 30 వేల రూపాయలు జమ చేయడం జరిగిందని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళి, తంగి గురయ్య, రెడ్డి రాజేంద్ర, గణేష్, సురేష్, పి.అప్పారావు, ప్రసాద్, వినోద్ కుమార్, పైడి అయ్యప్ప, నాగళ్ళ మురళీధర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ తీగలను తొలగించండి



వీరఘట్టం, మార్చి 30, ప్రభాతవార్త: మండలంలోని సంత నర్సిపురం గ్రామంలోని బీసీ కాలనీలో ఇల్లు పైనుండి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, ఈ తీగలను తక్షణమే తొలగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వి.ఇంద్ర, మండల కార్యదర్శి ఎన్.సింహాచలం కోరారు. ఇదే సమస్యపై ఈ నెల 20వ తేదీన ఎలక్ట్రికల్ ఏఈకి గ్రామ ప్రజలతో సంతకాలు చేయించి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. భవిష్యత్తులో ప్రమాదాలకు కారణమైన ఎలక్ట్రికల్ పోల్స్, తీగలను పరిచేయాలన్నారు. ఇదే విషయాన్ని ఎంపీడీవోకి తెలియజేస్తూ వినతి పత్రాన్ని కూడా అందజేశామన్నారు. ఎలక్ట్రికల్ తీగలు తొలగించాలని తాము పలు పర్యాయాలు కోరుతున్నామని అయినప్పటికీ తమ సమస్యను పరిష్కరించడం లేదని వారు తమ ముందు వాపోయారన్నారు. వర్షాలకు, గాలులకు వైర్లు తెగి ఇళ్లపై పడే సందర్భాలు ఎన్నో ఉన్నాయని, ఒకసారి స్తంభం విరిగి ఇంటి మీద పడిందని వారు తమ గోడును వెలబుచ్చారన్నారు. రెండు నెలల క్రితం ఈ వైర్లు తెగిపడి పశువుల శాల కూడా కాలిపోయిందని వారు గుర్తు చేశారు. ఇంత ప్రమాదంగా ఉన్న ఎలక్ట్రికల్ వైర్లు తొలగించకపోవడం పంచాయతీ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్‌ల యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత నష్ట నివారణ చర్యలు తీసుకోవడం వలన ప్రయోజనం ఉండదని వారు వాపోయారు. తక్షణమే ఎంపీడీవో ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కే.సన్యాసినాయుడు, కే.వెంకటరమణ బి.చిన్నమ్మడు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే అశోక్



కవిటి, మార్చి 30 ప్రభాతవార్త : పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. మండలం రామయ్యపుట్టుగలోని తమ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా 2047 నాటికి పేదరికం లేని సమాజం నిర్మాణమే లక్ష్యమని, ఆర్థికంగా బలమైన కుటుంబాలు బలహీన కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే అనేక కుటుంబాలను గుర్తించి వారికి సహాయం అందించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, మాజీ జడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందాల కృష్ణారావు, ఎఎంసి చైర్మన్ మణి చంద్రప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, నియోజవర్గానికి చెందిన నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.58 వేలు



కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త : స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంకు సంబంధించిన హుండీలను సోమవారం 377 రోజులకు లెక్కించగా రూ.58.064లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ తెలిపారు. హుండీల లెక్కింపులో టెక్కలి దేవాదాయశాఖ ఈవో టి.పి. మనస్విని, ఆలయ అర్చకులు బి.శంకరరావు, వీడీఎం స్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదలందరికీ సొంత ఇళ్లే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 30 (ప్రభాతవార్త) : పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొండ ములగాం పంచాయతీ పరిధిలోని అడపాపేటలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ గృహాల గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని కొనియాడారు. 2029నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనేది కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ దిశగానే ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, మండపాక కనకారావు, దన్నాన సత్తిబాబు, దన్నాన వంశీ, దన్నాన స్వామి నాయుడు, సందీప్, అడపా సూర్యారావు, అడపా అప్పారావు, అడపా ఆనంద్, అడపా రమణమూర్తి, కరాటే లక్ష్మణ్, పాశపు వెంకటరావు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణవలస సంత వేలం పాట ఖరారు




కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త : జలుమూరు మండలం పెద్దదూగం గ్రామానికి చెందిన యాళ్ల రాము మండలంలోని నారాయణవలస గురువారపు సంత వేలంపాటలో రూ.54,7500లకు దక్కించుకున్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో అధికారుల సమక్షంలో జరిగిన ఈ పాటలో ముగ్గురు పోటీపడగా రాము దక్కించుకున్నారు. అలాగే రూ.27,37.500లు ఈ మొత్తాన్ని ఎంపీడీవో కార్యాలయ ఖాతాలో సోమవారం జమ చేసినట్లు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. పరిపాలన అధికారి నారాయణరావు, సీనియర్ సహాయకులు కె.వి.రమణమూర్తి, కార్యదర్శులు డి.బాలక్రిష్ణ, సంత జూనియర్ సహాయకులు రామక్రిష్ణ, వేలం పాటదారులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా అన్నిరంగాల్లో ముందుండాలి : ఎమ్మెల్యే



ఆముదాలవలస, మార్చి 30 (ప్రభాతవార్త) : మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు ఎగ్ కార్ట్‌లు, వర్మీ కంపోస్టు బిన్స్ పంపిణీ చేశారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు చెందిన మహిళలకు ఉపాధి ప్రోత్సాహక చర్యగా ఎగ్ కార్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావాలని, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఆర్‌పి లకు ఇంటి వద్దే వర్మీ కంపోస్టు తయారీకి అవసరమైన ప్లాస్టిక్ బిన్స్‌ను కూడా తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చర్యతో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు, అదనపు ఆదాయ వనరులు ఏర్పడతాయని ఎమ్మెల్యే రవికుమార్ మహిళలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పీవీకే రాజు, కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, కమిషనర్ టి.రవి, మున్సిపల్ సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇచ్ఛాపురంలో నో గ్యాస్.. నోఫుడ్



ఇచ్ఛాపురం, మార్చి 30, ప్రభాత వార్త: గ్యాస్ కొరత కారణంగా ఇచ్ఛాపు రంలో మంగళవారం నుండి నో గ్యాస్ నో ఫుడ్ అమలు చేస్తున్నట్లు స్వే చ్ఛావతి హోటల్స్ అండ్ ఫాస్ట్ ఫుడ్ యూనియన్ తెలిపింది. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక గ్యాస్ ఏజెన్సీ పనితీరుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శ్రీవారిబాబుకు వినతిపత్రం అందజేశారు. కమర్షియల్ సిలెండర్‌లు సరఫరా చేసే వరకు హోటళ్లు మూతపడతాయని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, పట్టణ గౌరవ అధ్యక్షుడు ఉప్పాడ తులసయ్య అధ్యక్షుడు ముప్పన గవరయ్య, ఆనందపతి హేమా సాహు బాబులా సాహు, సుందరరావు, మురళి, పూర్ణ, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాలకు సర్వే పరీక్ష



కంచిలి, మార్చి 30 ప్రభాతవార్త: విద్యార్థుల ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను అంచనా వేసి, విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో కంచిలి మండలం అర్జునాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సర్వే పరీక్ష నిర్వహించారు. విద్యాభివృద్ధి కార్యాచరణలో భాగంగా చేపట్టిన ఈ పరీక్ష పాఠశాలలో విద్యా నాణ్యతను చాటిచెప్పింది. సిఆర్ఎంటి జోగారావు పర్యవేక్షణలో జరిగిన ఈ సర్వేలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్ష ద్వారా చదవడం, వ్రాయడం, గణితం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై అంచనా వేశారు. పరీక్షను మం డల విద్యాధికారి 2 కుంబి చిట్టిబాబు పరిశీలించి, విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు ఇలాంటి సర్వేలు ఉపయోగకరమని తెలిపారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి, ఉపాధ్యాయుడు గౌరినాయుడు, వాలంటీర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు.. చోద్యంచూస్తున్న అధికారులు



సంతబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త: అక్రమంగా మట్టి రవాణా మాఫియా సంతబొమ్మాళి మండలానికి పాకింది. మండల కేంద్రమైన సంతబొమ్మాళి పంచాయితీ తెనుగ పెంటలోని లక్కిసాగరంలో ప్రొక్లెయిన్ పెట్టి లారీలతో మట్టిని తరలిస్తున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయానికి చేరువలోనే అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిపిఎన్ రోడ్డుకు పక్కనే మెయిన్‌రోడ్డులో ఉన్న అక్కిసాగరంలో అక్రమంగా వందలాది లారీలు మట్టిని తరలిస్తూ దళారులు సొమ్ములు చేసుకుంటున్నారు. ఈ చెరువులో గతంలో లక్షలాది రూపాయలతో ఉపాధిహామీ నిధులతో వనాలు కూడా జరిగాయి. ప్రస్తుతం లక్కిసాగరంలో మట్టిని కొందరు దళారులు రైల్వే పనులకు సంబంధించిన కంట్రాక్టర్లకు అమ్మినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే గతంలో గోవిందపురం, సంతబొమ్మాళి లక్ష్మీపురం ప్రాంతాల నుండి వేలాది కంకర మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా తరలించబడ్డాయి. నిత్యం అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు అక్రమ కంకర రవాణాపై దృష్టి సారించకపోవడంతో అక్రమ మట్టి రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. మండల తహసీల్దార్ హేమసుందరరావును వివరణ కోరగా లక్కిసాగరంలో మట్టి తవ్వకాలపై ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని అక్రమ మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రాజకీయ మనుగడ కోసమే వైసీపీ నాయకుల పాకులాట



కోటబొమ్మాళి, మార్చి 30 (ప్రభాతవార్త): రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైకాపా నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల పాటు జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించి ప్రజల ఆగ్రహానికి గురైన వైకాపా నాయకులు, ఇప్పుడు తిరిగి ప్రజలను మభ్యపెట్టి రాజకీయ మనుగడ కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ముఖ్యంగా మూలపేట పోర్టు విషయంలో వైకాపా నాయకులు చేస్తున్న హడావిడి పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆయన అన్నారు. ఏ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శిం చాలంటే ప్రభుత్వ అనుమతితో పాటు నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ అనుమతి కూడా తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమతులు పొందకుండా వేలాది మందితో ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శిస్తామని ప్రకటించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూలపేట పోర్టు నిర్మాణ స్థలాన్ని మార్చి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనులు ప్రారంభించినప్పటికీ 20 శాతం కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. పోర్టుతో పాటు జాతీయ రహదారి విస్తరణ, పోర్టు వరకు ఆరు లైన్ల రహదారి నిర్మాణం, రైల్వే లైన్ అనుమతులు, రైతులను ఒప్పించి భూముల సమీకరణ వంటి కీలక కార్యక్రమాలను కూడా విజయవంతంగా చేపట్టామని చెప్పారు. ఇప్పుడు పనులు చివరి దశకు చేరుకున్న సమయంలో ప్రజల్లో తమ ప్రాధాన్యం తగ్గిపోతుందనే భయంతో వైకాపా నాయకులు మళ్లీ అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని అచ్చెన్నాయుడు అన్నారు.

## పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం : ఎమ్మెల్యే గోవింద్



పాతపట్నం, మార్చి 30 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గాన్ని పేదరిక రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న జీరో పావర్టీ - పి4 తొలి వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో పి4 కార్యక్రమం ఒక కీలక మైలురాయి అని కొనియాడారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించి, నియోజకవర్గంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో ఈ లక్ష్యాన్ని ఖచ్చితంగా సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పి4 కార్యక్రమంలో భాగంగా విశేష సేవలందించిన మార్గదర్శకులను ఈ వేదికపై ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సివిఏపి టీమ్ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



కొత్తూరు, మార్చి 30 ప్రభాతవార్త : ఉపాధ్యాయ లోకానికే గర్వకారణంగా నిలిచిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు దూసి లక్ష్మీనరసింహంకు ఆయన స్వగ్రామమైన గులివిందలపేటలో ఆ గ్రామస్తులు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న గ్రామస్తులు మాట్లాడుతూ లక్ష్మీనరసింహం తమ గ్రామానికే కాకుండా జిల్లా విద్యారంగానికి ఎన్నో చిరస్మరణీయమైన సేవలు అందించారని, ఆయన కృషి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. గ్రామం నుంచి వెళ్లి జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన సేవలకు తమ గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని వారు భావోద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆయనను దుశ్శాలువాతో ఘనంగా కప్పి, ఆత్మీయ జ్ఞాపికను అందజేసి చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ చింతాడ వెంకట సత్యం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, చింతాడ నారాయణరావు, చింతాడ అప్పల సూర్యనారాయణ మాస్టారు, పేడాడ తులసి నాయుడు, చింతాడ తిరుపతి స్వామి, బొడ్డేపల్లి మన్మథ, పి.వెంకటరావు, పి.నర్సునాయుడుతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పేదల జీవన ప్రమాణం మెరుగుపర్చడమే పీ4 లక్ష్యం : కూన




ఆమదాలవలస, మార్చి 30 (ప్రభాతవార్త): పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యమే పి4 విధానమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం శ్రీరామ కన్వెన్షన్ హాల్‌లో పి4 విధానం పెట్టి ఏడాది అయిన సందర్భంగా నియోజవర్గంలో ఉన్న వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఈ పి ఫోర్ విధానం వల్ల సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం సంపన్నుల కుటుంబాలు పేదల కుటుంబాలు పి ఫోర్ ఆధారముగా గుర్తించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుటకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో లబ్ధిదారులకు ప్రస్తుతం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలకు అదనముగా సహాయము అందించుటకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పేదరిక నిర్మూలన దిశగా బలహీన కుటుంబాలలో ఉద్ధరించడానికి, దీర్ఘకాలిక వృద్ధిని పెంపొందించడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. సమాజంలో ఉన్న దారిద్రరేఖ దిగువనున్న 20 వెనుకబడిన బలహీన పేదరిక కుటుంబాలు బంగారు కుటుంబముగా తయారు చేయడమే ఈ పీ4 లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమిళనాడు చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, ఆన్నెపు రామకృష్ణ, సనపల డిల్లేశ్వరరావు, నూకరాజు, కె.వి రాజ్యలక్ష్మి, దుంపల సన్యాసిరావు, తమ్మినేని అమర్నాథ్, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, ఎంపీడీవో సీపాన రామ్మోహన్‌రావు, తహసిల్దార్ రాంబాబు, నాలుగు మండలాల సచివాలయం సిబ్బంది, ఎంపీడీవోలు, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

31vzm15:31vzm15.qxd 30-03-2026 22:52 Page 1



## ఆర్థిక సంక్షోభంలోనూ పథకాలు అమలు చేశాం : హోంమంత్రి



విజయనగరం, మార్చి 30, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆర్థిక సంక్షేమం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతమిస్తున్నామని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయమని జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం కలెక్టర్ సమావేశంలో మందిరంలో 20 26 27 బడ్జెట్ అవుట్ రీచ్ మండల వారీగా కేటాయింపు కార్యక్రమం అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ రామ్ సుధీర్ మాట్లాడుతూ బడ్జెట్ అవుట్ రీచ్ లక్షలు గత మరియు ప్రస్తుత పరిస్థితులపై పవర్ పాయింట్ ద్వారా వివరించారు ఇన్చార్జి మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు కలిసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రానికి ఆదాయ వనరులు తగ్గిపోయాయని పరిమిత వనరులతో సమర్థంగా పనిచేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ సూర్యనారాయణరాజు గారి శ్రీనివాస్ నాయుడు కావలి గ్రీష్మ ఎందుకు రఘురాజు శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు నాగ మాధవి అతిథిగజపతిరాజు కోళ్ల లలిత కుమారి ఆర్ వి ఎస్ కేకే రంగారావు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీ డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మార్కెట్ చైర్మన్ బంగారు రాజు ముఖ్య ప్రణాళిక అధికారి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ.25 వేలు విరాళం



విజయనగరం, మార్చి 30, ప్రభాత వార్త : ప్రముఖ సేవాపరులు, వ్యాపార వేత్త గురాన సాధూరావు 10వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. చిల్ల పేటలో రామాలయ పునర్నిర్మాణం కోసం రూ. 25,000/ విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు. సాధూరావు జ్ఞాపకార్థం వారి కుటుంబం చేసిన ఈ ఆర్థిక సాయాన్ని గ్రామస్థులు, భక్తులు కొనియాడారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## పాడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : రామ్ మల్లిక్



చీపురుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చీపురుపల్లి వారి సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామ్ మల్లిక్ నాయుడు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. దేశానికి వెన్నుముకైనా రైతుకు సంబంధించిన అనుబంధ కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు లాభదాయకమన్నారు. శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క రైతు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు , వైస్ చైర్మన్ వెల్లిరెడ్డి శ్రీరాములు నాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు ఏఎంసీ డైరెక్టర్ ఎలకయ చిన్న అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ ఎం. తెజేశ్వరావు,చీపురుపల్లి మండలం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గర్భకోస వ్యాధి పశువులు మరియు సాధారణ వ్యాధులకు చికిత్స చేసి 85 పాడి పశువులకి చికిత్సలు నిర్వహించి సుమారు 2000 రూపాయలు విలువ గల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఎల్ఎస్ఏ వాసు మండలంలో ఉన్న ఏ హెచ్ యు గోపాలమిత్ర ఎస్ సూరిబాబు సిబ్బంది, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి చేసిన పనుల బిల్లులను అప్‌లోడ్ చేయండి



కురుపాం, మార్చి 30, ప్రభాతవార్త: డోలీ మోతలు లేకుండా నిర్మించిన రహదారి పనులకు వెంటనే వాటి బిల్లులు అప్ లోడ్ చేయాలని పంచాయతీరాజ్ ఇఇ బి. రవి కుమార్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం కురుపాం పంచాయితీరాజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశాల మేరకు మార్చి ఫైనాన్సియల్ ఇయిర్ ఎండింగ్ సందర్భంగా ఎన్ ఆర్ ఈ జి. ఎస్ పనులు (డోలి రోడ్లు ) బిల్లులు అప్ లోడింగ్ చేయాలని అన్నారు. పాలకొండ పంచాయతీ రాజ్ ఈ ఈ జి. రవి, టెక్నికల్ అండ్ డ్రాయింగ్ బ్రాంచ్ సిబ్బంది. కురుపాం సబ్ డివిజన్ కీ వచ్చి పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం జరుగుతుందనీ ఈ ఈ. జి.రవి తెలిపారు. కార్యక్రమంలో డి ఈ. శ్రీనివాసరావు, ఏ ఈ. కోరా మురళీధర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ



విజయనగరం, మార్చి 30, ప్రభాతవార్త: రాష్ట్ర గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము హైకోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంట్ లో ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు ఎం భ బి త ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ కృష్ణ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో విజయనగరం కాట వీధి మరియు మంగళ వీధిలో గల సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్, ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం గదులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు వాటిని శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని హితవు పలికారు. అన్ని రూములను పరిశీలించారు డైనింగ్ హాల్ను వంట గదులను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు మరుగుదొడ్లను పరిశీలించారు. వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. విద్యార్థులతో వారికి మెనూ ప్రకారము భోజనం అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## నియోజకవర్గ సమస్యలపై మంత్రులతో సమీక్ష



బొబ్బిలి, మార్చి 30, ప్రభాతవార్త : విజయనగరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో హోమ్ మినిస్టర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమీక్ష కమిటీ (దీళిది) సమావేశంలో గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) పాల్గొని పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.. ప్రధానంగా, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వీలైనంత త్వరగా "పారాది వంతెన" నిర్మాణం పూర్తిచేసేలా సహకరించాలని కోరారు.. లేనియెడల వర్షాకాలంలో మళ్లీ ట్రాఫిక్ మళ్లించవలసి వస్తుందని, దానివలన కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన రోడ్లు పాడైపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రామభద్రపురం మండలంలో సుమారు 15 గిరిజన గ్రామాలు మరియు పాచిపెంట మండలంలోని కొన్ని గ్రామాలను అనుసంధానం చేసేలా ఉన్న రోడ్డు పాడయిపోయినందున, ఆ రోడ్డు పనులు చేపట్టగా మధ్యలో అటవీశాఖ భూమి ఉందని ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం చెప్పినట్లు గౌరవ హోమ్ మినిస్టర్ గారు దృష్టికి తీసుకెళ్లారు.. దాదాపు 1520 ఏళ్ల ముందు మెటల్ రోడ్డు వేశారని, అది పూర్తిగా పాడైనందున గిరిజనుల సౌకర్యార్థం మళ్లీ ఆ రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు.. అలాగే, మామిడి పంట రైతులు పంట దిగుబడి పెంచేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నూతన పద్ధతులు గురించి హార్టికల్చర్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## రామతీర్థం ఆలయ హుండీ ఆదాయం రూ.18 లక్షలు



నెల్లిమర్ల, మార్చి 30, ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం హుండీలను తెరిచి సోమవారం లెక్కింపు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి సుమారు 41 రోజులు కాల వ్యవదిలో 18 లక్షల 08 వేల 722 రూపాయిలు లభించినట్లు దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొట్టాం గ్రూపు దేవాలయం కార్యనిర్వా హనాధికారి జి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, అర్చకులు, రామతీర్థం గ్రామ సచివాలయం సిబ్బంది, కరూరు వైశ్య బ్యాంకు విజయనగరం బ్రాంచి సిబ్బంది, శ్రీవారి సేవ సంఘము మహిళలు హుండీ లెక్కింపులో పాల్గొని ఉచిత సేవ అందించారు.

## రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : గొంప కృష్ణ



శృంగవరపుకోట, మార్చి 30, ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ తెలిపారు.సోమవారం ఎస్.కోటలోని గొంప క్రిష్ణ నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొడ్డవర ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి దొరుకుతుందని యువత వలసలు తగ్గుతాయని పేర్కొన్నారు. పెట్టుబడుల కేంద్రంగా విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ కృషితో ప్రముఖ సంస్థలు విశాఖ ప్రాంతంలో పెట్టుబడులు పెడుతున్నాయని రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.ఇక జిందాల్ సంస్థకు సంబంధించిన భూసేకరణలో పరిహారం లేదా ఆర్ఆర్ ప్యాకేజీ అందకపోయినా సమస్యలు ఉన్నా రైతులు వెంటనే సంబంధిత తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి రైతుకూ న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ప్రతిపక్షాల అపోహలను నమ్మవద్దని అభివృద్ధిని అడ్డుకోవాలని కొందరు నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని గొంప విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలు రావాలని కోరుతూ పలువురు గిరిజనులు గొంపకు పలు వినతి పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,గిరిజన సంఘం నేత గౌరీష్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పీఎంజన్‌మన్‌లో గృహప్రవేశాలు



కురుపాం, మార్చి 30, ప్రభాతవార్త : కురుపాం మండలం ఉదయపురం పంచాయతీ పరిధిలోని ధూళికుప్ప గ్రామంలో సోమవారం పీఎంజన్ మన్ పథకం కింద రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నూతన గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి , రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించి ఇళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి నివాస వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఉండడానికి గృహం ఇవ్వటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, ఎంపిడిఓ ఉమమహేశ్వరి, గృహ నిర్మాణ సంస్థ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో రహదారి కొలతలు చేపట్టాలి



మక్కువ, మార్చి 30, ప్రభాతవార్త: మక్కువ మండల కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణ పనులు 1974 లో ప్రభుత్వం అక్వైర్ చేసిన కొలతల ప్రకారం కొలతలు వేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన రహదారి వెడల్పు 60 అడుగుల నిర్మిస్తారా 80 అడుగుల నిర్మిస్తారా అన్నది ప్రభుత్వం ఇష్టమని కాకపోతే రహదారి వెడల్పు ఎంతవరకు ఉందో అంతవరకు మార్కింగ్ చేయకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. దీనిపై పలుమార్లు అధికారులు దృష్టిలో పెట్టామని, జిల్లా కలెక్టర్ కు కూడా తెలియపరచామని అన్నారు. రహదారి ఇరువైపులా ఉన్న మిగులు భూమి ప్రజా ప్రయోజనార్థం ఆటో స్టాండ్ గాను, బాత్రూములు గాను, బస్టాండ్ గాను చాలా రకాలుగా వినియోగించుకోవచ్చని దీనిని ప్రశ్నిస్తే కొంతమంది ఉద్దేశపూర్వకంగా అభివృద్ధిని ఆటంక పరుస్తున్నట్లు తనపై ప్రజలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రోడ్డు కు సంబంధించిన వెడల్పు ఎఫ్ లైన ప్రాప్తికి ఎంత ఉందో అక్కడ వరకు మార్కింగ్ చేసి ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం రహదారి నిర్మాణం చేపట్టినట్లయితే ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.

## కొండపాలెం పాలకవర్గానికి ఘన సత్కారం



గరివిడి, మార్చి 30, ప్రభాతవార్త : కొండపాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పదవీకాలం పూర్తి కానున్న సందర్భంగా కొండ పాలెం పంచాయతీ కార్యాలయంలో ఘన సత్కారం జరిగింది. సర్పంచ్ పి.ప్రమీల కుమార్,ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్,16 మంది వార్డు సభ్యులకు గరివిడి మండల వైకాపా నాయకులు, పురప్రముఖులు,పంచాయతీ అధికారులు ,పురజనులు దుస్సాలువ తో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఐదేళ్ల పాటు ప్రజాసేవలో తరించి పంచాయతీ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డ పాలకులు సేవలు చిరస్మరణీయమని వక్తలన్నారు. తమ ఐదేళ్ళ పాలన ను వారంతా గుర్తు చేసుకున్నారు. తమ కు పదవులు పొందేందుకు అవకాశం కల్పించిన శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ లకు , స్థానిక నాయకులు కి,ఓట్లు వేసిన ప్రజానీకానికి వారంతా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ అధికారం లోకి రావాలని వక్తలు కాంక్షించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ పి.ప్రమీలా కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, వార్డు సభ్యులు తమ అనుభవాలను, తమ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఎవరికైనా మా నుండి ఇబ్బంది కలిగిఉంటే మన్నించాలని కోరారు. బాధతోనే నిష్క్రమిస్తున్నామని పాలక గణం వారు మనోభావాలు ,ప్రసంగాలు బట్టి తేటతెల్లం అయ్యింది.

## పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం : కళా




చీపురుపల్లి ,మార్చి 30, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడం కోసమే ప్రత్యేకించి పి ఫోర్ కార్యక్రమాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అమల్లోకి తీసుకువచ్చారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు పి ఫోర్ కార్యక్రమం చేపట్టి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాల యంలోని పి ఫోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి చేపట్టిన అభివృద్ధిని వివరించారు. పిఫోర్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో సుమారు 703 కుటుంబాల్ని గుర్తించమని, వారికి వారికి అవసరమైన సేవలను అందజేయుటకు డోనర్స్ ని కూడా ఎంపిక చేసామన్నారు. టీ 4 ద్వారా సేవలు అందజేత కొరకు నాలుగు మండలాల్లో 13214 మంది లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గృహ నిర్మాణాల పైన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 5490 మంది లబ్ధిదారులను గుర్తించి రానున్న మార్చి నాటికి గృహ నిర్మాణం పూర్తి చేసి అందజేయుటకు చర్యలు చేపట్టమన్నారు. దీనికి సంబంధించి సంబంధించిన బ్యాంకులకు అధికారులకు సూచనలు జారీ చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శత శాతం నెరవేరుస్తూ ప్రజలకు మరింత చేరువవుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా చంద్రబాబునాయుడు పరిపాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. పి ఫోర్ ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మెరుగైన సేవలు అందజేయుటకు చర్యలు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజేశ్వరి, డిడిఓకే హేమ సుందర్, ఎంపీడీవో ఐ సురేష్, తాసిల్దార్ డీ ధర్మరాజు గృహనిర్మాణశాఖ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, కే త్రిమూర్తుల రాజు, ముల్లు రమణ, రైతు నారాయణరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ పర్యటన రద్దుపై నిరసన జ్వాలలు

శృంగవరపుకోట, మార్చి30, ప్రభాతవార్త : జిందాల్ భూనిర్వాసితుల సమస్యలను పరిశీలించేందుకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జె.హుస్సేన్ నాయక్ వస్తున్నారన్న సమాచారంతో వందలాది మంది గిరిజన నిర్వాసితులు ఎస్.కోటలోని ఆర్.కె. ఫంక్షన్ హాల్‌కు సోమవారం చేరుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఈపర్యటన వాయిదా పడిందని తెలియడంతో నిర్వాసితులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.అనంతరం వారు నిరసన శిబిరానికి చేరుకోగా వివిధ రాజకీయ పార్టీల నేతలు రైతు సంఘాల ప్రతినిధులు వారికి మద్దతు ప్రకటించి ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన మహాదేవ్ మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులను అడ్డుకోవడం కోసం పోలీసులు ఆటోలను,కార్లను నిలిపివేయడంపై మండిపడుతూ ఈప్రాంతం ఏమైనా పాకిస్తానా ఇక్కడికి రావడానికి వీసా పాస్‌పోర్ట్ ఉండాలని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో అరుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి గంగాధర్,పార్వతీపురం జనసేన పార్టీ నాయకులు ఆదాడ మోహన్,జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్లా జగన్, తదితరులు మాట్లాడారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

## గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యం : బొత్స అనూష



చీపురుపల్లి మార్చి 30 ప్రభాతవార్త.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రధాన ధ్యేయంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి మండలం కర్లాం గ్రామంలో విజయనగరం జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే సంకల్పంతో, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని ఆమె వివరించారు. విజయనగరం జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ ఆధ్వర్యంలో చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో రాగోలు జెమ్స్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్, బాణాన భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బాణాన రామరత్నం రమణ పర్యవేక్షణలో ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో సుమారు 450 మంది తనిఖీ లు నిర్వహించారు.ఈ శిబిరం ప్రారంభోత్సవంలో బొత్స అనూష తో జడ్పిటిసి సభ్యులు వలిరెడ్డి శిరీష, జిల్లా జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు మీసాల వరాల నాయుడు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దన్నాన జనార్ధన, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బెల్లాన త్రినాధ,సర్పంచ్ బాణాన భాగ్యలక్ష్మి, శ్రీనివాసరావు, బాణన రామరత్నం, రమణ, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్ ప్రభాత్ కుమార్ జేమ్స్ హాస్పిటల్ ఎం. సింహాచలం, ఏరియా మేనేజర్ ఎస్.రాంబాబు, పిఆర్ఓ. జి.అప్పలనాయుడు, మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం



సాలూరు, మార్చి 30, ప్రభాతవార్త : ఏపీ మున్సిపల్ కార్మికుల సమస్యలను కూటమి సర్కార్ పరిస్కరించడంలో విఫలమైందని ఏపీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎన్.వై. నాయుడు విమర్శించారు.సోమవారం అందులో భాగంగా నాయుడు ఆధ్వర్యంలో పురపాలిక సంఘం ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టి నిరసణ తెలిపారు.అలాగే కమీషనర్ టిటి రత్నకుమార్ కు వినతి పత్రం అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం కార్మికులకు హామీలు ఇచ్చి రెండేళ్ల దాటుతున్న నేటి వరకు ఒక్కసమస్య కూడా పరిస్కరించలేదని ఆరోపించారు.అలాగే మంత్రి సొంత నియోజకవర్గంలో నేటికీ రెండు నెలల జీతాలు వర్కర్స్ కు చెల్లించలేదని పలు సమస్యలు తెలిపారు.శంకర్,రవి,పార్వతి, లక్ష్మి, మధుమోహన్,వెంకట్రావుతదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం భారం కారాదు



పార్వతిపురం, మార్చి 30, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని విశాఖపట్నం రేంజి ఐజి గోపీనాథ్ జట్టి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సూచనలతో ద్విచక్ర హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు చర్చి జంక్షన్ నుండి ళిగిది కాంప్లెక్స్ పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐజి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది వాహన దారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. అనంతరం జిల్లా లో సాదించిన పురోభవృద్దిని తెలియజేసి, హెల్మెట్ పట్ల అవగాహన కోసం మార్పు మీ ద్వార ప్రజల్లోకి బలంగా వెళ్ళేలా సహకారం అందించాలని కోరుతూ వారికీ హెల్మెట్ వితరణ చేసారు. ర్యాలీలో పోలీస్ సిబ్బంది, యువత పాల్గొని హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను నినాదాల ద్వారా తెలియజేశారు."హెల్మెట్ ధరించండి – ప్రాణాలను కాపాడుకోండి" సేఫ్టీ ఫస్ట్ – హెల్మెట్ మస్ట్" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఏఎస్పీ మనీషా రెడ్డి, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, పట్టణ సిఐ వెంకట్రావు, రూరల్ సీఐ రంగనాథం, ఎస్ బి సిఐ రమణమూర్తి, పలువురు సిఐ లు, ఎస్సై లు, ఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమం

సాలూరు, మార్చి 30, ప్రభాతవార్త : జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు"మా ఊరికి మలేరియా వచ్చింది" అనే కొత్త ప్రోగ్రాం సోమవారం కమీషనర్ టిటి రత్నకుమార్ ఆధ్వర్యంలో మున్సిపాల్టీలో ఉన్న 12 ఇంకా 17వ వార్డుల్లో నిర్వహించారు. అందులో భాగంగా అక్యానవీధి, అలాగే గాడివీధిలో వైద్యసిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి అక్కడ స్థానికులకు డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించారు. అలాగే కొందరికి ఆరోగ్య పరీక్షలు చేసారు. కమీషనర్ మాట్లాడుతు మలేరియా రహిత సమాజాన్ని నిర్మించడం ఈ ప్రోగ్రాం ఉద్దేశమని కమీషనర్ క్లారిటీ ఇచ్చారు. అనంతరం పీపీ యూనియన్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతు జ్వరం తగ్గకపోతే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
దుప్పాడ బ్రాంచ్-22581
డోర్ నెం. 1-17/2-1, H.I.G.-1/A, ప్లాట్ నెం.3, కనపాక గ్రామం, ఉడా కాలనీ, ఫేజ్-4, విజయనగరం జిల్లా, ఆం.ప్ర-535003, ఫోన్ : 08922-239918
ఇ-మెయిల్ : ubin0822582@unionbankofindia.bank.in

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుప్పాడ బ్రాంచ్ (22581)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **05.01.2026 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.4,71,376.77/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత & హామీదారు : 1) **శ్రీ బద్దుకొండ శివ ప్రసాద్, S/o బి. రమణ మూర్తి,** డోర్ నెం 1-9/1-37, రామ లాడ్జ్ వీధి, నోగోజీ పేట, కంటోన్మెంట్, విజయనగరం, ఆం.ప్ర- 535 003 & ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, మౌలి విహార్, దుప్పాడ విలేజ్, విజయనగరం, ఆం.ప్ర-535 003. 2) **శ్రీమతి బద్దుకొండ లక్ష్మి, W/o బి. రమణ మూర్తి,** డోర్ నెం 1-9/1-37, రామ లాడ్జ్ వీధి, నోగోజీ పేట, కంటోన్మెంట్, విజయనగరం, ఆం.ప్ర- 535 003 & ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, మౌలి విహార్, దుప్పాడ విలేజ్, విజయనగరం, ఆం.ప్ర-535 003 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **25 మార్చి 2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించవలిసిన బకాయి **తేది.24.03.2026 నాటికి రూ.4,78,021.77/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఇరవై ఒక్క రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీత లు మరియు హామీదారు లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**షెడ్యూల్-ఎ :** విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, విజయనగరం మండలం, దుప్పాడ గ్రామ పంచాయతీ మరియు దుప్పాడ గ్రామం, సర్వే నెం.49/30, 49/31 భాగం నందు మొత్తం విస్తీర్ణం 955.20 చ॥గ॥లులోని ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** వి. సుబ్బలక్ష్మి గారికి చెందిన ఆస్తి కొంతవరకు మరియు రోడ్డు కొంతవరకు, **దక్షిణం:** సూర్య రెసిడెన్సీ, **పడమర:** కె. సూర్యనారాయణ మరియు కె. అప్పలనాయుడు గార్లకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** సిహెచ్ అప్పలనాయుడు గారికి చెందిన ఆస్తి కొంతవరకు మరియు డి. శంకరరావు గారికి చెందిన ఆస్తి కొంతవరకు.

మొత్తం విస్తీర్ణం 955.20 చ॥గ॥లులోని అవిభాజ్య మరియు నిర్దిష్టపరచని వాటా 40 చ॥గ॥లు **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ స్థలంలోని నిర్మించబడిన **"మౌళి విహార్"** అను పేరుతో ఉన్న రెసిడెన్షియల్ గ్రూప్ హౌస్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో కలిపి) RCC స్లాబ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.102 కలదు. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కారిడార్, **దక్షిణం:** రెడ్డి గారికి చెందిన ఫ్లాట్ నెం.101, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** రఘురామ్ గారికి చెందిన ఫ్లాట్ నెం.103.

తేది : 25.03.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

31-3pg10.qxdO-PP:31-3pg10.qxd 1/1/02 6:51 AM Page 1



# రాజస్థాన్ రాయల్ విక్టరీ

## కుప్పకూలిన చెన్నై బ్యాటింగ్
## వైభవ్ సూర్యవంశీ ధనాధన్




**గౌహతి:** ఐపీఎల్‌లో తొలి రెండు రోజుల్లో భారీ స్కోర్లు నమోదవగా, మూడో రోజు బౌలర్ల హవా నడిచింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సీఎస్‌కే ఉంచిన 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 12.1 ఓవర్లలోనే అందుకుంది. ఈ ఐపీఎల్‌లో సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉన్న 15ఏళ్ల యంగ్ డైనమైట్ వైభవ్ సూర్యవంశీ(17 బంతుల్లో 52) అందరి అంచనాలకు తగ్గట్లే మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హెన్రీ వేసిన మొదటి ఓవర్లో ఫోర్, సిక్స్, ఫోర్‌తో ప్రారంభమైన వైభవ్ తుఫాన్....అలా అలా కొనసాగింది. ఖలీద్‌కు ఓ ఫోర్, హెన్రీకి మరో సిక్స్, కంబోజ్‌కు రెండుసిక్స్‌లు, ఓ ఫోర్... నూర్ అహ్మద్‌కు రెండు సిక్స్‌లు గిఫ్ట్‌గా ఇచ్చాడు. 15 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీ సాధించారు. అందులో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు ఉన్నాయి. జైశ్వాల్‌తో కలిసి 6.2 ఓవర్లలోనే 75 రన్స్ అందించి అవుటయ్యాడు. మిగతా పనిని జైశ్వాల్(38 నాటౌట్), కెప్టెన్ రియాన్ పరాగ్ (14 నాటౌట్) పూర్తి చేశారు. సీఎస్‌కే బౌలర్లలో అన్షుల్ కంబోజ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల ధాటికి సీఎస్‌కే బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన సీఎస్‌కేను 19.4 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ చేసింది. తొలి బంతి నుంచే రాయల్స్ బౌలర్లను ఎదుర్కొనేందుకు సీఎస్‌కే బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. ఆరంభ ఓవర్లలో నండ్రే బర్గర్, జోఫ్రా ఆర్చర్ నిప్పులు చెరిగారు. రెండో ఓవర్ చివరి బంతికి తొలిసారి సంజూ శాంసన్(6)ను బర్గర్.. మూడో ఓవర్ చివరి బంతికి రుతురాజ్ గైక్వాడ్(6)ను ఆర్చర్ అద్భుతమైన బంతులతో క్లీన్ బౌల్డ్ చేశారు. యువ ఆటగాడు ఆయూష్ మాత్రేను బర్గర్ మరో అద్భుతమైన బంతితో డకౌట్ చేశాడు. ఆతర్వాత మాథ్యూ షార్ట్(2)ను సందీప్ శర్మ.. సర్ఫరాజ్ ఖాన్ (17), శివమ్‌దూబే(6)లను రవీంద్ర జడేజా ఒకే ఓవర్‌లో పెవిలియన్‌కు పంపారు. కార్తీక్ శర్మ(18)ను బ్రిజేశ్ శర్మ.. నూర్ అహ్మద్ (1)ను జోఫ్రా ఆర్చర్ ఔట్ చేశారు. మ్యాట్ హెన్రీ(5)ను రవి బిష్ణోయ్ పెవిలియన్‌కు పంపాడు.

చెన్నై ఇన్నింగ్స్‌లో ఓవర్టన్ చేసిన 43 పరుగులే అత్యధిక స్కోరు. అతను స్లాగ్ ఓవర్లలో చూపిన పోరాట పటిమతో సీఎస్‌కే 100 పరుగుల మార్కును దాటగలిగింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ఆర్చర్, బర్గర్, రవీంద్ర జడేజా రెండేసి వికెట్ల చొప్పున.. బ్రిజేష్ శర్మ, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. సీఎస్‌కే ఇన్నింగ్స్‌లో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోరు చేరారు.




# గిల్, శ్రేయాస్ బిగ్ ఫైట్

## ఉత్కంఠ రేపుతున్న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ పోరు

**పంజాబ్ కింగ్స్(అంచనా)**
ప్రభ్ సిమ్రాన్ సింగ్(వికెట్ కీపర్), ప్రియాంష్ ఆర్య, కూపర్ కొన్నోలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), మార్కస్ స్టొయినీస్, శశాంక్ సింగ్, ఒమర్జాయ్,హార్‌ప్రీత్ బ్రార్, మార్కో జాన్సెన్, అర్షదీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్.

**గుజరాత్ టైటాన్స్(అంచనా)**
శుభమన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, సాయి కిషోర్, జాసన్ హోల్డర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ

**న్యూచండీఘడ్:** భారత్ అగ్రశ్రేణి బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా నేడు తొలి పరీక్ష ఎదుర్కోబోతున్నారు. చండీఘడ్ వేదికగా గత ఏడాది రన్నరప్ పంజాబ్ కింగ్స్‌తో గుజరాత్ టైటాన్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో సత్తా చాటాలని ఇద్దరూ ఉవ్విళ్లూరుతున్నారు. మరోసారి పరుగుల వరద పారే అవకాశం ఉన్న ఈ మ్యాచ్‌లో గెలిచి బోణీ చేసేదెవరనేది ఉత్కంఠ రేపుతోంది.

2022లో తమ తొలి సీజన్‌లోనే ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన గుజరాత్ టైటాన్స్... స్థిరంగా రాణిస్తోంది. గత ఏడాది ఎలిమినేటర్స్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి మూడో స్థానంలో నిలిచింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ జట్టు సమతూకంగా ఉంది. గత ఏడాది పరుగుల వరద పారించిన సాయి సుదర్శన్, జోస్ బట్లర్, ఫ్లయింగ్ బర్డ్ గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా రూపంలో బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్ట్రయిక్ రేట్ మెరుగుపర్చుకోవడంపై దృష్టి సారించాడు. గిల్, సాయి సుదర్శన్ జోడీ గత సీజన్‌లో చక్కని ఆరంభాలు ఇచ్చింది.

**సూపర్ ఫామ్‌లో సుదర్శన్**

ముఖ్యంగా సాయి సుదర్శన్ 15 మ్యాచ్‌ల్లో ఆరు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సహా మొత్తం 759 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గాయానికి ముందు దేశీయ క్రికెట్‌లోనూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. గాయం నుంచి కోలుకుని సాయి సుదర్శన్ ఐపీఎల్‌కు అందుబాటులోకి రావడం గుజరాత్‌కు కలిసివచ్చే అంశం. ఇంగ్లాండ్ ప్లేయర్ జోస్ బట్లర్ క్రీజ్‌లో ఉన్నంత సేపు అతన్ని అడ్డుకోవడం కష్టమే. ఇక గ్లెన్ ఫిలిప్స్,వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, జాసన్ హోల్డర్ రూపంలో సూపర్ ఆల్‌రౌండర్ల అండ గుజరాత్‌కు ఉంది. అలాగే హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, హోల్డర్ రూపంలో పేస్ అటాక్... రషీద్‌ఖాన్, సుందర్ రూపంలో చక్కని స్పిన్ వేరియేషన్ ఉంది. వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుశాగ్ర బ్యాకప్‌గా ఉంటాడు.

**శ్రేయాస్ బ్యాటింగ్‌పైనే ఆశలు**

కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ గత ఏడాది ఫైనల్ చేరినా.. చివరి మెట్టుపై నిరాశపరుస్తూ రన్నరప్‌తోనే సరిపెట్టింది. అదే జోరును ఈ సీజన్‌లోనూ కొనసాగించాలన్న పట్టుదలతో బరిలోకి దిగుతున్నది. గత సీజన్‌లో కెప్టెన్‌గా శ్రేయాస్ జట్టును ముందుండి నడిపించాడు. 175కి పైగా స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేశాడు. పంజాబ్ జట్టు బలం దాని విధ్వంసకరమైన బ్యాటింగ్ లైనప్. ఐపీఎల్ 2025లో ప్రియాంష్ ఆర్య సంచలన తారగా నిలిచాడు. 17 మ్యాచ్‌ల్లో 179.24 స్ట్రైక్ రేట్‌తో 475 రన్స్ సాధించాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ జోడీగా మెరుపు ఆరంభాలు ఇచ్చారు. వీరిద్దరూ కలిసి 169 స్ట్రైక్ రేట్‌తో 1,024 పరుగులు సాధించారు. ఈ ఓపెనర్లు అదే ధాటి కొనసాగిస్తే పంజాబ్‌కు తిరుగుండదు. నెహాల్ వధేరా, శశాంక్ సింగ్‌లతో కూడిన మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. జోష్ ఇంగ్లిస్ స్థానంలో ఆస్ట్రేలియాకు చెందిన కూపర్ కానలీ రూపంలో పంజాబ్‌కు స్పెషలిస్ట్ బ్యాటర్ అందుబాటులోకి వచ్చాడు. వీరికి తోడుగా మార్కస్ స్టొయినీస్, ఒమర్జాయ్ ఉన్నారు. ముఖ్యంగా రషీద్ ఖాన్ నేతృత్వంలోని బలమైన స్పిన్ బౌలింగ్ దాడిని ఎదుర్కోవడంలో కీలకం కానుంది. ఇక బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌కు వస్తే టీమిండియా ఓపెనింగ్ బౌలర్ అర్షదీప్ సింగ్,హార్‌ప్రీత్ బ్రార్,మార్కో జాన్సెన్, స్పెషలిస్ట్ స్పిన్నర్ చాహల్‌తో వైవిధ్యంగా ఉంది.

**హెడ్ టుహెడ్ రికార్డు**

పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ ముఖాముఖి రికార్డులో 3-3తో సమవుజ్జీగా ఉన్నాయి. గత సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య జరిగిన ఏకైక పోరులో పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది.

**పిచ్, వెదర్ రిపోర్ట్**

గత ఏడాది న్యూ చండీగఢ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు మాత్రమే సాధించిన పంజాబ్... ఈసారి తమ హోమ్ రికార్డ్‌ను మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. ఈ పిచ్ 180 నుంచి 200 మధ్య పరుగులు నమోదయ్యే అవకాశం ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు బౌలర్లకు ఇబ్బంది కలిగించే అవకాశం ఉన్నందున టాస్ నెగ్గి జట్టు మొదట బౌలింగ్ చేయడానికి మొగ్గు చూపే అవకాశం ఉంది.

# ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో ప్రజ్ఞానంద శుభారంభం




**ఫాఫోస్(సైప్రస్):** ఫిడే క్యాండిడేట్స్ టోర్నీలో భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద శుభారంభం చేశాడు. మొదటి రౌండ్‌లో డచ్ ఆటగాడు అనీష్ గిరికి చెక్ పెడుతూ పూర్తిపాయింట్ సాధించాడు. తొలి రౌండ్ తర్వాత అఫాబియానో కరువానాతో కలిసి ప్రజ్ఞానంద సంయుక్తంగా ఆధిక్యంలో నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన మొదటి రౌండ్‌లో అనీష్ గిరిని 51 ఎత్తుల్లో ప్రజ్ఞానంద చిత్తు చేశాడు. ఈ గెలుపుతో ప్రజ్ఞానంద ఒక పాయింట్ దక్కించుకున్నాడు. ప్రపంచ కప్‌ఛాంపియన్ సిందరోవ్ తన అద్భుతమైన వ్యూహాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించి రష్యాకు చెందిన ఆంద్రీ ఎసిపెంకోపై పైచేయి సాధించగా, టోర్నమెంట్‌కు ముందు ఫేవరెట్‌గా ఉన్న కరువానా తన తోటి అమెరికన్ హికారు నకమురాను ఆశ్చర్యపరిచాడు. ఈ డబుల్ రౌండ్‌రాబిన్ టోర్నమెంట్‌లో ఎనిమిది మంది ఆటగాళ్లు పోటీపడుతున్నారు. మహిళల విభాగంలో భారత జీఎంలు దివ్యా దేశ్‌ముఖ్, వైశాలి తొలి రౌండ్ గేమ్‌లు డ్రాగా ముగించారు. భారత గ్రాండ్‌మాస్టర్, మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్ దివ్య దేశ్‌ముఖ్... కోనేరు హంపీ స్థానంలో చివరి నిమిషంలో వచ్చిన ఉక్రెయిన్‌కు చెందిన అన్నా ముజిచుక్‌తో డ్రా చేసుకోగా... ఆర్. వైశాలి కొన్ని ఉత్కంఠభరితమైన క్షణాలను తట్టుకుని కజకిస్తాన్‌కు చెందిన బిబిసారా అసౌబాయేవాతో పాయింట్‌ను పంచుకుంది.

# సినర్ ఖాతాలో వరుసగా రెండో టైటిల్



**మియామి:** ప్రపంచ నంబర్ టూ జానిక్ సినర్ ఖాతాలో మరో టైటిట్ చేరింది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో జిరి లెహెకాను 6-4, 6-4 తేడాతో వరుస సెట్లలో ఓడించి మియామి మాస్టర్స్ ట్రోఫీ అందుకున్నాడు. ఇటీవలే ఇండియన్ వెల్స్ టైటిల్ నెగ్గిన జానిక్ సినర్‌కు ఇది వరుసగా రెండో ట్రోఫీ. 2024లో మయామిని గెలుచుకున్న సినర్... గత సంవత్సరం మూడు నెలల డోపింగ్ నిషేధం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. గత సంవత్సరం పారిస్‌లో సాధించిన విజయంతో మొదలుపెట్టి, ఇప్పుడు వరుసగా మూడు మాస్టర్స్ 1000 ఈవెంట్‌లను గెలుచుకున్నాడు. 2017లో రోజర్ ఫెదరర్ తర్వాత ప్రతిష్టాత్మక హార్డ్‌కోర్ట్ టైటిల్స్ క్లీన్ స్వీప్ చేసిన మొదటి ప్లేయర్‌గా, ఒక్క సెట్ కూడా కోల్పోకుండా ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 22వ ర్యాంక్ చెక్ ఆటగాడైన లెహెకా మొదటి సీర్వస్ బ్రేక్ చేసిన సినర్...తొలి సెట్‌ను 6-4తో నెగ్గి పైచేయి సాధించాడు. ఆతర్వాత వర్షం కురవడంతో 90 నిమిషాల పాటు ఆటకు అంతరాయం ఏర్పడింది. రెండో సెట్ మొదలైన తర్వాత సినర్ అదే జోరు కొనసాగించాడు. రెండో సెట్‌లో ఏకైక బ్రేక్ సాధించి 5-4తో ఆధిక్యంలోకి వచ్చిన సినర్ ఆర్వాతి సర్వీసును నిలబెట్టుకుని సెట్‌ను, మ్యాచ్‌ను, టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు. ఇది తనకు చాలా ప్రత్యేకమైన క్షణమని మ్యాచ్ అనంతరం సినర్ అన్నాడు.

# పోలీస్ ఫుట్‌బాల్ :అసోం రైఫిల్స్ జట్ల జైత్రయాత్ర



**హైదరాబాద్, మార్చి 30(వార్త క్రీడా ప్రతినిధి):** అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో అసోం రైఫిల్స్ జట్లు విజయాలతోదూసుకుపోతున్నాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌ల్లో అసోం రైఫిల్స్ పురుషులు, మహిళల జట్లు తమ ప్రత్యర్థి జట్లపై అలవోకగా గెలుపొందాయి. ఆర్టిలరీ గ్రౌండ్‌లో జరిగిన గ్రూప్-ఎఫ్ మ్యాచ్‌ను అసోం రైపిల్స్ ఏకపక్షంగా ముగించింది. 6-0 గోల్స్ తేడాతో తెలంగాణను ఓడించింది. ఈ మ్యాచ్‌లోనూ తెలంగాణ పోలీస్ జట్టు ఆటతీరు నిరాశపరిచింది. తెలంగాణ రక్షణ పంక్తిని చెల్లాచెదురు చేస్తూ అసోం రైఫిల్ ఫార్వర్డు గోల్స్ వర్షం కురిపించారు. ఏకంగా ఆరు గోల్స్ సాధించారు. తెలంగాణ పోలీస్‌కు ఇది వరుసగా మూడో ఓటమి.

ఇతర మ్యాచ్‌ల్లో రాజస్థాన్ 8-0 గోల్స్‌తో చండీఘడ్‌పై, ఢిల్లీ 4-1తో కర్ణాటకపై, ఒడిషా 2-1తో సీఆర్‌పిఎఫ్‌పై, గుజరాత్ 4-1తో ఆంధ్రప్రదేశ్‌పై, ఉత్తరప్రదేశ్ 4-0తో ఆర్పీఎఫ్‌పై గెలుపొందాయి. బీహార్, అరుణాచల్ ప్రదేశ్ మ్యాచ్ 2-2తో... పంజాబ్, ఐటీబీపీ మ్యాచ్ 1-1తో.. మధ్యప్రదేశ్, ఎస్‌ఎస్‌బీ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిశాయి. మహిళల విభాగంలో అసోం రైఫిల్స్ 4-0 గోల్స్‌తో ఒడిషాపై గెలుపొందగా, మణిపూర్ 2-1 గోల్స్‌తో తమిళనాడును ఓడించింది.





# దలాల్‌స్ట్రీట్ ఆల్‌టైమ్ లాస్

## బిఎస్ఇ కంపెనీల టర్నోవర్‌లో 9 లక్షల కోట్ల నష్టం

**ముంబయి, మార్చి 30:** దేశీయ మార్కెట్ సూచీలు వారం ప్రారంభంలోనే భారీ నష్టాలు చవిచూసాయి. దేశీయ, విదేశీ మార్కెట్ ధోరణులు,అ నిశ్చితులే ఈ పతనానికి కారణం అయ్యాయి. ఇప్పటికే ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు ఈనష్టాలను మరింతపెంచుతున్నాయి. ముడిచమురు ధరలు పెరుగుతుండటంతో ద్రవ్యోల్బణం ఆందోళన పెరిగింది. ఈపరిస్థితుల్లో రిస్క్ వద్దని ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేస్తున్నారు. దీనితో అమ్మకాల ర్యాలీ కొనసాగింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1635.67 పాయింట్లు పతనమై 71,947.55 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 488.20 పాయింట్లు క్షీణించి 22,331.40 పాయింట్లకు చేరినట్లు స్పష్టం అయింది.

రెండు రోజుల ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 4.41శాతం, నిఫ్టీ 4.18శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో నమోదిత కంపెనీల విలువలు రూ.9 లక్షలకోట్లు క్షీణించి మొత్తం కంపెనీల టర్నోవర్ రూ.4.12 లక్షలకోట్లకు తగ్గింది. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్‌సూచీ 2.51శాతం, 250 స్మాల్‌క్యాప్ సూచీ 2.57శాతంచొప్పున క్షీణించాయి.బిఎస్ఇలో 876షేర్లు మాత్రమే పెరిగితే 3563 కంపెనీలు దిగజారాయి. మొత్తం 161 కంపెనీలు ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగాయి. 31వ తేదీ మహావీర్‌జయంతి సందర్భంగా మార్కెట్లకు సెలవుల్లోకి వెళతాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు రికార్డుస్థాయిలో పతనమయ్యాయి.ఇంటర్ బ్యాంకు ఫారిన్ ఎక్స్ఛేంజి కౌంటర్‌లో భారత్ రూపాయి 95.22గా నమోదయింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జైన్ ఐదు సెటిల్‌మెంట్లకుగాను రూ.1,48,497గా నమోదయింది. కమొడిటీ మారెనకట్లలో బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 2.68డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 115.25 డాలర్లుగా కొనసాగాయి. కొత్తగా బిఎస్ఇలో లిస్ట్ అయిన సిఎంపిడి సంస్థ 154.05 వద్ద స్థిరపడింది. ఇష్యూధర 172గా ఉన్నా చివరకు అక్కడే సెటిల్ అయింది. బ్యాంకింగ్ స్టాక్స్ భారీగానష్టపోయాయి.నిఫ్టీ బ్యాంక్ సూచీ 3.82శాతం క్షీణించింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.55శాతం, కెనరా బ్యాంకు 5.21శాతం,బ్యాంక్‌ఆఫ్ బరోడా 5.07 శాతం, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు 4.88శాతం, ఇండస్‌ఇడ్,ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 4.86శాతం,4.66శాతంగా క్షీణించాయి. యెస్ బ్యాంకు కూడా 4.64శాతం పంజాబ్‌నేషనల్ బ్యాంకు 4.12శాతం,ఎస్‌బిఐ 3.80, కోటక్ మహీంద్ర 3.59, ఫెడల్‌బ్యాంకు 3.34, యాక్సిస్‌బ్యాంకు 3.05, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 2.80, ఐసిఐసిఐబ్యాంకు 1.78శాతంచొప్పున క్షీణించాయి.అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో దేశీయంగాఉన్న అల్యూమినియం కంపెనీల షేర్లు పెరిగాయి.నాక్ 4.14శాతం, హిందాల్కో 2.04శాతం చొప్పున పెరిగాయి. ఇక అర్బన్ కంపెనీ 3.49శాతం పెరిగింది. జూబిలియన్ ఫుడ్‌వర్క్స్ 4.23శాతం క్షీణిస్తే కెఎన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ 2.10శాతం పెరిగాయి. కోల్ ఇండియా షేర్లు 1.15శాతంపెరిగితే ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజనీర్స్ 1.92శాతం, దిలీప్ బిల్డ్‌కాన్ 0.19శాతం పెరిగాయి. సీగల్ ఇండియా 0.73శాతం చొప్పున పెరిగింది. రైల్‌టెల్‌కార్పొరేషన్ 5.51 శాతం, భెల్ 3.65శాతంచొప్పున క్షీణించాయి.

# జీవనకాల కనిష్టానికి భారత్ రూపాయి




**ముంబయి, మార్చి 30:** భారతీయ కరెన్సీ రూపాయి విలువ భారీగా పతనమవుతోంది. సోమవారం మరింత క్షీణించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి వేగంగా పడిపోతూ వస్తోంది. వారం ప్రారంభంలో మరింత పతనమై సరికొత్త జీవనకాల కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ తొలిసారి 95మార్కును దాటింది. ఇంట్రాడేలో ఒక స్థాయిలో రూ.95.22 వద్ద కనిష్టాన్ని తాకింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం, భౌగోళిక ఉద్రిక్తతలు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి.

రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టినా క్షీణత ఆగకపోవడం గమనార్హం. ఆర్‌బీఐ మంత్రం పని చేయడం లేదని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్‌ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం గతనెల 28న మొదలైంది.అప్పటి నుంచి చూసుకుంటే రూపాయి విలువ దాదాపు4.1శాతం మేర పడిపోయింది. ఈనెల 27వ తేదీన తొలిసారి 94.82 వద్ద ఆల్ టైమ్‌ని తాకింది.

దీంతో రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ప్రతి రోజూ ట్రేడింగ్ ముగిసే నాటికి ఆన్‌షోర్ మార్కెట్లో బ్యాంకులు 100 మిలియన్ డాలర్ల వరకే ఓపెన్ పొజిషన్లు ఉంచుకునేలా కొత్త రూల్స్ తీసుకొచ్చింది. అంతకు ముందు ఈ పరిమితి 100 కోట్ల డాలర్ల వరకు ఉండేది. ఏప్రిల్ 10 నుంచి కొత్త రూల్స్ అమలులోకి రానున్నాయి. దీంతో సోమవారం ఉదయం రూపాయి విలువ కాస్త పుంజుకుంది. 128 పైసలు పుంజుకొని 93.57 వద్దకు పెరిగింది. మార్కెట్లు ముగిసే నాటికి మళ్లీ భారీగా పడిపోయింది. తొలిసారి 95 మార్క్ దాటింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ కు 115డాలర్లకు చేరింది. ముడి చమురు ధర పెరగడంతో మన దేశానికి దిగుమతి బిల్లుల భారం భారీగా పెరుగుతోంది.

మరోవైపు ఎగుమతులు బలహీనపడుతున్నందున కరెంట్ ఖాతా లోటు పెరిగేందుకు కారణమవుతోంది. ఫలితంగా డాలర్ విలువ పెరిగి రూపాయి మారకపు విలువ క్షీణిస్తోంది. మరోవైపు దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ మదుపరులు తమ పెట్టుబడులు విత్‌డ్రా చేస్తున్నారు. దీనివల్లకూడా రూపాయి విలువ బలహీన పడేలా చేస్తోంది. దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ భారీగా పడిపోయాయి. సెన్సెక్స్ 1636 పాయింట్ల మేర నష్టపోయింది.నిఫ్టీ 50 ఇండెక్స్ 22,350 దిగువకు చేరుకుంది. ఇరాన్ యుద్ధం తీవ్రమవడం, చమురు ధరలు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో మార్కెట్లు పడిపోతున్నాయని విశ్లేషకుల అంచనా.

# ఐఐపి సూచీకి తయారీ రంగం మద్దతు




**ముంబయి, మార్చి 30:** భారత్‌పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ఫిబ్రవరిలో 5.2శాతంపెరిగింది. అంతకుముందునెలలో ఉన్న 4.8శాతంతో పోలిస్తే స్వల్పంగా పెరిగింది. ఉత్పత్తిరంగంలో తయారీ వృద్ధి చెందడమే ఇందుకు కారణమని కేంద్ర అర్థగణాంక శాఖ ప్రటించింది. తయారీ రంగ ఉత్పత్తి 6శాతంపెరిగింది.విద్యుత్ ఉత్పత్తి మందగించింది. 5.1శాతంనుంచి 2.3శాతానికి పడిపోయినా ఉత్పత్తిరంగం సూచీకి దన్నుగా నిలిచింది. ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పత్తి ఫిబ్రవరిలో 7.7శాతం నమోదయింది. అదే జనవరిలో 6.3శాతంనుంచి కొంతమేర పెరిగితే మౌలికవనరుల రంగ ఉత్పత్తుల వృద్ధి స్వల్పంగా ఉంది. 14.6శాతంనుంచి 11.2శాతం మాత్రమే నమోదయింది. ఇక వినియోగరంగంలో కొంతమెరుగుపడింది. వినియోగరంగ ఉత్పత్తుల తయారీ 7.2శాతంనుంచి 7.3శాతానికి పెరిగింది. ఐఐపి సూచీ వివరాలుచూస్తుంటే ఇరాన్‌యుద్ధం భారత్ ఉత్పత్తిరంగంపై ఎలాంటి ప్రభావంచూపించలేదని తెలుస్తోంది.అయితే వాణిజ్య ఎల్పీజీ సరఫరాను మాత్రం కొంత దెబ్బతీయడంతో కొన్ని ఫ్యాక్టరీల్లో ఉత్పత్తికి ఆటంకాలు ఎదురయ్యాయి. ప్రత్యేకించి ఎంఎస్ఎంఇ రంగాన్ని ఈ ఎల్పీజీ సరఫరా దెబ్బతీసిందని, భారతీయ పారిశ్రామికవేత్తల సంఘం ఛైర్మన్ కెఇ రఘునాథన్ అన్నారు. భారీ కార్పొరేషన్లుగా కాకుండా ఎంఎస్ఎంఇలు కేవలం స్వల్పమార్జిన్లతోనే కొనసాగుతాయి. ఇంధన వ్యయం పెరగడం, ఎల్పీజీ సరఫరా అంతంతమాత్రంగానే ఉండటం, వర్క్‌ఫోర్స్ తగ్గించుకోవాల్సి రావడంతోపాటు ఉత్పత్తిని కూడా తగ్గించుకున్నాయి.

# బడ్జెట్ అంచనాల్లో 80.4శాతం లోటు



**న్యూఢిల్లీ, మార్చి 30:** కేంద్ర ఆర్థికలోటు బడ్జెట్‌లో పొందుపరిచిన అంచనాల్లో80.4 శాతానికి చేరింది. మొదటి 11నెలలకాలంలో 80 శాతానికిపైగానమోదయినట్లు ఆర్థికశాఖ అంచనా వేసింది. రెవెన్యూ, వ్యయం మధ్య తేడా 12.53 లక్షల కోట్లుగా ఉంది. ఏప్రిల్‌నుంచి ఫిబ్రవరి వరకూ ఈ మొత్తం తేడా కనిపించింద.ఇ పూర్తి సంవత్సర టార్గెట్ రూ.15.58 లక్షలకోట్లుగా ఉంది. కాగ్ విడుదలచేసిన వారాంతంపు డేటాలోనే ఈ వివరాలు వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్థికలోటు రూ.13.46 లక్షలకోట్లుగా ఉంది. నికర పన్నురాబడులు వేగం పుంజుకున్నాయి.సమిష్టిగా మొత్తం 21.45 లక్షలకోట్లకు చేరుతున్నాయి.వార్షిక టార్గెట్‌లో 80.2శాతం సాధించాయి. జనవరి వరకూ పన్నురాబడులు 78.3 శాతంగా ఉనానయి. నికర పన్ను వసూళ్ల 79.6 శాతంగా ఉన్నట్లు తేల్చింది. మూలధన వ్యయం రూ.9.29 లక్షలకోట్లుగా ఉంది. బడ్జెట్ టార్గెట్‌లో 84.8శాతంగా ఉంది. గతనెలవరకూ కూడా మూలధన వ్యయం 8.42లక్షలకోట్లుగా ఉంది. వార్షిక బడ్జెట్‌లో 76.8శాతం సాధించినట్లు వెల్లడించింది. ఇక కేంద్ర ద్రవ్యలోటు ఏప్రిల్ ఫిబ్రవరి నెలల కాలానికిగాను రూ.3.89 లక్షల కోట్లుగా ఉంది. వార్షిక టార్గెట్‌లో 73.8శాతంగా ఉంది. గత ఏడాది ఇదే టార్గెట్ బడ్జెట్ అంచనాల్లో 87.1శాతంగా ఉంది. మొదటి 11 నెలలకుగాను వ్యయం 40.44 లక్షల కోట్లుగా ఉంది. అంచనా బడ్జెట్‌లో 81.5శాతంగా ఉందని కాగ్ వెల్లడించింది. ఏప్రిల్ ఫిబ్రవరి మధ్యకాలంలో మొత్తం రాబడులు రూ.27.91 లక్షలకోట్లుగా ఉన్నాయి.

# ఐదుకంపెనీలుగా వేదాంత డీమెర్జర్




**ముంబయి, మార్చి 30:** ప్రముఖ మైనింగ్, మెటల్స్ దిగ్గజం వేదాంత కంపెనీ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ వేదాంత గ్రూపులో భారీ డీమెర్జర్ ప్రక్రియను ధృవీకరించారు.ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియ ద్వారా వేదాంత లిమిటెడ్ ఐదు కొత్త స్వతంత్ర కంపెనీలుగా విడిపోనుందని తెలిపారు. నిజానికి ఈ డీమెర్జర్ ప్రక్రియ ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోను భారీగా పెంచనుంది. ప్రస్తుతం మీ దగ్గర వేదాంత లిమిటెడ్‌కు చెందిన ఒక్క షేరు ఉంటే, డీమెర్జర్ పూర్తయిన తర్వాత మీ వద్ద మొత్తం 6 షేర్లు ఉంటాయి. వ్యాపార కార్యకలాపాలను సరళీకృతం చేసేందుకు అనిల్ అగర్వాల్ వేదాంతను కింది ఐదు విభాగాలుగా విడగొడుతున్నట్లు తెలిపారు. వేదాంత అల్యూమినియం, వేదాంత ఆయిల్‌గ్యాస్ , వేదాంత స్టీల్ ఫెర్రస్ ఇనుము, ఉక్కు వ్యాపారం, వేదాంత బేస్ మెటల్స్ రాగి, జింక్ వంటి లోహాలు, వేదాంత పవర్ విద్యుత్ ఉత్పత్తి రంగాలుగా విభజించారు. ఈ ఐదు కంపెనీలకు మాతృ సంస్థ అయిన వేదాంత లిమిటెడ్ ఇకపై కేవలం పెట్టుబడులు, సెమీకండక్టర్ల వంటి భవిష్యత్ టెక్నాలజీ ప్రాజెక్టులపై మాత్రమే దృష్టి సారిస్తుంది.

2025 డిసెంబర్ నాటికి కంపెనీపై రూ.60,624 కోట్ల అప్పు ఉంది. వచ్చే మూడేళ్లలో సుమారు 300కోట్ల రుణాన్ని తగ్గించుకోవాలని అనిల్ అగర్వాల్ లక్ష్యంగా పెట్టుకున్నారు.విడిపోయిన కంపెనీలలో వాటాలను విక్రయించడం ద్వారా ఈ అప్పు తీర్చడం సులభమవుతుందని ఆయన అభిప్రాయపడుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఉన్న2700 కోట్ల మార్కెట్ క్యాప్, ఐదు కంపెనీలు విడిపోయిన తర్వాత అంతకంటే ఎక్కువ విలువను సంతరించు కుంటుందని కంపెనీ ఆశిస్తోంది.ఇప్పటివరకు ఆయిల్, గ్యాస్, పవర్ వంటి అన్ని వ్యాపారాలన్నీ ఒకే గొడుగు కింద ఉండేవి. ఇకపై ఇన్వెస్టర్లు తమకు నచ్చిన రంగంలో పెట్టుబడి పెట్టే అవకాశం లభిస్తుంది. ప్రతి కంపెనీకి ప్రత్యేక బోర్డ్, యాజమాన్యం ఉండటం వల్ల నిర్ణయాలు వేగంగా జరిగి లాభాలు పెరిగే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ వేదాంత ఇన్వెస్టర్లకు ఒక లాటరీ వంటిదని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అప్పుల నుంచి విముక్తి పొంది, కొత్త కంపెనీలతో వేదాంత గ్రూప్.. మార్కెట్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందో లేదో చూడాలి.

# ఆర్థిక వ్యవస్థలోకి ఆర్‌బిఐ 84,582 కోట్ల లిక్విడిటీ




**ముంబయి, మార్చి 30:** దేశ ఆర్థికవ్యవస్థలో నగదు లభ్యతను పెంచేందుకు ఆర్బీఐ కసరత్తులు షురూచేసింది. రిజర్వుబ్యాంకు నిర్వహించిన మొదటి 3 రోజుల విఆర్‌ఆర్ వేలంలో 50,001 కోట్లను ప్రవేశపెట్టింది. సోమవారం నిర్వహించిన ఈ వేలంలో కట్‌ఆఫ్ రేటు 5.34 శాతం కాగా, వెయిటెడ్ సగటు రేటు 5.44 శాతంగా ఉన్నట్లు ఆర్బీఐ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. తరువాత రోజు నిర్వహించిన మరో వేలంలో ఆర్బీఐ రూ.34,581 కోట్లను ప్రవేశపెట్టింది. ఈ వేలంలో కట్‌ఆఫ్ రేటు 5.26 శాతం, వెయిటెడ్ సగటు రేటు 5.30 శాతంగా నమోదైంది. మొదటి వేలంలో రూ.50,000 కోట్ల నోటిఫైడ్ మొత్తానికి వ్యతిరేకంగా రూ.57,287 కోట్ల బిడ్లు వచ్చినప్పటికీ, ఆమొత్తంలో 50వేల కోట్ల బిడ్లను మాత్రమే ఆర్బీఐ అంగీకరించింది. రెండో వేలంలో వచ్చిన బిడ్లు నోటిఫైడ్ మొత్తానికి తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం, మార్చి 27 నాటికి బ్యాంకింగ్ వ్యవస్థలో సుమారు రూ.1.27 లక్షల కోట్ల అదనపు లిక్విడిటీ ఉన్నట్లు అంచనా. గత కొన్ని రోజుల్లో, వివిధ కాలపరిమితుల విఆర్‌ఆర్ వేలంపాటల ద్వారా ఆర్బీఐ మొత్తం రూ.2,73,530 కోట్ల తాత్కాలిక నగదు లభ్యతను వ్యవస్థలోకి ప్రవేశపెట్టింది. 2026 జనవరి నుండి ప్రభుత్వ సెక్యూరిటీల ఓపెన్ మార్కెట్ కొనుగోళ్ల ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు రూ.3.50 లక్షల కోట్ల స్థిరమైన నగదు లభ్యతను బ్యాంకింగ్ వ్యవస్థలోకి ప్రవేశపెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.